6-8Pg1exHMNWJQE.qxdo/p:6-8Pg1exHMNWJQE.qxd 1/1/02 7:44 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
6-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 186 పేజీలు: 12 వెల: 6.50

చేనేతకు వస్త్రాలపై జిఎస్టీని భరిస్తాం: సిఎం 2లో
ఆధిపత్యం కోసమే అమెరికా సుంకాలు 5లో

# దేశానికే ఆదర్శం పి-4

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వం అంతిమ లక్ష్యం

### స్వచ్ఛందంగా వచ్చినవారే మార్గదర్శకులు

### అవనిగడ్డ పారిశుధ్య కార్మికురాలు హేమలతను ప్రశంసించిన సిఎం

### చిన్న ఆసరా.. పెద్ద అండ: ముఖ్యమంత్రి



మంగళవారం సచివాలయంలో పి4పై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరోపావర్టీ పి4 ఆశయం 2029 నాటికి సాకారం అవుతుందని, ఇదే మొదటి అడుగు అవుతుందని సిఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన పి4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పి4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పి4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సిఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పి4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పి4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండఅవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓవృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే.

సిఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పి4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలేఆస్తిగా జీరోపావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం"అని సిఎం స్పష్టంచేశారు. మనం చేసే ప్రతిఆలోచన స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. ఒకరికి ఒకరు తోడుగా ఉన్న >>2

## 24 గంటల్లో భారత్‌పై మరిన్ని సుంకాలు



### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక

### రష్యా చమురు కొనుగోలుతో భారత్‌పై అమెరికా ఆగ్రహం

**వాషింగ్టన్, ఆగస్టు 5:** భారత్‌పై రానున్న 24 గంటల్లోను అదనపు సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీచేసారు. అమెరికాకు వచ్చే భారత్ దిగుమతులపైనే ఈసారి సుంకాలు రెట్టింపుచేస్తామంటూ హెచ్చరించారు. రష్యానుంచి చమురుకొనుగోళ్లను నిలిపివేయలేదని, దీనివల్ల ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ఇప్పటికీ కొనసాగిస్తున్నదంటూ మండిపడ్డారు. అమెరికాకు భారత్ ఎంతమాత్రం మంచి వాణిజ్య భాగస్వామి కాదని, భారత్ మాదేశంతో ఎంతో వ్యాపారంచేసి లాభపడిందని, అయితే అమెరికా భారత్‌తో బిజినెస్ మాత్రం తక్కువగానే ఉందని ఆయన గుర్తుచేసారు. అందువల్లనే తాము 25శాతం సుంకాల విధింపునకు సిద్ధం అయ్యామని అయితే రానున్న 24 గంటల్లో ఈసుంకాలను మరింతగా అంటే గణనీయంగాపెంచాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఇప్పటికీ భారత్ రష్యా చమురును కొనుగోలుచేయడం మానుకోలేదని ఒక ఆంగ్ల టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రకటించారు. ఆగ్నేయాసియా దేశం రష్యానుంచి తక్కువధరలకు ముడిచమురు కొనుగోలుచేసి అధిక లాభాలకు ఇతర దేశాలకు విక్రయిస్తోందని ఆయన ఆరోపించారు. ముడిచమురు విక్రయించి భారత్ అధికలాభాలు గడిస్తోందన్నారు. ఇందుకు ప్రతిగా భారత్‌సైతం ధీటుగా స్పందించింది. అమెరికా,యూరోపియన్ దేశాలు భారత్ రిఫైనరీలనుంచి ఎగుమతులపట్ల విముఖత వ్యక్తంచేయడం కొనసాగుతూనే ఉందన్నారు. ప్రపంచ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా భారత్ ముడిచమురు దిగుమతులు చేసుకుంటుందన్నారు. మమ్మల్ని విమర్శి >>2

## అమరావతిలో వచ్చే మార్చికి ఉద్యోగులకు 4 వేల ఇళ్లు

### కాలువలు, రిజర్వాయర్ల పనులు వచ్చే అక్టోబర్‌కు పూర్తి: మంత్రి నారాయణ



మంగళవారం అమరావతిలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతిని మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేసారు. అసలు అమరావతిలో పనులే జరగడం లేదని ఆరోపణలు చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలని సూచించారు. రాజధాని నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు మంత్రి నారాయణ. శాఖమూరు రిజర్వాయర్,కొండవీటి వాగు,గ్రావిటీ కెనాల్‌తో పాటు అనంతవరం పార్కును మంత్రి నారాయణ పరిశీలించారు..ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు మంత్రి.

అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 2014-19 మధ్యలోనే టెండర్లు పూర్తిచేసి పనులు కూడా ప్రారంభించాం. గత ప్రభుత్వం మూడుముక్కలాటతో మొత్తం నాశనం చేసింది. అసలు రాజధాని ఎక్కడో క్లారిటీ ఇవ్వలేదు. రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న టెండర్లు క్లోజ్ చేయడంతో పాటు ఇతర ఆర్థిక అంశాలను కొలిక్కి తీసుకొచ్చి పాత నిర్మాణాలపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేసి ముందుకెళ్తున్నామన్నారు మంత్రి. ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు ప్రారంభమయ్యాయి. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు అధికారులు,ఉద్యోగులకు సంబంధించి 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. ఇదే సమయంలో రోడ్లు,డ్రైనేజి పనులు కూడా దాదాపు పూర్తికావచ్చినట్లు చెప్పారాయన. అయితే లేఅవుట్ రోడ్ల డిజైన్లు మాత్రం ఈనెలాఖరుకు ఐఐటీ నిపుణులు ఫైనల్ చేస్తారని అన్నారు.

ఇక రాజధానిలో వరద ముంపు నివారణ కొరకు కాలువల డిజైన్లు నెదర్లాండ్స్ అధికారులతో చేయించామన్నారు మంత్రి..రాజధానిలో కొండవీటి వాగు 23.6 కిమీ,పాలవాగు 16.5 కిమీ,గ్రావిటీ కెనాల్ ను 7.843 కిమీలు మొత్తంగా 47.94 కిమీ మేర కాలువలను వెడల్పు చేసి లోతుగా తవ్వుతున్నామన్నారు. వీటితో పాటు శాఖమూరు రిజర్వాయర్ ను 0.03 టిఎంసిల కెపాసిటీతో 50 ఎకరాల్లో కృష్ణాయపాలెం రిజర్వాయర్‌ను 0.1 టిఎంసితో 190 ఎకరాల్లో అలాగే నీరుకొండ రిజర్వాయర్‌ను 0.4 టిఎంసిల కెపాసిటీతో 440 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు మంత్రి చెప్పారు...వర్షాల కారణంగా కాలువల పనులు కొంచెం నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు...2027 అక్టోబర్ లోగా ఆయా పనులు పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నప్పటికీ వచ్చే ఏడాది చివరకు పూర్తిచేసేలా వేగంగా పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ చెప్పారు.

అమరావతిలో పనులు జరగడంలేదని కొంతమంది ఆరోపణలు చేస్తు >>2



## ఆపరేషన్ 'కుంకీ' విజయవంతం

### అటవీ ఏనుగులను కుంకీలు దారి మళ్లించాయి

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆపరేషన్ కుంకీ మొదలయ్యిందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. కుంకీ ఏనుగులు ద్వారా చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతంగా పూర్తయినట్లు కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతమైనట్లు పునరుద్ఘాటించారు. పంటల్ని ధ్వంసంచేస్తున్న ఏనుగులను కుంకీలు దారిమళ్లించాయని తెలిపారు. తొలి ఆపరేషన్‌ను విజయవంతం చేసిన అటవీశాఖ అధికారులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం మరో ప్రకటన విడుదల చేసింది. ఆపరేషన్ కుంకీ మొదలయ్యింది. కుంకీ ఏనుగుల ద్వారా >>2

## హరిత ఇంధన రాష్ట్రంగా ఏపి

### గ్రీన్‌వర్క్ ఫోర్స్‌కు కేంద్ర బిందువుగా మారుతోంది..

### నేడు విజయవాడలో భారీ సదస్సు

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రేపు విజయవాడ నోవాటెల్ హోటల్ లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్‌ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఎపి అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్‌ను నిర్వహించడం జరుగుతోంది. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ముఖ్యమైన అభివృద్ధి భాగస్వాములు హాజరుకానున్నారు.



భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకు వేగంగా అడుగులు వేస్తుండగా.. ఆంధ్రప్రదేశ్ ఈ గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనుంది. భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ >>2

## 25 నుంచి 'స్మార్ట్' రేషన్ కార్డులు

### - మంత్రి నాదెండ్ల



**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 5, ప్రభాత వార్త :** ఈనెల 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు అందచేస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగు హాలులో జరుగుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అవిరళ కృషి చేస్తున్నామని అన్నారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ సరుకులు అందజేస్తున్నామని, 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు (ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు) ఇంటివద్దకే సరకులు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందుకే ఎండియు. వాహనాల విషయంలో సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లామని, దీపం పథకం ద్వారా ఫేజ్ 1 కోటి మందికి, ఫేజ్ 2లో 95లక్షల మందికి సబ్సిడీ అందించాం...ఫేజ్ 3లో సాంకేతిక సమ >>2

## వివేకా హత్యపై విచారణ పూర్తి

### సుప్రీంకోర్టుకు వెల్లడించిన సిబిఐ

### ఎంపి అవినాష్ రెడ్డి సహా ఇతర నిందితుల బెయిలు రద్దుపై విచారణ వాయిదా



**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించిన విచారణ పూర్తయ్యిందని సిబిఐ మంగళవారం నాడు సుప్రీం కోర్టుకు వెల్లడించింది. ఒకవేళ సుప్రీం కోర్టు ఆదేశిస్తే తదుపరి విచారణను కొనసాగిస్తామని సిబిఐ తరపు న్యాయవాది సుప్రీం ధర్మాసనానికి తెలిపారు. మరోవైపు ఇదే కేసుకు సంబంధించి కడప ఎంపి అవినాష్ రెడ్డిసహా ఇతరనిందితుల బెయిల్‌ను రద్దు చేసేందుకు సంబంధించి వివేకా తనయ సునీతతో పాటు సిబిఐ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది.

దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యపై సిబిఐ విచారణ ముగిసింది. గత నెల 21వ తేదీన సుప్రీం కోర్టు సిబిఐని మూడు అంశాలపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించడం తెలిసిందే. దీని తరువాతే కడప ఎంపి అవినాష్ రెడ్డి సహా ఇతర నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై వి చారణ చేబడతామని పేర్కొనడం విదితమే. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం మేరకు దర్యాప్తుకు సంబంధించిన స్టేటస్ వివరాలను మంగళవారం నాడు సిబిఐ సుప్రీం కోర్టుకు తెలిపింది. వివేకా హత్య కేసులో ఇంకా తదుపరి దర్యాప్తు అవసరమని సిబిఐ భావిస్తుందో? లేదో? సుప్రీం ధర్మాసనం కోరింది. దీంతో పాటు ఎపి ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వై.ఎస్ వివేకా తనయ సునీత, ఆమె భర్త >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## కంటైనర్‌ను ఢీకొన్న కారు

### ముగ్గురు దుర్మరణం

### తవణంపల్లె మండలంలో దుర్ఘటన

**తవణంపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలంలోని బెంగుళూరు-తిరుపతి సిక్స్‌లేన్ రోడ్డు తెల్లగుండ్లపల్లె వద్ద రోడ్డు ఆగివున్న కంటైనర్‌ను కారు ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానిక ఎస్ఐ చిరంజీవి కథనం మేరకు వివరా >>2

## నేడు మంత్రిమండలి సమావేశం

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశం జరగనుంది. సచివాలయంలో జరిగే ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నట్టుతెలుస్తోంది. ఈ సమావేశంలో మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై చర్చించబోతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి అధికారికంగా ప్రభుత్వం రేపు ప్రకటన చేయనుంది. అలాగే పలు సంస్థలకు భూ కేటాయింపులపై కూడా చర్చించనున్నారు. ఇటీవల సిఎం సింగపూర్లో పర్యటించారు. ఈ పర్యటనపైనా చర్చ జరగనుంది.



## 'ఉత్తరా'న జల విలయం!

## బురద వరదలో కరిగిన 'ధరాలి'

### కొట్టుకుపోయిన ఇళ్లు, హోటళ్లు

### 60 మందికి పైగా మృతి

### ఉత్తరాఖండ్‌లో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు

**డెహ్రాడూన్, ఆగస్టు 5:** ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలి గ్రామం ఆకస్మిక వరదలు, కుంభవృష్టికి కొట్టుకునిపోయింది. సముద్రం మీదపడిందా, అలలు ఒక్కసారిగా చుట్టుముట్టి గ్రామాన్ని తీసుకుపోయాయా అన్నట్లు వరద ఉధృతికి ధరాలి కనుమరుగయిపోయింది. భారీ ఎత్తున ఎగిసిపడిన బురద వరద ధరాలి గ్రామాన్ని కప్పేసింది. ఇపుడు ఆగ్రామం మరుభూమిలా మారిపోయింది. చార్‌ధామ్ యాత్రీకులు ఎక్కువగా ఈగ్రామానికి వస్తుంటారు. యాపిల్స్ ఎక్కువ ఉండే రాష్ట్రంలోని హర్సిల్ లోయ ఈ గ్రామానికి కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. ధరాలి >>2

6-8pg2exHMNWJQE.qxd:6-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1





ప్రధాని మోదీ, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ సమక్షంలో పలు ఒప్పందాలపై సంతకాలు జరిగిన దృశ్యం

# భావనపాడు తీరంలో ముగ్గురు యువకులు గల్లంతు

## గజ ఈతగాళ్లతో గాలిస్తున్న పోలీసులు

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 5 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్ర తీరం స్నానానికి దిగిన ముగ్గురు యువకులు మంగళవారం గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు వజ్రపు కొత్తూరు మండలం పూడి జగన్నాథపురం గ్రామానికి చెందిన తుమ్మల జస్వంత్ (18), మడి వానిపేట గ్రామనికి చెందిన దున్న దుర్యోధన (18)గా గుర్తించారు. మూడో యువకుడు టెక్కలి పట్నం రాయల రాజేష్‌గా గుర్తించారు. ఈ ముగ్గురు యువకులు విజయనగరంలోని ఒక కళాశాలలో డిప్లొమా చదువుతున్నారు. సెలవులకు ఇంటికి వచ్చిన యువకులు భావనపాడు తీరం వచ్చి హార్బరు గట్టు వద్ద సముద్ర స్నానానికి దిగి గల్లంతు అయినట్లు తెలిసింది. ఈ విషయం తెలిసిన వెంటనే నౌపడ ఎస్ ఐ నారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీసులు గజ ఈత గాళ్ళను పెట్టి గాలింపు చర్యలు చేపట్టారు.




బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల సవరణకు నిరసనగా మంగళవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక నాయకత్వంలో భారీ ఆందోళన జరిగిన దృశ్యం

# దేశానికే ఆదర్శం పి-4

>> ప్పుడు అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. మార్గదర్శులు బంగారు కుటుంబాలకు వేసే బాట పేదరికాన్ని నిర్మూలించడమే కాకుండా శక్తివంతమై యువతను సృష్టిస్తుందన్నారు.

**మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే**

బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరుమీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్ధిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి. పి4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పి4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి" అని సిఎం సూచించారు.

**ఉద్యమస్ఫూర్తిగా పి4**

ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదుచేసి ఎఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పిచాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతంమంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఎ నీడ్ అనే అంశాన్ని కూడా పి4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓమారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులుకూడా ఈకార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేనుకూడా మార్గదర్శిగా పేరు నమోదుచేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆకుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికా బద్ధంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్‌ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుప్రజల్ని ఆదుకునేందుకు ముందుకువచ్చాం. బాధితుల్ని తీసుకు వచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా" అని ముఖ్యమంత్రి అన్నారు.

# 42 ఎపిపి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,ఆగస్టు5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 42 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎపిపి) పోస్టుల భర్తీకి పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 11 నుంచి సెప్టెంబరు 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఎస్ఎల్‌పిఆర్‌బి.ఎపి.జిఓవి.ఇన్(ఆంగ్లంలో అన్ని చిన్న అక్షరాలతో) వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబరు 5న రాతపరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పేపర్-1 (ఆబ్జెక్టివ్),మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకూ పేపర్-2(డిస్క్రిప్టివ్)పరీక్ష ఉంటుంది. ఈ మేరకు పోలీసు నియామక మండలి ఛైర్మన్ రాజీవ్‌కుమార్ మీనా ఓ ప్రకటన విడుదలచేశారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చునని తెలిపారు.

# రేషన్ కార్డులు

>> స్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసామని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ జమ కానీ పక్షంలో అధికారుకు హుటాహుటిన చర్యలు తీసుకోవాలి... కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెంచామని, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చామని అన్నారు. లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ కార్యకలాపాలను పెంచామన్నారు. గత సీజన్లో రైతుల నుంచి పూర్తి స్థాయిలో ధాన్యం సేకరించి రూ.12,000 కోట్లు చెల్లించామని చెప్పారు. ఆర్టిఫిసియల్ సహాయంతో పౌర సరఫరాల శాఖలో డేటా అనాలిసిస్ చేస్తున్నామని, సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని అన్నారు. ప్రజలకు మరింత ఉత్తమ రీతిలో సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం మనఃస్పూర్తిగా భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఉద్యోగులకు 4 వేల ఇళ్లు

>> న్నారని.. అమరావతిపై ఎన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని అన్నారు. బ్లూ గ్రీన్ రాజధానిగా అమరావతి ఉండేలా 30 శాతం పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కృష్ణా రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కూడా త్వరలోనే ప్రారంభిస్తామని.. ట్రంక్ రోడ్ల పనులు ఇప్పటికే ప్రారంభం కాగా లేఅవుట్ రోడ్లకు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో గతంలో పాతిన సరిహద్దు రాళ్లు తొలగిపోయాయని.. తాజాగా ఆయా లేఅవుట్‌లలో మౌలికవసతులు కల్పించే కాంట్రాక్ట్ ఏజెన్సీలు సరిహద్దు రాళ్లను పాతుతాయని తెలిపారు. రాజధానిలో సుమారు 25 వేల మందికి ఈ ఏడాది కౌలు నిధులు జమ చేయాల్సి ఉండగా...నిన్నటి వరకూ రకరకాల కారణాలతో 7 వేల మందికి జమ కాలేదన్నారు.తాజాగా పెండింగ్ లో ఉన్న నిధులు కూడా అకౌంట్లలో జమ అయ్యాయి...అయితే బ్యాంకు అకౌంట్ తప్పుగా ఉండటం,కొంతమంది మరణించడం,మరికొంతమంది భూమి అమ్ముకోవడం వంటి కారణాలతో 900 మందికి నిధులు జమకాలేదన్నారు..అటువంటి అకౌంట్లను మరోసారి పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు...కౌలు నిధులు జమకాని రైతులు వెబ్ సైట్లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

# భారత్‌పై మరిన్ని సుంకాలు

>> స్తున్న దేశాలన్నీ కూడా ముడిచమురు కొనుగోలులో రష్యాతో కలిసి కొనసాగుతున్నాయని, ఈపరిస్థితుల్లో అమెరికా మాపై ఆంక్షలు ప్రకటించడమేమిటని విదేశాంగశాఖ ప్రకటించింది. యూరోప్ రష్యా వాణిజ్యం అంటే కేవలం ఇంధనం ఒక్కటే కాదని, ఎరువులు, మైనింగ్ ఉత్పత్తులు, రసాయనాలు, ఇనుము ఉక్కు, భారీ యంత్రపరికరాలు, రవాణా సామగ్రి వంటివికూడా ఉన్నాయని భారత్ గుర్తుచేసింది. దేశ శ్రేయస్సును పరిగణణలోనికి తీసుకుని అన్ని నిర్ణయాలు తీసుకుంటామన్నారు. యూరోపియన్‌యూనియన్ రష్యాతో గత ఏడాది 78.02బిలియన్ డాలర్ల వాణిజనయంచేసిందని స్పష్టంచేసింది. అలాగే ఎల్ఎన్‌జి అంటే ద్రవరూప గ్యాస్ 16.5 మిలియన్ మెట్రిక్‌టన్నులు దిగుమతిచేసుకున్నదని అన్నారు. గతనెల 31వ తేదీనుంచేభారత్ అమెరికాఅమధ్య అగాథ: పెరుగుతూ వస్తోంది. ట్రంప్ 25శాతం సుంకాలుప్రకటించినప్పటినుంచి ఈ వివాదంపెద్దదవుతూ వస్తోంది. అంతేకాకుండా కొన్ని అస్పష్టమైన, ప్రత్యేక సుంకాలు కూడా అవసరమయితే విధిస్తామని అన్నారు. ఎన్ఎస్ఎ అజిత్‌దోవల్ రష్యాకు ఈ వారంలోనే పర్యటించనున్నారు. అలాగే విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్‌కూడా రష్యాలో పర్యటించేవీలుంది.

# కంటైనర్‌ను ఢీకొన్న కారు

>> లిలావున్నాయి. బెంగుళూరు ఎలక్ట్రానిక్ సిటికి చెందిన శ్రీకాంత్ (35), ఆతని తల్లి లక్ష్మీదేవి( 55), కుమారుడు శ్రియాన్(5) అనే వ్యక్తులు తిరుమల స్వామివారి దర్శనానంతరం తిరుగు ప్రయాణమయ్యారు. ఈనేపథ్యంలో వారు ప్రయాణిస్తున్న కారు తెల్లగుండ్లపల్లె వద్ద ఆగి వున్న కంటైనర్‌ను అతి వేగంగా వెనువైపు నుండి బలంగా ఢీకొంది. దీనితో శ్రీకాంత్, అతని తల్లి లక్ష్మీదేవిలు తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదంతో తీవ్రంగా గాయపడిన శ్రియాన్‌ను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక ఎస్ఐ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అలాగే ప్రమాదం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై చిరంజీవి తెలిపారు. ఇదే ప్రాంతంలో ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరగడంతో పదుల సంఖ్యలో వ్యక్తులు మృత్యువాతపడ్డారు.

# హరిత ఇంధన రాష్ట్రంగా ఎపి

>> స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ ఆర్థిక వ్యవస్థకు మానవ వనరుల కేంద్రంగా ఎదగనుంది. వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో నైపుణ్య శిక్షణ పునరుత్పాదక ఇంధన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో తయారీ నుంచి ఇన్‌స్టలేషన్, ఆపరేషన్స్, నిర్వహణ వరకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. ఇది కేవలం నైపుణ్య శిక్షణ కార్యక్రమం మాత్రమే మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, వాతావరణ మార్పులకు తగ్గ నైపుణ్యాల అభివృద్ధికి, పరిశ్రమల వృద్ధికి దోహదపడే విధంగా రూపొందించడం జరిగింది. 2030కి 160 గిగావాట్ల సోలార్ మరియు విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో మాత్రమే కాకుండా గ్లోబల్ టాలెంట్ ఎగుమతిదారుగా కూడా నిలవనుంది. ఈ సమావేశంలో మూడు హై ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ నిర్వహించనున్నారు. సోలార్, విండ్ పరిశ్రమల దిగ్గజాలు.. పాలసీ మేకర్లు, శిక్షణ సంస్థలతో కలిసి డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపొందించనున్నారు. అదనంగా ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రారంభించనున్నారు.

# చేనేతకు వస్త్రాలపై జిఎస్టీని భరిస్తాం

## మగ్గాలకు 200, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్..

### రూ. 5 కోట్లతో నేతన్నలకు త్రిఫ్ట్ ఫండ్..

### చేనేత శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

### జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు

**విజయవాడ,, ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతకు వస్త్రాలపై జిఎస్టీని భరిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.చేనేత రంగానికి ఊతమిచ్చేలా,నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సిఎం అన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్లు.. అలాగే పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్దమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని... తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి...వన్ డిస్ట్రిక్..వన్ ప్రొడక్ట్ విభాగంలోనూ మొదటిసారి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను సమీక్షకు ముందు సీఎం చంద్రబాబుకు అధికారులు చూపించారు.

**వారం - వర్జ్యం**

తేది : 06-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి మ.2.04
మూల మ.12.56
వర్జ్యం : రా.10.56-12.37
దు.ఉ.11.49-12.40
రాహుకాలం - మ.12.00-1.30

**వారాఫలం**

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం :** సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తీరతాయి.

**మిథునం:** అప్రయత్నంగా అవకాశాలు లభిస్తాయి. సన్నిహితుల నుండి ధనలాభం పొందుతారు.

**కర్కాటకం :** స్థిరాస్తి వివాదాలు ఒక కొలిక్కి వస్తాయి. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయి. వైద్య, పారిశ్రామిక రంగాలవారికి అనుకూలమైన కాలం.

**కన్య :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. మంచితనంతో అందరినీ ఆకట్టుకుంటారు.

**తుల :** ముఖ్యమైన పనులు సోదరులతో సకాలంలో పూర్తిచేస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. గృహం, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

**ధనుస్సు:** సన్నిహితులనుండి కీలక సమాచారం అందుకుంటారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు

**మకరం:** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన ప్రయత్నాలలో విజయంసాధిస్తారు.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండండి. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు ఉంటాయి.

**మీనం :** జీవితభాగస్వామితో విభేదాలు రాకుండా తగుజాగ్రత్తలు పాటించండం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మరో 11 మంది వైద్యులు, నర్సులపై విచారణ

## పర్యవేక్షణా రాహిత్యం, ఆడిట్ రిపోర్టుల పట్ల నిర్లక్ష్యం ప్రధాన ఆరోపణలు..

## మందుల స్టాక్ రిజిస్టర్, రోగులకు భోజన సరఫరాల్లో అవకతవకలు..

## 2020 లో గుడివాడ ఏరియా ఆసుపత్రిలో నిర్వాకాలపై ఎసిబి విచారణ

**విజయవాడ, ఆగస్టు5, ప్రభాతవార్తప్రతినిధి:** బాధ్యతా రాహిత్యం, అవకతవకలకు పాల్పడ్డారన్న అభియోగాలపై మరో 11 మంది వైద్యులు, నర్సులపై తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టేందుకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణకు ఆదేశించారు. 2020లో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సుల నిర్వాకాలపై ఎసిబి (అవినీతి నిరోధక శాఖ) ఇచ్చిన నివేదికను పరిశీలించిన మంత్రి ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. గుడివాడ ప్రభుత్వాఆసుపత్రిలో అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎసిబి ఫిబ్రవరి 2020 లో రెండు రోజుల పాటు తనిఖీ నిర్వహించి నివేదికను సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆరుగురు వైద్యులు, పరిపాలనాధికారి (ఏఓ), ఇద్దరు నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మసిస్టులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

ఎసిబి తనిఖీ చేసిన రెండు రోజుల్లో ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత, అంతర్గత ఆడిట్ రిపోర్టులపై తీసుకున్న చర్యలు, రోగులకు భోజన సరఫరా మరియు నాణ్యత మందుల సరఫరా మరియు స్టాకు వివరాలు, నియమాల ప్రకారం వైద్య సిబ్బంది పాటించాల్సిన డ్రెస్ కోడ్, పరిశుభ్రతలకు సంబందించి లోతైన పరిశీలన చేసి, వైద్య సిబ్బందిని ప్రశ్నించిన మీదట రూపొందించిన నివేదికలో పలు లోపాలను వెల్లడించింది. వివిధ స్థాయిల్లో పర్యవేక్షణా లోపాన్ని ప్రధానంగా ఎసిబి వివరించి, తత్ఫలితంగా ఎదురైన అవకతవకలను వివరించింది. ప్రభుత్వాసుపత్రుల్లో సరైన పర్యవేక్షణ విషయం పై దృష్టి సారిస్తున్న మంత్రి సత్యాకుమార్ యాదవ్ 2020లో ఎసిబి ద్వారా గుడివాడ ప్రభుత్వాఆసుపత్రిలో వెల్లడైన ఈ లోపాన్ని తీవ్రంగా పరిగణించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబందించి 2014-18 కాలంలో వచ్చిన అంతర్గత ఆడిట్‌నివేదికలపై తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల కూడా మంత్రి స్పందించారు. వ్యవస్థ నిర్వహణ మెరుగు పడేందుకు దోహద పడే ఆడిట్ రిపోర్టుల పట్ల ఉదాసీనతను సహించలేమని మంత్రి అన్నారు. రోగ నిర్ధారణ పరీక్షల కోసం వాడే పలురకాల కిట్లు, గ్లౌసులు వంటగది, పంపు షెడ్డు, ప్లంబర్ రూమ్ ఇతరచోట్ల చెల్లా చెదురుగా పడి ఉండటాన్ని ఏసి బి పర్యవేక్షణా రాహిత్యానికి సాక్ష్యంగా చూపింది.

వాడటానికి వీలుకాని వాహనాన్ని దీర్ఘకాలం పాటు వదిలించుకోకుండా డ్రైవరును వేరే పనులకు వాడుకొని లక్షల మేరకు జీతం చెల్లించడాన్ని ఎసిబి తప్పుపట్టింది. పర్యవేక్షణారాహిత్యం కారణంగా ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రత లోపించడాన్ని ఎసిబి వెల్లడించింది. రోగులకు భోజనం అందించే విషయంలో ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని, భోజన నాణ్యత నాసిరకంగా ఉందని, రోగుల వివరాల్లో తప్పులున్నాయని ఎసిబి వెల్లడించింది. రోగులకు మందుల సరఫరా, స్టాక్ రిజిస్టర్లో వ్యత్యాసాలు, ప్రతిరోజూ రోగులమంచాలపై దుప్పట్లు మార్చకపోవటానికి సంబంధించి ఎసిబి నర్సింగ్ సూపరింటెండెంట్లు, ఫార్మాసిస్టులను బాధ్యులుగా చేసింది.

అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో 2020లోనే ఎసిబి జరిపిన మరో తనిఖీ దరిమిలా ఇచ్చిన నివేదిక ఆధారంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గత నెల 27న 22 మంది వైద్యులు, ఇతర సిబ్బందిపై విచారణకు ఆదేశించారు. రెండువారాలలోపే అదే రీతిలో మరో నివేదిక వెల్లడవటం గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న బాధ్యతారాహిత్యానికి, అక్రమాలకు అద్దం పట్టిందని మంత్రి వ్యాఖ్యానించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ప్రభుత్వాసుపత్రుల్లో పర్యవేక్షణ పటిష్టం చేయడంపై దృష్టిపెట్టిన సత్యకుమార్ యాదవ్ ఈ దిశగా పలు సమీక్షలు చేపట్టారు.

# బురద వరదలో కరిగిన 'ధరాలి'

>> సమీపంనుంచే భాగీరథి నది కొనసాగుతుంది. రిషికేశ్‌నుంచి బయలుదేరి చంబా, ఉత్తరకాశీ, హార్సిల్‌మీదుగా ధరాలికి వస్తారు. సముద్ర మట్టానికి సుమారు 2780 మీటర్ల ఎత్తున ఉన్న ఈ గ్రామంనుంచి గంగోత్రి ధామ్‌కేవలం 20 కిలోమీటర్లే. ఈగ్రామంలో భారీ సంఖ్యలో గెస్టుహౌస్‌లు, లాడ్జిలు కూడా ఉన్నాయి. సమీపంలోనే నీలాంగ్ లోయకూడా ఉంది. భారత్ టిబెట్ మధ్య వాణిజ్యం కొనసాగే పాతమార్గం ఇక్కడినుంచే పోతుంది. ధరాలి సమీపంలోని హార్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రీకులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడే ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్‌తాల్‌ప్రదేశానికి ట్రెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీకి సమీపంలోని ఖీర్‌గడ్ నదీపరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలకు నీరునిలిచిపోయింది. ఒక్కసారిగా ఈనీరంతా ధరాలిమార్కెట్‌పై విరుచుకుపడింది. దీనితో ఈగ్రామం కనుమరుగయిపోయింది. ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి మొత్తం అందరూ ఈభారీ ఆకస్మిక దుర్ఘటనకు విస్తుపోయారు. ప్రజలను అప్పటికే సురక్షితప్రాంతాలకు తరలించడంతో పెనుముప్పు తప్పింది. అయినా కూడా 60మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. కాగా ఈ మెరుపువరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టుకునిపోయాయి. 12మందికిపైగా శిథిలాలకింద చిక్కుకుని చనిపోయి ఉంటారని గ్రామస్తులు చెపుతున్నారు. భయంతో కేకలు వేస్తూ ఎత్తయిన ప్రాంతాలకు పరుగులుతీసారు. ఈనెల 10వ తేదీవరకూ ఉత్తరాఖండ్‌లోని కొండప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనావేసింది. పర్యాటకులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వెల్లడించింది.

# ఆపరేషన్ 'కుంకీ' విజయవంతం

>> చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతంగా పూర్తయినట్లు డిప్యూటీ సిఎం కార్యాలయ అధికారులు తెలిపారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న అటవీ ఏనుగుల గుంపుని కుంకీలు విజయవంతంగా దారి మళ్లించి అడవిలోకి తరిమికొట్టినట్టు అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారం ద్వారా తెలియవచ్చింది. కృష్ణ, జయంత్, వినాయక అనే కుంకీలు ఈ ఆపరేషన్‌లో పాల్గొని అడవి ఏనుగులను పంటల వైపు రాకుండా అడ్డుకుని తిరిగి అడవిలోకి మళ్లించాయి. ఈ నెల రెండవ తేది రాత్రి నుంచి 4వ తేదిఉదయం వరకు కొనసాగిన ఈ ఆపరేషన్‌లో కర్ణాటక నుంచి తీసుకువచ్చిన కృష్ణ అనే కుంకీ ఏనుగు చాలా చురుకుగా పాల్గొన్నట్టు అటవీ అధికారులు తెలిపారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు.

**ఇదే తొలి అడుగు :**

కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చిందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. అడిగిన వెంటనే కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేలకు మరోసారి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని పవన్ తెలిపారు.

# వివేకా హత్యపై విచారణ పూర్తి

>> నర్రెడ్డిపై దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టుపైనా అభిప్రాయం చెప్పాలని సిబిఐని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో వివేకా హత్య కేసు ట్రయల్, తదుపరి విచారణ ఏకకాలంలో కొనసాగించే అవకాశం వుందా? అన్న విషయంపైనా సిబిఐ అభిప్రాయం చెప్పాలని సుప్రీం కోర్టు కోరింది. వివేకా హత్య కేసులో అన్ని కోణాల్లో విచారణ ముగిసిందని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు. జస్టిస్ ఎంఎం సుందరేషన్ నేతృత్వంలోని ధర్మాసనానికి ఈ మేరకు సిబిఐ స్టేటస్ వివరాలను అందజేసింది. మరోవైపు ఇదే కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డితో పాటు మరికొందరు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా దీనిని సిబిఐతో పాటు వివేకా తనయ సునీత సుప్రీం కోర్టులో సవాల్ చేయగా దానిపైనా మంగళవారం నాడు సుప్రీం కోర్టులో వాదనలు జరిగాయి. బెయిల్‌పై వున్న వారు సాక్షులను ప్రభావితం చేస్తున్నారని సునీత తరపు న్యాయవాది సి ద్దార్థ లూథ్రా సుప్రీం కోర్టుకు తెలిపారు. వివేకా హత్య కేసు దర్యాప్తు అధికారి రాంసింగ్‌తో పాటు సునీత దంపతులపై నమోదైన కేసులో ఎపి సర్కారు దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టు పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకే రాంసింగ్‌తో పాటు సునీత దంపతులపై అప్ప ట్లో కేసు నమోదయ్యిందని క్లోజర్ రిపోర్టులో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని లూథ్రా తెలిపారు. ఈ కేసులో అవినాష్ రెడ్డితో పాటు ఇతర ని ందితుల బెయిల్ రద్దుపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని లూథ్రా కోరగా దీనిపై తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వే సింది.

06-08Pg3exHMNWJQETP.qxd:06-08Pg3exHMNWJQETP.qxd 1/1/02 6:57 AM Page 1



# అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం



వరి నాట్లు వేస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ

**స్వయంగా వరి నాట్లు వేసిన కలెక్టర్ లక్ష్మీశ**

**పంట సాగుకు అవసరమైన ఎరువులు సిద్ధం**

**విచ్చలవిడిగా ఎరువులు వాడి నేలను నిస్సారం చేయొద్దు**

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య మిస్తోందని.. రైతుల క్షేమం, సంక్షేమంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారమవుతుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఇబ్రహీం పట్నం మండలం, గుంటుపల్లిలో జరిగింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రైతు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ పొలంలో వరి నాట్లు వేసి.. రైతులు అన్నివిధాలా ఎదిగేందుకు మేమంతా వారి వెనుక ఉన్నామనే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ ప్రత్యేక సమస్యలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధ వారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, విత్తనాలు, ఎరువులు, సీసీఆర్‌సీ కార్డులు, పంట రుణాలు.. ఇలా ప్రతి అంశానికి సంబంధించి స్పష్టతనిస్తూ వెన్నుదన్నుగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వ హి స్తున్నట్లు వివ రించారు. ఎక్కడా ఎరు వుల కొరత లేదని.. బయోమెట్రిక్ ఆధారిత ఆన్‌లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే విచ్చలవిడిగా ఎరువులు వినియోగించవద్దని, తెలిసో తెలియకో అలా వినియోగిస్తే నేల నిస్సారమై, సాగుకు పనికిరాకుండా పోతుందన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే ఎరువులు, పురుగుముందులు వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుందని..అదేవిధంగా ప్రకృతి సేద్య విధానాలను కూడా అనుసరించాలని సూచించారు. గుంటుపల్లిలో ప్రధానంగా బీపీటీ 5204, ఎంటీయూ 1318, ఎంటీయూ 1262, పీఎల్ 1100 రకాలు పండిస్తున్నారని.. వరికి సంబంధించి మొదటి దఫా యూరియా గుళికలు వేసి తర్వాత రెండు, మూడు విడతల్లో నానో యూరియాకు ప్రాధాన్యమివ్వాలని.. దీనివల్ల దాదాపు 50 శాతం ఎరువు ఆదా అవడమే కాకుండా సామర్థ్యమూ పెరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 39 వ్యవసాయ డ్రోన్లు అందించామని, ఇక్కడ కూడా అవసరం మేరకు డ్రోన్లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం లక్ష్యంగా హైటెక్ అగ్రికల్చర్, ప్రెసిషన్ అగ్రికల్చర్, మార్కెట్ లింక్డ్ అగ్రికల్చర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు.

సాగు పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ (91549 70454) అందుబాటులో ఉందని.. కాల్ చేసి సమాచారమిస్తే వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి వదంతులు నమ్మొద్దన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# అమరావతిలో 230 ఎకరాల్లో కల్చర్ డిస్ట్రిక్ట్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో నదీ అభిముఖ ప్రాంత (రివర్‌ఫ్రండట్) అభివృద్ధిలో భాగంగా 250 ఎకరాల్లో 'కల్చర్ డిస్ట్రిక్ట్'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అమరావతిలో హరిత వనాలు, కాలువలు, తటాకాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ ప్రతిపాదనపై ప్రాథమికంగా చర్చించారు. సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్ రూపొందించిన రాజధాని అమరావతి బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)లో కృష్ణానదీ తీరంలో కల్చర్ డిస్ట్రికట్‌ను త్రపిపాదించారు. దానికి మరింత విస్తృత రూపం ఇస్తూ రూపొందించిన ప్రణాళికలను అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కల్చర్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదనకు సిఎం ఆమోదముద్ర వేసినట్లు సమాచారం. పూర్తిస్థాయి ప్రణాళికలను త్వరలో సిద్ధం చేస్తారు. రాష్ట్ర చరిత్ర,సంస్కృతి,కళలకు అద్దం పట్టేలా దీన్ని తీర్చిదిద్దాలన్నది ఆలోచనగా ఉంది. కల్చర్ డిస్ట్రిక్ట్‌లో భాగంగా రివర్ ఘాట్,కల్చర్ ప్రొమెనేడ్,లాన్ టెర్రాస్,హైస్ట్రీట్, రివర్ మార్కెట్,క్రాఫ్ట్ విలేజ్,సాంస్కృతిక కేంద్ర,కమ్యూనిటీ ప్లాజా,యాంపీ థియేటర్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదిక, మల్టీపర్పస్ ప్లే గ్రౌండ్,పిల్లల ఆటపాటల కోసం కిడ్స్ ప్లే ఏరియా,రిబ్బన్ వాక్,సెల్ఫీ కార్నర్స్, వ్యూయింగ్ డెక్‌లు వంటివి ఏర్పాటు చేయబోతున్నారు.

# తిరుమల సమాచారం

## పవిత్ర ప్రతిష్టతో ఉత్సవాలు ఆరంభం



**తిరుమల,ఆగస్ట్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో మూడురోజులు నిర్వహించే పవిత్రోత్సవాలు మంగళవారం ఉదయం శాస్త్రోక్తంగా ఆరంభమయ్యాయి. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం జాతశౌచం, మృతశౌచం వంటి సమయాల్లో తెలిసీతెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే ఈ పవిత్రోత్సవాలు మంగళవారం నుండి మొదలయ్యాయి. వైఖానస ఆగమోక్తంగా జరిపించే ఈ ఉత్సవాల్లో తొలిరోజు ఉదయం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారిని సంపంగిప్రాకారంలోని పవిత్రమండపంలోనికి వేంచేపుచేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. వేడుకగా ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. వేదపండితులు వేదసూక్తాలను పఠించారు. సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామిఅమ్మవార్లు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు రద్దుయ్యాయి. పవిత్రోత్సవాల్లో తొలిరోజు మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పవిత్ర ప్రతిష్ట చేపట్టారు. ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాథన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దయ్యాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయ్యంగారు, చిన్నజీయ్యంగారు. టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధానఅర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం సీనియర్ ఐపిఎస్ కుమార్‌విశ్వజిత్ కుటుంబంతో కలసి, సినీనటుడు జయరాం కుటుంబం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవుని దర్శనంతో అన్నీ శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. వీరికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రావణపౌర్ణమి రోజున మొగలిచర్ల దత్తాత్రేయ ఆలయంలో చండీహోమం



**తిరుపతి,ఆగస్ట్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణపౌర్ణమి పర్వదినం సందర్భంగా 9వ తేదీ శనివారం నెల్లూరుజిల్లా లింగ సముద్రం మండలం మొగలిచర్లలోని దత్తాత్రేయస్వామి మందిరంలో చండీహోమం నిర్వహిస్తున్నారు. ఈ హోమంలో భక్తులు ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా పాల్గొనవచ్చని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆలయంలో నేరుగా హోమంలో పాల్గొనదలచిన భక్తులు 8వతేదీ నేరుగా ఉదయం 10గంటలకు ఆలయంవద్దకు చేరుకుని పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మొగలిచర్లగ్రామంలో శీతలాదేవి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమంతో శుక్ర,శనివారాల్లో మొగలిచర్లకు రాకపోకలు నిలుపుదలచేశారన్నారు. మరిన్ని వివరాలకు 9908973699,9182882632 నంబర్లకు సంప్రదించాలని నాగేంద్రప్రసాద్ కోరారు.

## భాకరాపేటలో కుటుంబ కథాచిత్రం షూటింగ్

**యర్రావారిపాళెం,ఆగస్ట్ 5ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని భాకరాపేటలో సరికొత్త కుటుంబ కథాచిత్రం షూటింగ్ మొదలైంది. జైచిరంజీవ ఆర్ట్‌క్రియేషన్స్‌పై ప్రొడక్షన్ నంబర్ 3 చిత్రం కోదండరామ ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. ముహూర్త సన్నివేశానికి ముఖ్యఅతిధులుగా తిరుపతి ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ కరుణానిధి క్లాప్‌కొట్టారు. విశ్రాంత బ్యాంకు మేనేజర్ డాక్టర్ జిఎస్ ప్రసాద్ కెమెరా ఆన్‌చేశారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. వాసుదేవరావు నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎస్వీరంగారావు అవార్డు గ్రహీత రేవు సీతారం, సూర్యకాంతం అవార్డుగ్రహీత సుంద రమ్మ, ఈశ్వర్‌సేత, తమ్మిశెట్టి మురళీరాయల్ ప్రదాన పాత్రల్లో నటించనున్నారు. గ్రామీణప్రాంతాల్లో షూటింగ్ జరుపుకోవడం వల్ల ఈ ప్రాంతాలు గురించి ప్రజలకు తెలుస్తుందన్నారు. పర్యాటకంగా అభివృద్ధికి అవకాశం కలుగుతుందని డాక్టర్ కరుణానిధి తెలిపారు.

## మాటేసి.. వెంటాడి.. వేటాడి పిల్లిని పట్టుకోలేని చిరుత

**తిరుమల,ఆగస్ట్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్ ప్రాంతంలోని గంగమ్మగుడిలో సోమవారం అర్ధరాత్రి సంచరించిన పిల్లిని సమీపంలోనే మాటేసి...చెట్టుపక్కన నక్కి దాగిఉన్న చిరుతపులి పట్టుకుని వేటాడేందుకు శతవిధాలా ప్రయత్నించింది. చివరకు సాక్షాత్తు ఆ గంగమ్మతల్లి పిల్లి ప్రాణాలు కాపాడిందనే స్థానికులు మంగళవారం ఉదయం చర్చించుకున్నారు. బాలాజీనగర్ ప్రాంతం వైపు, తిరుమలలో ఇటీవల చిరుతపులుల సంచారం ఉంది. సోమవారం అర్ధరాత్రి ఓ చిరుతపులి అడవిలోంచి ఆహారంకోసం అటుగా గంగమ్మగుడి వద్దకు వచ్చింది. అదే సమయంలో ఓ పిల్లి గుడిలో ఉంది. పిల్లిని చూసిన చిరుత మాటేసి వేటాడే ప్రయత్నం చేసింది. చిరుతపులి దాడితో పిల్లి కూడా కొన్ని సెకన్లు పోరాడి తప్పించుకుంది. అక్కడ నుండి పరుగులుతీసింది. దీనికి సంబంధించిన గుడి పక్కన ఉన్న సిసికెమెరాల్లో ఈ సంఘటన దృశ్యాలు రికార్డయ్యాయి. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి,గంగమ్మతల్లి పిల్లి ప్రాణాలు కాపాడారనేది స్థానికుల విశ్వాసం. చిరుత అక్కడ నుండి అడవిలోకి వెళ్ళింది. చిరుతపుల్లి గంగమ్మగుడి వరకు రావడంతో స్థానికులు, భక్తులు భయపడుతున్నారు. అటవీశాఖ అధికారులు చిరుతను పట్టివేయడానికి బోన్లు ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పుష్కరిణి మరమ్మతు పనులు వేగవంతం

**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముందు జోరుగా సాగుతున్నాయి.పుష్కరిణిని నెలరోజులు మూసివేసి మరమ్మతులు, శుద్ధి పనులు చేపడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్ 23నవెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపడుతున్నారు. ఈ పనులు వేగవంతంగా ,పారదర్శకంగా చేసేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు సూచించారు. 20వతేదీ వరకునెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేశారు. నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,నీటికొళాయిలు ఏర్పాటు చేయడంతో సాఫీగా భక్తులు స్నానాలాచరిస్తున్నారు. కొన్నివేల పుణ్యతీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాదారణంగా నీరు నిల్వవుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగిస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగించారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే చేపట్టేందుకు సిద్ధమయ్యారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలో నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు.

# నన్‌లపై దాడులకు నిరసనగా విజయవాడలో క్రైస్తవ సంఘాల ఆందోళన

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి** క్రైస్తవులపై దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో తెలుగు చర్చెస్ ఆఫ్ ఫెడరేషన్ ఆందళనలు నిర్వహిస్తోంది.అందులో భాగంగా నగరంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. గత వారం విజయవాడలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఇద్దరు మలయాళీ నన్‌లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ .. తెలుగు చర్చిల సమాఖ్య సభ్యులు, క్రైస్తవ సమాజ సభ్యులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ నిరసన ర్యాలీ బిషప్ స్కూల్ గ్రౌండ్స్ నుండి ప్రారంభమై ఎంజి రోడ్డు గుండా ప్రయాణించి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్మృతి వనం పార్క్ వద్ద ముగిసింది. విజయవాడ కాథలిక్ పీఠం ఆధ్వర్యంలో మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్ నేతృత్వంలో ఈ ర్యాలీ జరిగింది. విజయవాడ కాథలిక్ డయోసెస్ మాన్సిగ్నోర్, ఫెడరేషన్ ఆఫ్ చర్చిస్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ రెవరెండ్ మువ్వల ప్రసాద్, బెథెల్ మినిస్ట్రీస్ చైర్మన్ రెవరెండ్ ఎస్. జయ కుమార్, గుణదల చర్చి రెక్టర్ ఫాదర్ ఎలేటి విలియం జయ రాజు, నన్‌లు సుగుణ, సుందరి, ఇతరులు మాట్లాడుతూ నన్‌లపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఛత్తీస్‌గఢ్‌లోని రైల్వే స్టేషన్‌లో ఉన్న నన్‌లపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. అయితే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మఅతి వనం వద్దకు చేరుకోకుండా సూర్యారావుపేట వద్ద పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. ఈ ర్యాలీకి ఎలాంటి అనుమతి తీసుకోలేదని పోలీసులు ఆరోపించారు. అయితే, ర్యాలీలో పాల్గన్న ఒక అసోసియేషన్ నాయకుడు మాట్లాడుతూ " మేము ర్యాలీ నిర్వహించ డానికి ముందుగానే పోలీసుల నుండి అనుమతి తీసుకున్నాము. కానీ, ఒక పోలీసు అధికారి మమ్మల్ని రోడ్డుపై ఆపి, కొవ్వొత్తుల ర్యాలీకి అనుమతి లేదని వాగ్వాదం చేశారు. స్మఅతి వనం వరకు మమ్మల్ని అనుమతించాలని మేము అతనిని అభ్యర్థించినప్పటికీ, పోలీసులు మా అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో నన్‌లు బిషప్ అజారియా స్కూల్‌కు తిరిగి వచ్చారు. " అని వివరణ ఇచ్చారు. ర్యాలీలో మైక్‌లను ఉపయోగించడానికి అనుమతి లేదని సౌత్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పవన్ కుమార్ తెలిపారు. "నిర్వాహకులు మైక్‌లను ఉపయోగించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుండటంతో తాము వాటిని స్వాధీనం చేసుకున్నాము" అని ఎసిపి తెలిపారు.

# గ్రంథాలయం కేంద్రంగా చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సత్కారం



గ్రంథాలయం కేంద్రంగా చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సత్కార కార్యక్రమంలో రమాదేవి

**విజయవాడ,ఆగస్టు5, ప్రభాత వార్త ప్రతినిధి:** విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం ఘనసన్మానం జరిగింది.గ్రంథాలయం ఆధ్వర్యంలోనే జరిగిన ఈ కార్యక్రమానికి లైబ్రెరియన్ కె.రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను దుశాలువ, జ్ఞానపికలతో ఆమె సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో ఠాగూర్ గ్రంథాలయం కేంద్రంగా చేసుకుని చదువుకున్న 13 మంది విద్యార్థులు ఎంపిక అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బి.ప్రదీప్. పి.శ్రీనివాస్,. జే.వెంకటయ్య, బి.నాగరాజు, జీ.సురేంద్ర బాబు, యన్.పృథ్వీ, .హాలీమ, . ఏ.మహేష్,. గోపి.కె. వాసంతి, కె. సుష్మా శ్రీ, బి. అలివేలు,యం. బాలయ్య మొత్తం 13 మంది ఎంపిక అయ్యారని తెలిపారు వారు ఎంతో కష్టపడి తమ కుటుంబ సభ్యులను, తోటి విద్యార్థులను, గ్రంథాలయ సిబ్బంది అందరినీ గర్వపడేలా చేశారు అని అన్నారు. వారు ఇక్కడితో కాకుండా ఇంకా ఉన్నత స్థానానికి చేరాలని కోరుతున్నాను అన్నారు. అభ్యర్థులు మాట్లాడుతూ గ్రంథాలయంఎంతగానో ఉపయోగపడింది అని, ఇక్కడ చదువుకోవటానికి చాలా సౌకర్యంగా ఉంటుంది అని, కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా దక్కుతుంది అని అన్నారు. నిరాశ పడకుండా ప్రిపరేషన్ చేస్తూ వెళ్తే ఎన్నటికైనా మనకి సరైన ఫలితం వస్తుంది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# రైల్వే జోనల్ ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో గజరాజు ప్యానల్ ఘన విజయం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5,ప్రభాతవార్త** అకిల భారత రైల్వే ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం దక్షిణ మధ్య రైల్వే జోనల్ కమిటీకి నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి బి వీరన్న,రైల్వే పరిశీలకుడు యట్టయ్యలు ప్రకటించారు. అసోసియేషన్ జోనల్ కమిటీకి రానున్న మూడేళ్ల కాలవ్యవధికి నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలలో ఏనుగు(గజరాజు), ధర్మచక్రం ప్యానల్‌ల మధ్య పోటీ హోరా హోరీగా సాగింది. ఈ ఎన్నికలలో ఓటర్లు ఏనుగు (గజరాజు) ప్యానల్‌కు పట్టం కట్టారు. జోనల్ అధ్యక్ష పదవికి ఏనుగు ప్యానల్ నుండి పోటీ చేసిన ఏ వినోద్ తన ప్రత్యర్థిపై 11ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ధర్మనాయక్ 12ఓట్ల మెజార్టీతోను, జోనల్ కార్యదర్శిగా జి దాశరథి క్రిష్ణ 14ఓట్ల మెజార్టీతో, జోనల్ అదనపు కార్యదర్శిగా కెపి హరిప్రసాద్ రెండు ఓట్ల మెజార్టీతో కీలకమైన జోనల్ కోశాధికారిగా రాయలసీమ గుంతకల్లు డివిజన్ నుంచి పోటీ చేసిన యస్ సాయిబాబా తన సమీప ప్రత్యర్థిపై అత్యధికంగా 20ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించినట్లు ఎన్నికల అధికార యంత్రాంగం ప్రకటించింది.


# శాస్త్ర విజ్ఞాన లక్ష్యాలకు మణిదీపం తిరుపతి 'ఐసర్'

## 6వ స్నాతకోత్సవంలో 255మందికి డాక్టరేట్ పట్టాలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి సమీపంలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధన సంస్థ భవిషత్తులో 'శాస్త్ర విజ్ఞాన లక్ష్యాలకు మణిదీపం కాగలదని మంగళవారం జరిగిన పదవ వార్షికోత్సవం,6వ స్నాతకోత్సవ సభలో ప్రసంసించారు. 255 మంది విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలను అతిధులు అందించారు. ఐసర్ 2015లో మంజూరు చేసి అదే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించగా సొంత భవనాల్లో మొదటి సారి 6వ స్నాతకోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శాంతను భట్టాచార్య పదేళ్ళలో సాధించిన ప్రగతిని విశ్లేషించారు.పరిశోధన వైజ్ఞానిక అవిష్కరణలకు పునాది వేసే విధంగా తిరుపతి ఐసర్‌ను నిర్మించామన్నారు. సుమారు 256 ఎకరాల్లో నిర్మించిన విద్యాసంస్థ ప్రత్యేక శిల్పకళతో తీర్చి దద్దామన్నారు. ఈ కార్యంపస్‌కు గ్రీహ్ కౌన్సిల్ మరియు తేరి 4 స్టార్ ఎల్‌డి రేటింగ్ ఇచ్చాయని వివరించారు.ఇక్కడ నిర్మించిన ఒక్కొక్క భవనానికి ఎంతో ప్రత్యేకతను ఇచ్చామన్నారు. ముఖ్యంగా గ్రంధాలయం, ఆడిటోరియం వంతి భవనాల్లో భారతీయ, విదేశీ ప్రముఖ శాస్త్రవేత్తలు పేర్లను పొందు పరచామన్నా రు.దానిని నిర్మాణం లోనే మిళీతం చేసామని భట్టా చార్య వివరించారు. భారతీయ శాస్త్రీయ రంగంలో ప్రతిభకు తిరుపతి ఐసర్ పట్టం కట్టిందన్నారు. పదేళ్ళ ప్రస్తానంలో ఎన్నో విజయాలు సాధించి నట్లు భట్టాచార్య వివరించారు. ఈ విద్యా సంవత్సరం 210పరిశోధనా పత్రాలు ప్రచురించబడ్డాయని ఇందుకు రూ.29.43 కోట్లు బహిరంగ పరిశోధనా నిధులు అందుకున్నామని వివరించారు. నెచర్ ఇండెక్స్ 2025 ప్రకారం తిరుతపి ఐసర్ 33వ స్థానంలో నిలిచినట్లు డైరెక్టర్ భట్టాచార్య వివరించారు.స్టాన్ ఫోర్ట్ యూనివర్శిటి ప్రకటించిన 'ప్రపంచ ఉత్తమ 2శాతం శాస్త్రవేత్తల జాబితాలో ఎనిమిది మంది ఫ్యాకల్టీ సభ్యులు ఉండటం గర్వకారణమన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి తిరుపతి ఐసర్ కొత్తగా ౦రెండు సంవత్సరాల మాస్టర్ బై రీసెర్చ్ (ఎంఎస్-ఆర్) కోర్సును ప్రారంభిస్తున్నట్లు వివరించారు.ఈ విద్యాసంవత్సరం కొత్తగా 400 మంది విద్యార్థులు చేరుతున్నట్లు వివరించారు. స్పోర్ట్స్ కాంప్లెక్సు, ఫైవ్‌స్టార్‌ల్యాబ్స్,పేఅండ్ ఈట్ మెస్, ఆధునిక నివాసాల మధ్య విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి ఏర్పాట్లు చేస్తున్నట్లు భట్టాచార్య వివరించారు. నేల ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చగల శక్తికి శాస్త్రవేత్తలకు ఉంది. సోమయ్య ముఖ్యఅతిధిగా వచ్చిన గోదావరి బయోరిఫైనరిస్ లిమిటెడ్ చైర్మన్ సోమయ్య విద్యాసంస్థల ఛాన్సలర్ సమీర్ సోమయ్య విద్యార్థులను ఆకర్షిస్తూ తన ప్రసంగాన్ని ఆంగ్లంలోనూ,హిందీలో సాగించారు.

# సెప్టెంబర్12నుండి తిరుపతిలో స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు



**తిరుపతి.ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో తిరుపతిలో సెప్టెంబర్ 12నుండి 14వ తేదీవరకు మూడురోజులపాటు శ్రీకృష్ణదేవ రాయ స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శాస్త్రీయ నృత్య జానపద పోటీలు ఉంటాయన్నారు. బృదం నృత్యాలలో తమ ప్రతిభ చూపిన కళాకారులకు మొదటిబహుమతిగా 10వేల రూపాయలు, రెండోబహుమతిగా 6వేలు రూపాయలు, తృతీయ బహుమతిగా 3వేల రూపాయలు, సోలో నృత్యోత్సవాల్లో విజేతలకు మొదటి బహుమతి 4వేలు, రెండోబహుమతి 3వేలు. మూడోబహుమతి 2వేల రూపాయలు ,జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులకు మెమోంటోలు, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. తిరుపతి,చిత్తూరు, కడపజిల్లాల కళారారులు 12వతేదీ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు రంగస్థలి కార్యదర్శి కెఎన్ రాజ,9347046608నంబర్‌కు సంప్రదించాలని, ఆగస్ట్ 20వతేదీ లోపు దరఖాస్తులు పంపాలని కోరారు.

# అమరావతిలో ముమ్మరంగా భూగర్భ విద్యుత్‌లైన్ల పనులు

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఇక్కడ ఇప్పటికే జనావాసాలకు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వం భూములు కేటాయించింది..ఈ భూముల్లో చాలా చోట్ల 220 కెవీ.132 కెవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల స్థంభాలు ఉన్నాయి. వీటి వల్ల నిర్మాణాలకు ఇబ్బందులు రాకుండా భూగర్భ విద్యుత్ లైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రస్తుతం తాళ్ళాయపాలెం లోని 400 కెవీ సబ్‌స్టేషన్‌తో పాటులింగాయపాలెం,నేలపాడులో నిర్మించబోయే 220 కెవీ ఉపకేంద్రాల నుంచి లైన్లను భూగర్భంలో వేసే పనులు,ఇప్పటికే ఉనన టవర్లనుమార్చే పనులు జరుగుతున్నాయి. భూగర్భంలో డక్ట్‌లు ఏర్పాటుచేస్తున్నారు.

# అమరావతి నిర్మాణంలో ప్రజాభాగస్వామ్యం

**- విరాళాల స్వీకరణకు సిఆర్డీఏ ఆహ్వానం**

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా విరాళాలు స్వీకరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవాలన్న ఆకాంక్ష ఉన్న వారి కోసం కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సీఆర్డీఏ వెబ్‌సైట్ సిఆర్‌డిఏ.ఎపి.జిఓవి.ఇన్‌లో ఇందుకు ప్రత్యేకంగా 'డొనేట్ ఫర్ అమరావతి' నే ఆప్షన్ ఇచ్చారు. దీనిపై క్లిక్ చేస్తే...క్యూ ఆర్ కోడ్ వస్తుంది.ఈ కోడ్‌ను స్కాన్ చేస్తే...పేమెంట్ గేట్‌వే వస్తుంది. అందులో విరాళం అందచేయాల్సిన మొత్తాన్ని నమోదు చేసి...మన యూపీఐ పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి.ఆ మొత్తం సీఆర్డీఏ ఖాతాకు జమవుతుంది.2015 అక్టోబరులో కొత్త రాజధాని నిర్మాణం కోసం అప్పటి సిఎం చంద్రబాబు...'మై బ్రిక్...మై అమరావతి'ని ప్రారంభించారు. ఒక్కో ఈ-ఇటుకను రూ.10 వెచ్చించి ప్రజలు కొనుగోలు చేశారు. దీనికి ప్రపంచ వ్యాప్తంగా ...పలు దేశాల నుంచి అనూహ్య స్పందన కనిపించింది.

# పరిశ్రమలో ఇంటర్న్‌షిప్‌లు.. భద్రతకు ఒప్పందాలు

**- కోర్సులు,సిలబస్ రూపకల్పనకు నోడల్ సెంటర్లుగా వర్సిటీలు**

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు కల్పించడానికి,వాటి భద్రతకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు ఫ్యాక్టరీస్ విభాగం సోమవారం శ్రీ వెంకటేశ్వర,జెఎన్‌టీయూ-అనంతపురం విశ్వవిద్యాలయాలు,ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్‌తో ఒప్పందాలు కుదుర్చుకుంది. విజయవాడ లోని కార్మిక శాఖ కమీషనర్ కార్యాలయంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో వీరు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ప్రతిపాదనను ఆ శాఖ కార్యదర్శి శేషగిరిబాబు తీసుకొచ్చారు. ఈ ఒప్పందంలో భాగంగా విద్యార్థులకు పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తారు. పరిశ్రమల్లో భద్రతకు సంబంధించి విశ్వవిద్యాలయాలు సాంకేతిక మద్దతునిస్తాయి. రాష్ట్రం లోని 200 ప్రమాదకర పరిశ్రమల్లో ప్రస్తుత పరిస్థితులు,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై థర్డ్‌పార్టీ ఇచ్చే నివేదికను వర్సిటీలు పరిశీలిస్తాయి. ఫ్యాక్టరీల్లో భద్రత అధికారులను నియమించుకోవాలనే నిబంధన ఉంది. ఇందుకోసం వర్సిటీలు పీజీ డిప్లొమా కోర్సులు తీసుకురవాడం లేదంటే కోర్సుల్లోనే అదనంగా సబ్జెక్టును చేర్చడం లేదా కిన్ని చాప్టర్లు ప్రవేశపెట్టడం లాంటివి చేస్తాయి.ఐటీఐ,డిప్లొమా,

బీటెక్‌ల్లో సిలబస్‌ను ప్రవేశపెట్టేందుకు వర్సిటీలు నోడల్ సెంటర్లుగా పనిచేస్తాయి. భద్రతపై ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు.

చెవిటివాడు ఎవరు? మాట వినలేనివాడు కాదు, మంచి మాట విననివాడు.

-మార్టిన్ లూథర్ కింగ్

# 'జన' ఔషధి చౌక బేరం!

దేశంలో రోగాల విస్తృతి ఎంత మేరకు ఉందో అంతే స్థాయిలో నకిలీ ఔషధాల విక్రయమూ వ్యాప్తి చెందుతోంది. ఔషధ నియంత్రణ మీద ప్రభుత్వాల పట్టు గురించి చెప్పాల్సి వస్తే సరిపోదనే చెప్పాలి. నిషేధిత మందులే కాదు, నకిలీమందులు కాలం చెల్లిన ఔషధాలు కూడా ఇప్పటికే మందుల షాపుల్లో దొరకుతాయి. మందుల షాపు అనగానే అదేదో ఒక వ్యాపార విక్రయశాల కనుక తెలిసో తెలియకో విక్రయాలు జరుగుతున్నాయని సరిపెట్టుకోలేం. అక్కడ ఔషధ వినియోగం, దుష్ప్రభావాల గురించి బాగా తెలిసి వివరించ గలిగిన 'ఫార్మాసిస్ట్' ఉండడం తప్పనిసరి కావున. పైగా ప్రభుత్వాల ద్వంద్వ ప్రమాణాల కారణంగా మార్కెట్‌లో ఒక ఔషధాల కాంబినేషన్ ఫార్ములాలో ప్రఖ్యాతఫార్మసీ కంపెనీలు సాధారణ మందుల జనరిక్ మందులు బజార్లో విరివిగా దొరుకుతున్నాయి. ఈ రెండింటికీ మించి మరి కొన్ని ఫార్మా సంస్థలు సాధారణ ధరలు, జనరిక్ ఔషధ ధరలకు మధ్య ధరలకు మరికొన్ని కాంబినేషన్‌లను సరఫరా చేస్తున్నాయి. ఇలా ధరల తేడాల మధ్య ఒకే రకపు ఔషధాల కొనుగోలుకు వినియోగదారుడు వెంపర్లాడుతున్నాడు. గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే గతంలో నేరుగా మందుల షాపుల్లో కొనుగోలు చేసే రోగులు ఇప్పుడు తాజాగా పెయిన్ కిల్లర్‌లు, బి.పి, మధుమేహం షుగర్‌ల వంటి వ్యాధులకు సంబంధించి కాంబినేషన్ డ్రగ్స్‌ను 'జనరిక్' పేర్లతో అతి తక్కువ ధరకు లభించే షాపుల్లో కొనుగోలు చేస్తున్నారు. దానివల్ల అవసరమైన ఔషధాలను తక్కువ ధరకు తెచ్చుకోగలుగుతున్నారు. డాక్టర్లు నేరుగా 'జనరిక్' పేర్లతో రాయడంలోనూ చొరవ చూపడం లేదు. జనరిక్ పేర్లతోనే ప్రిస్క్రిప్షన్‌లు రాసి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తగు ఉత్తర్వుల్చినా డాక్టర్లెవరూ వాటిని పాటించి తమ ప్రిస్క్రిప్షన్ తయారీలో వాడటానికి అలవాటు పడలేదు. ఇష్టపడడం లేదనే అనుకోవాలి. లేదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు చౌకధరలకే అత్యవసర ఔషధాలను అందిస్తున్నామని పదేపదే చెప్పదలచుకున్నా అందులో వాస్తవాలు అతి తక్కువగా ఉంటున్నాయి. మందులు రాసిన డాక్టర్ వివేకాన్ని బట్టి రోగులపైభారం పడుతుంది. నేరుగా ఏ డాక్టరూ 'జనరిక్' మందును ప్రిస్క్రిప్షన్ చేసిన దాఖలాలు కనబడవు. దానాదీనా ధరల భారం తగ్గించడంలో ప్రభుత్వ నిర్ణయాలు ఏ మాత్రం వినియోగదారునికి ఉపయోగపడేలా లేవు. ప్రభుత్వాలు తాము కాలం చెల్లిన మందుల్ని తొలగించినట్లు చెబుతూనే వాటి వాడకాలపై నిషేధం విధిస్తోంది. అలాగే కొన్ని కాంబినేషన్లను వాడొద్దని చెబుతోంది. కానీ అంతే ధైర్యంగా 'జనరిక్' మందుల విక్రయాలు అత్యంత అవకాశాలున్నాయని చెప్పడంలో ధైర్యం చేయలేకపోతోంది తాజాగా 35 అత్యవసర ఔషధాల ధరలు తగ్గించినట్లు ప్రకటించింది. అవన్నీ ప్రాణాంతక రోగాలకు వాడే మందులే. నిత్యావసర ఔషధాలే. మధు మేహం, గుండె సంబంధిత వ్యాధులు, యాంటీ బయో టిక్ సహా వివిధ రకాల కీలక ఔషధాలే ఉన్నాయి. కొత్త గా నిర్ణయించిన ఔషధాలు వాటి ధరలు తగ్గిన వైనాన్ని డీలర్లు తమ దుకాణాల్లో వినియోగదారులకు కనిపించేలా బోర్డులుపెట్టాలని జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థకోరింది. ప్రధానంగా పారాసిటమాల్, ఎసిలోఫెనాక్, ట్రిప్సిన్, కైమోట్రిప్సిన్ మెట్‌పార్మిన్, అటోర్వాస్టోటిన్ కాంబినేషన్ టాబ్లెట్‌లు మధుమేహ నియంత్రణ మాత్రల ధరలు కూడా తగ్గాయి. ఔషధాల ధరల నియంత్రణలో సత్ఫలితాలు లేవని గతంలో తెచ్చుకున్న స్టాక్‌ధర తగ్గించి అమ్మితే నష్టంవస్తుందని ఒకసారి, తీరా కొత్తగా సరకు రానందున పాతమాత్రలు పాతధరలు తప్పవంటూ కొన్నాళ్లు... ఆపైన వినియోగదారు తమ ఔషధ వినియోగాన్నే తప్ప ఇతరాలు పట్టించుకోరు. అదే వినియోగదారు కొంప ముంచుతోంది. మధ్యలో నకిలీ ఔషధాలు కూడా మార్కె ట్‌లోకి వచ్చేస్తున్నాయి. అసలైన ఔషధాల పేరిట మరికొన్ని ఔషధాలు మార్కెట్‌లో దొరకుతున్నాయి. వాటి గురించే ఇప్పుడు ఎల్లెడలా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఔషధాల్లో హానికారక పదార్థాలుకానీ, ముడి పదార్థాలో ఒకవేళ కలిసి ఉంటే అవి ప్రాణాంతకం కావొచ్చు. శరీరంలో విషప్రభావాలు కల్పించవచ్చు. నకిలీ మందుల విక్రయంనేరమని తెలిసినా వాటినివ్యాప్తి చేయడం కొందరుపనిగా పెట్టుకుంటారు. అందుకు చాలామంది రోగగ్రస్తులు నమ్మకమైన మందుల షాపులలోనే మందులు కొనుక్కొంటారు. ఎలాంటి మందులు వాడినా డాక్టరు సునిశిత పరిశీలన, రోగవిశ్లేషణ ద్వారానే ఆరోగ్య వంతులు కాగలదు. అందుకే డాక్టరు సలహా సంప్రదింపులు అవసరం అని గుర్తించాలి. ఉత్తరప్రదేశ్‌లో గత యేడాది రూ. 30.77 కోట్ల మేరకు విలువైన డ్రగ్స్‌ను పట్టుకున్నారు. అదే కాలంలో 1166 డ్రగ్ లైసెన్సులు రద్దు చేసి, 68 మందిని అరెస్టు చేశారు. పంజాబ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్‌లలో 1.4 కోట్ల రూపాయల విలువైన 1.4 కోట్ల టాబ్లెట్స్, 2లక్షల క్యాప్సిల్స్ పట్టుకున్నారు. వీటిలో నకిలీ కొలెస్ట్రాల్ మందులు ఎక్కువగా ఉన్నాయి. సింథటిక్ డ్రగ్స్, మైఫిడ్రోన్, కొకైన్ రోజువాస్ వంటి నకిలీ ఉత్పత్తులను పట్టుకొన్నారు. ఇటీవలనే హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో ఇద్దరు హోల్‌సేల్ ఔషధ విక్రేతల నుంచి కొలెస్ట్రాల్ నియంత్రణ మందులను పట్టుకుని డ్రగ్స్ సీజ్ చేశారు. ఈరకం మందులు సీజ్ చేయడం ఇదే తొలిసారని ఔషధ నియంత్రణ అధికారులు చెబుతున్నారు. సాధారణంగా వాడే మందులకు ప్రత్యామ్నాయంగా చౌకధరకు లభించే జనరిక్ మందులు ఉన్నా ఇతరత్రా ప్రత్యేక ప్రత్యామ్నాయ మందుల కోసం ధరభారం తగ్గుతుందనే ఉద్దేశంతో వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఇలాంటి సందర్భాలలో నేరుగా తక్కువ ధరకే దొరికే జనరిక్ ఉత్పత్తుల ప్రోత్సాహమూ అవసరమే!

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు. గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

కీర్తి అత్తరులాంటిది. పైపైన చల్లుకోవాలే గాని తాగుతూ కూర్చోకూడదు.



హరివంశరాయ్ బచన్

# ప్రజావాక్కు



### అవయవదానంలో ముందంజ

తెలంగాణ రాష్ట్రం మరోసారి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం అభినందనీయం. అవయవదానంలో దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఇది రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకారం, తెలంగాణ రాష్ట్రం 2024లో అత్యధిక అవయవదానాలు చేసింది. జాతీయ అవయవ మార్పిడి సంస్థ ఈ గణాంకాలను విడుదల చేసింది. జీవితం అనంతరం దానం చేసిన అవయవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. తెలంగాణ ఈ విభాగంలో దేశంలోనే ముందంజలో ఉంది. ఇది సామాజిక చైతన్యానికి నిదర్శనం. రాష్ట్రప్రభుత్వం నడుపుతున్న 'జీవన్ దాన్' కార్యక్రమం కీలకం. ఈపథకం ద్వారా అవయవ దాతల సంఖ్య వేగంగా పెరిగింది. ఇది రాష్ట్ర విజయానికి వెన్నెముకగా నిలిచింది. అవయవదానంలో దేశానికే ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక ఉదాహరణగా నిలుస్తోంది.

- కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

### పరిశుద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలి

దేశం స్వచ్ఛ భారత్‌వైపు ముందుకు సాగుతూ ఉంది కాబట్టిప్రజలు పరిశుద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా గ్రామస్థాయి నుండి నగరస్థాయి వరకు ప్రజలు పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. పారిశుధ్య కార్మికులతో పాటు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే బహిరంగ ప్రదేశలైనబస్టాండ్, రైల్వే స్టేషన్, పార్కులు, సినిమా హాళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే నగర పాలకసంస్థ వారు నగరాన్నిఅందంగా తీర్చిదిద్దాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

### వాహనాల లైటింగ్ తగ్గించాలి

ఒకప్పుడుస్వదేశీఅంబాసిడర్, మారుతి వంటి కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాల వంటి మోటారు వాహనాలు పరిమిత వేగంతో పయనించటమే గాక వాటి హెడ్‌లైట్లపై సగం నల్లరంగు వేయడటమో నల్ల స్టిక్కర్లు అంటించటమో జరిగేది. ఫలితంగా కాంతి అన్ని వైపులా ప్రసరించకుండా ఎదుటి వాహనాలు స్పష్టంగా కనిపించేవి. కనుక ఇకనైనా వాహన తయారీ కంపెనీలు ఎదుటి వాహనాలకు ఇబ్బంది లేని విధంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలి.

- టి. సాంబశివరావు, గుంటూరు

### పెరిగిన ఫీజులు

ఇటీవలి కాలంలో ఇంజినీరింగ్ కళాశాలలు తమ ఫీజులను భారీగా పెంచబోతున్నారన్న వార్తలు విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇది ఇప్పటికే ఆర్థికంగా ఒత్తిడిలో ఉన్న మధ్య తరగతి, పేద కుటుంబాలకు మరింత భారంగా మారుతోంది. కోచింగ్, హాస్టల్, ప్రయాణ ఖర్చులతో విద్యార్థులు ఇప్పటికే తీవ్ర ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు అదనపు ఫీజుభారం వల్ల వారి విద్యను మధ్యలోనే నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇంజినీరింగ్ విద్య యువత భవిష్యత్తుకు పునాది. దీన్ని వ్యాపార ఉద్దేశాలతో నడపడం సమాజానికి హానికరం. విద్యను కేవలం ధనవంతులకు పరిమితం చేయడం వల్ల సామాజిక అసమానతలు పెరిగే ప్రమాదం ఉంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఫీజు సమీక్షించాల్సి ఉంటుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### అక్రమ కట్టడాలను నిర్మూలించాలి

రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రభుత్వ ఆర్థిక సహకారంతో పేద ప్రజలకు పంచిన ఇళ్ల స్థలాలలో కబ్జాదారులు కన్ను వేసి చాలా గజాలు ఆక్రమించుకోవడం జరుగుతుంది. అక్రమకట్టడాలు నిర్మించడం జరుగుతుంది. కాలనీలలో కొన్ని ఇండ్లస్థలాలు కొనుగోలు అమ్మకాలు జరిగాయి. ప్రభుత్వ రెవెన్యూ రికార్డులలో ఎవరికి ఎంత భూమి ఎంత ఇంటి స్థలం ఉందో రికార్డులు చూపుతున్నాయి. కానీ కబ్జాదారులు ఇళ్ల స్థలాల అక్రమణకు పాల్పడుతున్నారు. దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు. రెవిన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా ఇలాంటి ఫలితం లేకుండా ఉంటుంది. కనుక రాష్ట్ర రెవిన్యూ శాఖ మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో ఉన్న కాలనీలలోఇంటి స్థలాల కొలతలు, సరిహద్దులు, వంటి విషయాలను పరిశీలించి వివాదాలు లేకుండా చూడాలి.

- డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### కనీస సదుపాయాలు కల్పించాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా ఆర్థికాభివృద్ధి సైకిల్ ముందుకు వెళుతుంది. ఇసుక, సిమెంట్, ఐరన్ వంటి సామాగ్రికి డిమాండ్ పెరిగి ఉత్పత్తి పెరుగుతుంది. అంతమాత్రమేకాదు గ్రామాలలో కూలీలకు డిమాండ్ పెరుగుతుంది. ఉత్పత్తి వస్తువుల డిమాండ్ పెరిగేలా చూడడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యం.

-భారత అవినాష్, జనగామ

మన వి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జల సమస్యను రెండు రాష్ట్రాలు పరిష్కరించుకోలేవా?

***కొత్త ట్రిబ్యు నల్ ఏర్పాటు చేయడంవల్ల మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ వాటా పెంచాలని కోరే అవకాశం ఉంది. కాబట్టి, పరస్పర చర్చల ద్వారానే సమస్య పరిష్కరించుకోవాలని నిపుణుల అభిప్రాయం. ఇటీవలిజూలై 16న న్యూఢిల్లీలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో కీలక సమావేశం జరిగింది. కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం, టెలిమెట్రీ పరికరాల ఏర్పాటుకు ఆమోదం, వివాదాల పరిష్కారానికి సమగ్ర ఆలోచనలపై చర్చ లాంటి నిర్ణయాలు వెలువడ్డాయి. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకంపై రాజకీయ లాభనష్టాలకంటే ప్రజల శ్రేయస్సు ముఖ్యం. నదీజలాలు భవిష్యత్ తరాలకు ప్రాణాధారం. అందుకే పారదర్శకత, శాస్త్రీయత, సమాఖ్య స్ఫూర్తితో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొత్త కమిటీపై ప్రజలు ఆశగా చూస్తు న్నారు. ఇది శాశ్వత పరిష్కారానికి తొలి అడుగు కావాలని కోరుకుందాం.***



మన్నారం నాగరాజు

పంతొమ్మిది వందల యాభై ఆరులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయ్యాక వ్యవసాయ అభివృద్ధిలో సాగునీటికి ప్రాధాన్యం పెరిగింది. రాష్ట్ర భౌగోళిక నిర్మాణం, సముద్ర తీర ప్రాంతం, నదుల సమృద్ధి, జనాభాలో 72.7 గ్రామీణులు వ్యవసాయంపై ఆధారపడటంతో సాగునీటి అవసరం స్పష్టమైంది. రాష్ట్రంలో సుమారు 40 శాతం పంట భూమి సాగునీటి ఆధారితంగా ఉండగా, అందులో 95శాతం వరి పంటకే ఉపయోగపడుతోంది. స్వాతంత్ర్యం తరువాత ఇంజినీర్లు, ఆర్థికవేత్తలు, వాతావరణ నిపుణులు కలిసి సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర ప్రణాళికలు రూపొందించారు. బ్రిటిష్ కాలంలో నిజాం సాగర్, ప్రకాశం బ్యారేజ్, సర్ ఆర్థర్ కాటన్, గోదావరి డెల్టా వంటి కొన్ని ప్రాజెక్టులే ఉండగా, 1956 తర్వాత నాగార్జునసాగర్, శ్రీరాం సాగర్, సోమశిల వంటి మేజర్ ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్న నదులపై అనేక ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. 2000-01 నాటికి 45.27లక్షల హెక్టార్లకు సాగునీరు అందించబడింది. ఉపరితల జలాలు, భూగర్భ జలాలపై ఆధారపడే ఈ వ్యవస్థలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల పాత్ర ఉంది. అయితే సాగునీటి వనరుల వినియోగంలో సమర్థత, సమాన పంపిణీ, పర్యావరణ పరిరక్షణపై చర్చ అవసరం. రాష్ట్రాల మధ్య గోదావరి జలాలపై ఉన్న వివాదాలపై 1980లో ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఆధారంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ద్వారా 6.5 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించబడింది. మిగతా ప్రాజెక్టుల వ్యయాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ఉదాహరణకు, శ్రీరాంసాగర్ వ్యయం రూ. 4,010 లక్షల నుండి రూ.31,800 లక్షలకు పెరిగింది. 2008 నాటికి 20ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. పోలవరం, తెలుగు గంగ, నెట్టెంపాడు, కల్వకుర్తి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు లక్షల హెక్టార్ల భూమికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో కొనసాగుతున్నాయి. తెలుగు గంగప్రాజెక్టు ద్వారా చెన్నై నగరానికి తాగునీరు, 2.3లక్షల హె.కి సాగునీరు అందించబడుతోంది. చిన్నతరహా వనరుల అభివృద్ధి కూడా గణనీయంగా జరిగింది. 2000-01 నాటికి 20.3 లక్షల చిన్న వనరులు అందుబాటులో ఉన్నాయి. అయితే భూగర్భజలాల అధిక వినియోగం, చెరువుల పూడిక సమస్య, నిర్వహణ లోపాలు సాగు సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయి. చివరిగా, సాగునీటి రంగంలో మౌలిక మార్పులకు దోహదపడే విధంగా సమగ్ర ప్రణాళికలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తూ, మధ్య తరహా ప్రాజెక్టులకు, చిన్నవనరుల అభివృద్ధికి దృష్టి సారించాలి. నిక్షిప్త వనరులను సమర్థవంతంగా వినియోగించేం




దుకు శాస్త్రీయ ధోరణిలో ముందుకెళ్లాలి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం దశాబ్దకాలంగా కొనసాగుతోంది. 2014 రాష్ట్ర విభజన జరిగినప్పటికీ, కృష్ణా, గోదావరి నదుల్లో నీటి పంపకంలో స్పష్టత లేకపోవడం, ప్రాజెక్టులపై అనుమతుల కలిగించకపోవడం, కేంద్ర ప్రభుత్వ జోక్యం స్పష్టంగా లేకపోవడం వల్ల సమస్య మరింత సంక్లిష్టమవుతోంది. తెలంగాణ ఏర్పాటైనప్పుడు రాష్ట్రానికి కృష్ణానదిలో తగిన వాటా లభించకపోవడం అన్యాయం అని భావించింది. ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్‌నగర్, నల్గొండ వంటి జిల్లాలు త్రాగునీటి కష్టాలు ఎదుర్కొనడం, సాగు నీటి అవసరాలు తీరకపోవడం విశేషంగా ప్రస్తావించబడింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ద్వారా జరిగిన నీటి కేటాయింపులు తెలంగాణ రాష్ట్రం ఆమోదించలేదు. ఆ తీర్పుపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలై ఉంది. కేంద్రం మాత్రం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం వ్యవహరించాలని అభిప్రాయపడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను విస్తరించడంతో, కృష్ణా బేసిన్ వెలుపల నీటిని తరలించే ప్రణాళికలు ప్రారంభమయ్యాయి. 2020లో రాయలసీమ ఎత్తిపోతల పథకంకి జీవో 203 ద్వారా రూ.24000 కోట్లు మంజూరు చేయడం తెలంగాణ తీవ్ర వ్యతిరేకతను కలిగించింది. ఇది కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అభిప్రాయానికి విరుద్ధంగా ఉన్నా, కేంద్రం చర్యలు తీసుకోలేకపోయింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, సీతారామ, దేవాదుల వంటి గోదావరి ప్రాజెక్టులను కేంద్రం కొత్త ప్రాజెక్టులుగా గుర్తించి, డిపిఆర్‌లు సమర్పించమని కోరడం రాష్ట్రాన్ని నిరాశకు గురిచేస్తోంది. అవి 2014 కు ముందే ప్రారంభమైన ప్రాజెక్టులని తెలంగాణవాదిస్తోంది. మరోవైపు, కేంద్రం ఈ ప్రాజెక్టులకు సాంకేతిక సలహాకమిటీ ఆమోదం లేకుండా ముందుకెళ్లవద్దని సూచిస్తోంది. గోదావరి నదిపై ఇప్పటికే బచావత్ అవార్డు, జిడబ్ల్యుడిటి, కెడబ్ల్యుడిటి1 వంటి జలపంపక అవార్డులు ఉన్నాయి. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడంవల్ల మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ వాటా పెంచాలని కోరే అవకాశం ఉంది. కాబట్టి, పరస్పర చర్చల ద్వారానే సమస్య పరిష్కరించుకోవాలని నిపుణుల అభిప్రాయం. ఇటీవలిజూలై 16న న్యూఢిల్లీలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో కీలక సమావేశం జరిగింది. కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం, టెలిమెట్రీ పరికరాల ఏర్పాటుకు ఆమోదం, వివాదాల పరిష్కారానికి సమగ్ర ఆలోచనలపై చర్చ లాంటి నిర్ణయాలు వెలువడ్డాయి. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకంపై రాజకీయ లాభనష్టాలకంటే ప్రజల శ్రేయస్సు ముఖ్యం. నదీజలాలు భవిష్యత్ తరాలకు ప్రాణాధారం. అందుకే పారదర్శకత, శాస్త్రీయత, సమాఖ్య స్ఫూర్తితో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొత్త కమిటీపై ప్రజలు ఆశగా చూస్తు న్నారు. ఇది శాశ్వత పరిష్కారానికి తొలి అడుగు కావాలని కోరుకుందాం. ●

# మానవతా విలువలు పెంచే విద్య కావాలి

సోరుపాక అనిల్ కుమార్

తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థుల స్థాయిలో, చదువుల ఒత్తిడికి తట్టుకోలేక ఎంతోమంది యువత జీవితం మీద ఆశ కోల్పోతున్నారు. ప్రతి సంవత్సరం పది, ఇరవైకాదు, వందల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఈ దారుణ వాస్తవం మన సమాజం, విద్యా వ్యవస్థ, తల్లిదండ్రుల బాధ్యతా భావాన్ని ప్రశ్నించే స్థితికివచ్చింది. చదువు అనే పవిత్రమైన పదం ఇప్పుడు విద్యార్థులకు భయపదకంగా మారింది. జీవితాన్ని వెలిగించాల్సిన విద్య, ఎందుకు చీకట్లో ముంచుతోంది? ఒక విద్యార్థి ఉదయం నాలుగు గంటలకే లేచి, రాత్రి పది గంటల వరకు ఒక మెషీన్లా చదివే విధంగా షెడ్యూల్ చేస్తే అతని వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, భావోద్వేగాల స్థానమే ఎక్కడ ఉంది? అతని ఆనందం, కలలు, విశ్రాంతి అన్నీ పాఠ్యపుస్తకాల మధ్య రేకుల్లా తుడిచిపెట్టినట్లు పోతున్నాయి. చదువు అనేది నేర్చుకోవడం కోసం, జీవన నైపుణ్యాల కోసం ఉండాలి. కానీ అది ఇప్పుడు గడియారాన్ని లెక్కపెట్టి బాధగా మారింది. ప్రత్యేకించి ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు వారి 100 రిజల్ట్ స్టేట్ టాపర్ మా కళాశాల నుంచే అనే ప్రకటనల కోసం విద్యార్థుల జీవితాన్ని సర్వస్వంగా వాడుకుంటున్నాయి. పబ్లిక్ ప్రాపర్టీ కంటే తక్కువ స్థాయిలో కూడా విద్యార్థులను గౌరవించకపోవడం, వారిని టార్గెట్ ర్యాంక్ల కోసం ఒత్తిడికి గురిచేయడం, మానవ సంబంధాలే లేకుండా ఒక పరీక్షల యంత్రంగా మలచడం ఇవన్నీ విద్య అనే మహత్తరమైన భావనను మట్టికరిపిస్తున్నాయి. నువ్వు ఈ టెస్టులో పాస్ కాకపోతే తల్లిదండ్రులకు ఫోన్ చేస్తాం, తక్కువ మార్కులు వస్తే వర్క్ సెక్షన్లో పెట్టేస్తాం, మరెక్కడైనా అడ్మిషన్ తీసుకోరు వంటి బెదిరింపులు ఇవే వారి భవిష్యత్తు నిర్మించాల్సిన గురువుల మాటలైతే, విద్యార్థులు దిక్కుతోచని స్థితిలోకి ఎందుకు వెళ్లరు? అంతేకాదు, తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశాలు పరిమితమయ్యాయి. విద్యార్థుల అనుభవాలు, భావోద్వేగాలు, అభిరుచులు అన్నీ అణగిపోతున్నాయి. సమస్య చెప్పుకునే వేదిక లేదు. నాలో ఏదో తేడా



ఉంది, నేను ఎందుకు ఇతరుల్లా చదవలేకపోతున్నాను? అనే స్వీయ సందేహాలు విద్యార్థులను మానసికంగా నశింపజేస్తున్నాయి. ఇవన్నీ కలిసినప్పుడు ఒక విద్యార్థికి అసలు బతకాల్సిన ఉత్సాహం మిగలదు. అది జీవితానికి శాపంగా మారుతుంది. మనం ఒక యుగాన్ని నిర్మించాలనుకుంటున్నాం కానీ చదువు పేరుతో మనం ఆ యువతని నాశనం చేస్తున్నాం. ఇది వ్యక్తిగతంగా ఒక్కరి బాధ కాదు, సమాజం మొత్తానికి ఒత్తిడిగల హెచ్చరిక. ఒక విద్యార్థి ఆత్మహత్య వెనక ఒక్క పరీక్ష ఫెయిలు కాదు, కళాశాల ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాలు, గురువుల విమర్శలు, మానసిక ఒంటరితనం అన్నీ కలిసివుంటాయి. నీవు సరిగా చదవడం లేదనిపిస్తోంది. మా గౌరవాన్ని నాశనం చేస్తున్నావు, నీ వల్ల నేను మిగిలిన తల్లిదండ్రుల ముందు తలవంచుకోవాలి. ఇవన్నీ ప్రేమగా చెప్పిన మాటలు కావచ్చు, కానీ ఒక్క పిల్లోడి మనసులో అవి ఏ పిరికితనాన్ని పెంచుతున్నాయో మనం ఊహించలేము. చదువు అనేది ఎప్పటికీ ఒత్తిడిగా ఉండకూడదు. విద్యార్థులు బలంగా, ఆనందంగా, స్వేచ్ఛగా ఎదగాలంటే చదువును మానవతా విలువలతో కలిపి పోషించాల్సిన అవసరం ఉంది. ప్రతి కళాశాలలో మానసిక కౌన్సిలింగ్ ఉండాలి. విద్యార్థి పరీక్షల్లో విఫలమయ్యాడంటే ఇంకోసారి ప్రయత్నించు అనే శబ్దం వినిపించాలి. అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలను లక్ష్యాల కోసం ఉపయోగించే టూల్స్‌లా కాకుండా, మనుషులుగా చూడాలి. మార్కుల కన్నా ముందు మనిషిత్వం, విజ్ఞానం కన్నా ముందు విశ్వాసం అవసరం. ఒక్క పరీక్షలో ఫెయిలైతే జీవితమంతా ఫెయిలైపోయినట్టు భావించే దశకు విద్యార్థిని తీసుకెళ్లొద్దు. మనమందరం కలిసి ఈ విద్యా వ్యవస్థను పునరాలోచించాలి. విద్యార్థి మానవ హక్కులను కాపాడాలి. మనోబలాన్ని, వ్యక్తిత్వాన్ని పెంచేలా విద్యను రూపుదిద్దాలి. చదువు అనేది ఒక వేదం అది చైతన్యానికి, అభివృద్ధికి మార్గం చూపాలి. కానీ అదే వేదం ఒక మృత్యు సమాచారంగా మారడం అత్యంత భయంకరమైనదిగా మారకూడదు. మనం విద్యార్థిని పుస్తకాల్లో కూర్చోపెట్టి పరీక్షల బలిగొంపులో నెట్టకూడదు. మనం ఒక జీవితాన్ని బ్రతికించాలి. ఒక్క పరీక్ష ఓటమి కాదు ఒక జీవితానికే తలవంచే సందర్భం కూడా కాదు. అందుకే, ఇప్పుడు ఓ మార్పు అవసరం. మరింత ఆలస్యం చేస్తే మరో విద్యార్థి కలలు చిత్తుగా మారతాయి. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది. ●

# అమెరికాను సంపన్న దేశంగా మారుస్తున్న భారతీయులు

మేకిరి దామోదర్

ఆధునిక టెక్నాలజీ ఫలితంగా ప్రపంచమే ఓ 'కుగ్రామంగా' మారింది. దీనితో ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో విశ్వవ్యాప్తంగా తెలుస్తోంది. మన భారతీయులు ప్రపంచంలోని అనేక దేశాల్లో స్థిరపడి రాజకీయ, సాంకేతిక, వ్యాపార రంగాల్లో ఆర్థికంగా కుబేరులుగా ఎదిగి ఆయా దేశాల్లో పాలకులై, ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. వారి ప్రగతి చూస్తూ మా వాళ్లని పొంగిపోతున్నారు. మనవారెక్కడున్నా జన్మభూమి రుణం తీర్చుకోవడం, మూలాలను విస్మరించకుండా మనవాళ్లను తరతరాలుగా పట్టిపీడిస్తున్న పేదరికం, ఉపాధి లేమి, నిరుద్యోగం తదితర సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి తోడ్పడాల్సిన బాధ్యతల గురించి తెలుసుకుందాం. అంతర్జాతీయ వ్యాపార దిగ్గజాలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తమ వినూత్న వ్యూహాలతో సంపదను పెంచుకున్నారు. ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల సంఖ్య2025 లో 3028కి పెరగడం ఇందుకు నిదర్శనం. వీరి మొత్తం సంపద విలువ 16.1లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంది. 2025 జూలైకు సంబంధించి ఫోర్బ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం..ఎలాన్ మస్క్ ప్రపంచ అగ్రగామి కుబేరుడుగా కొనసాగుతున్నారు. 2024 మేలో 400 బి. డాలర్ల మైలురాయిని అధిగమించిన తొలి కుబేరుడుగా నిలిచి మస్క్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ప్రపంచ అగ్రగామి 10 మంది కుబేరుల సంపద విలువ జూన్ 1 నాటికి 100 బిలియన్ డాలర్లకు అధికమై 2లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ఇది ఇలా ఉంటే ప్రపంచ కుబేరుల జాబితాలో దశాబ్దాలుగా అగ్రస్థానంలో కొనసాగిన మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఇప్పుడు టాప్ 10 జాబితాలో స్థానం కోల్పోయారు. ఆయన చేసిన భారీ దానధర్మాల కారణంగా ప్రపంచ సంపద గణనలో జరిగిన మార్పులతో ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రపంచ కుబేరుల జాబితాలో ఐదో స్థానంలో ఉన్న ఆయన ఏకంగా 12వ స్థానానికి పడిపోయారు. దాదాపు 116 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ కుబేరుల్లో 15వ స్థానంలో ముఖేష్ అంబానీ ఉన్నారు. వంద బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8.85 లక్షల కోట్లు) క్లబ్‌లో ఉన్న ఏకైక ఆసియావాసి ఈయనే. అమెరికాలోని సంపన్న భారతీయులు 43 దేశాలకు చెందిన 125 మంది బిలినీయర్లలో మన వాళ్లే 12 మంది. అగ్రస్థానంలో జయ చౌధ్రీ, తొలిసారిగా సుందర్ పిచాయ్, సత్య నాదెళ్లకు చోటు దక్కింది. అమెరికాను ప్రవాస భారతీయులు మరింత సంపన్న దేశంగా మారుస్తున్నారు. ఫోర్బ్స్ జాబితా ఈ విషయాన్ని ధ్రువీకరిస్తోంది. మొత్తం 43 దేశాలకు చెందిన 125 మంది ప్రవాస బిలియనీర్లు అమెరికాలో ఉన్నట్టు ఫోర్బ్స్ గుర్తించింది. వీరిలో 12 మంది భారతీయులే ఉన్నారు. ఈ సంఖ్య పరంగా ఇజ్రాయిల్‌ను మన దేశం అధిగమించింది. ఈ జాబితాలోని 10దేశాల ప్రవాస బిలియనీర్లలో మూడవ వంతు మంది భారత్‌కు చెందిన వారున్నారు. ఇజ్రాయిల్, తైవాన్, కెనడా, చైనా మరో 5 దేశాలకు చెందినవారు ఉన్నారు. గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సీఈవో సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యా



నాదెళ్ల, నికేశ్ అరోరా తొలిసారిగా ఈ జాబితాలో చేరారు. అగ్రస్థానంలో 17.9 బి. డాలర్ల సంపదతో జయ్ చౌధ్రీ (65) అగ్రస్థానంలో ఉన్నారు. 1980 ప్రాంతంలో యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటిలో చేరడం కోసం తొలిసారిగా విమానం ఎక్కిన ఈయన 2008లో స్కాలర్ అనే సైబర్ సెక్యూరిటీ సంస్థను ఏర్పాటు చేశారు. 2018లో నాస్ డాక్‌లో లిస్ట్ అయిన ఈ కంపెనీలో ఆయనకు, ఆయన కుటుంబానికి 40 శాతం వాటా ఉంది. హిమాలయాల్లోని చిన్న గ్రామం ఈయన స్వస్థలం. 8వ తరగతి వరకు ఆ ఊరికి విద్యుత్, పదవ తరగతి వరకు సురక్షిత నీటిసరఫరాలేదు. అటువంటి ప్రాంతం నుంచి వచ్చి అమెరికాలో చదువుకుని, ఉద్యోగంలో చేరిన ఆయన.. తర్వాత తన భార్యతో కలిసి సెక్యూర్ ఐటి అనే అంకురాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత బిలియనీర్ గా మారగలిగారు. ఈ జులై నాటికి 1బిలియన్ డాలర్ల (రూ.8550 కోట్ల) కంటే అధిక సంపద ఉన్నవారితో ఈ జాబితాను ఫోర్బ్స్ ప్రకటించింది. ఇది ఇలా ఉంటే భారత దేశంలో గత ఏడాది 2024 పై యూబీఎస్ నివేదిక మేరకు 39 వేల మంది కొత్త మిలియనీర్లు అవతరించారు. అంత క్రితం ఏడాదితో పోలిస్తే వీరి సంఖ్య 4.4శాతం వృద్ధి చెందడంతో ప్రపంచవ్యాప్తంగా మిలియనీర్ల సంఖ్య వృద్ధి విషయంలో భారత్ నాలుగో స్థానంలో ఉందని, యుబీఎస్ గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ వెల్లడించింది. తొలి మూడు స్థానాల్లో తుర్కియే, యూఏఈ, రష్యా ఉన్నాయి. మొత్తం 9,17,000మంది మిలియనీర్ల (కనీసం 10లక్షల డాలర్లు రూ. 8.5 కోట్ల సంపద ఉన్నవారు)లో బ్రెజిల్, రష్యా, దక్షిణాఫ్రికా కంటే మెరుగ్గా భారత్ ఉంది. అయితే చైనా 63లక్షల మంది మిలియనీర్లతో అగ్రస్థానంలో ఉంది. మొత్తం 56 దేశాల నుంచి సమీకరించిన సమాచారం ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక ప్రకారం అమెరికా, మెయిన్ ల్యాండ్, చైనా చేతిలోనే సగానికి పైగా వ్యక్తిగత సంపద ఉంది. ప్రపంచ సంపదలో భారత్ వాటా 3.4శాతమే. ఆదాయ వృద్ధి తక్కువ, గత ఐదేళ్లుగా సగటు ఆదాయం వృద్ధి విషయంలో అట్టడుగు స్థానాల్లో ఉన్న ఆరు దేశాల్లో భారత్ కూడా ఒకటి. వచ్చే 25 ఏళ్లలో సంపద గరిష్టంగా బదలీ అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటిగా మారుతుంది. ఈ దేశంలో ఉన్న యువ జనాభా కారణంగా ఒక తరం నుంచి మరో తరానికి సంపద బదలీ అవుతుంది. మన దేశ వ్యక్తిగత సంపదలో అగ్రగాములు అంబానీ వారసులే. దేశంలో వ్యక్తిగత సంపద విలువ రూ.1,000కోట్లకు మించిన వాణిజ్యవేత్తలతో 360 వెల్త్ వన్ సంస్థ రూపొందించిన జాబితాలో అగ్రస్థానంలో ముఖేష్ అంబానీ వారసులు నిలిచారు. తొలితరం పారిశ్రామికవేత్తలతో పాటు వారసత్వంగా వచ్చిన వ్యాపార సామ్రాజ్యాలను మరింతగా విస్తృతం చేసిన వారు ఈ జాబితాలో చోటు చేసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంపన్నులుగా మన భారతీయులు(తెలుగు)వారు కొనసాగుతున్నారు. వీరి మూలాలైన తాత, ముత్తాతలు, వీరికి ఆ స్థాయిని కల్పించిన జన్మభూమి భారత దేశానికి తమ వంతు బాధ్యతతో సేవలు అందించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈదేశంలో పేదరికం, అసమానతలు ఉపాధి లేమి, నిరుద్యోగం లాంటి సామాజిక రుగ్మతలను రూపుమాపాల్సిన అవసరం ఉంది. వారి సేవలను స్వాగతించుకుంటూ భారత ప్రభుత్వం తోడ్పాటుతో పరిశ్రమలు పెట్టడానికి సౌకర్యం కల్పించి సద్వినియోగపరుచుకోవాల్సినబాధ్యత కూడా మెండుగా ఉంది. దాతృత్వంతో మన దేశంలోనిపేదరికాన్ని రూపుమాపి సోదర భారతీయుల కళ్ళల్లో ఆనందం తోపాటు దేశప్రతిష్టను పెంచడంలో ఉన్న సంతృప్తి వెలకట్టలేనిది. ప్రవాస భారతీయకుబేరులు జన్మభూమి రుణం తీర్చుకోవడంలో ఇదే శ్రేష్ఠమైన కార్యంగా భావించాలి. ●

# ఆధిపత్యం కోసమే అమెరికా సుంకాలు

## బ్రిక్స్‌దేశాలు మాకు అండగా ఉన్నాయి: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్



**మాస్కో, ఆగస్టు 5:** గ్లోబల్ సౌత్ దేశాలపై ఆధిపత్యాన్ని చెలాయించేందుకు అమెరికా ఆధునిక వలసవాద విధానాన్ని అనుసరిస్తోందని రష్యా మండిపడింది. సుంకాలు, ఆంక్షలు చరిత్ర సహజ గమనాన్ని మార్చలేవని పేర్కొంది. అంతర్జాతీయ వేదికపై స్వతంత్ర మార్గాన్ని ఎంచుకునే దేశాలపై అమెరికా రాజకీయ ప్రేరేపితమైన ఆర్థిక ఒత్తిడికి గురిచేస్తోందని విమర్శించింది. అభివృద్ధి చెందుతున్న, ఆర్థికంగా వెనుకబడిన (గ్లోబల్ సౌత్) దేశాలతో సహకారాన్ని పెంపొందించుకోవడానికి, నిజమైన బహుళపక్షవాదం, సమానత్వంతో కూడిన ప్రపంచ వ్యవస్థ సాకారానికి కృషి చేసేందుకు తమ దేశం సిద్ధంగా ఉందని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డజన్ల కొద్దీ దేశాలపై సుంకాలను విధించిన కొన్ని రోజుల తర్వాత మాస్కో నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ఆయా దేశాలపై ఆంక్షలు విధించడం దురదృష్టకరం. అంతర్జాతీయ వేదికపై తన ఆధిపత్యం క్షీణించడాన్ని అమెరికా అంగీకరించలేకపోతోంది. ఈ నేపథ్యంలో తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఆధునిక వలసవాదాన్ని అనుసరిస్తోంది. తనను అనుసరించేందుకు నిరాకరిస్తున్న, స్వతంత్ర మార్గాన్ని ఎంచుకునే దేశాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు చేస్తోంది. గ్లోబల్ సౌత్ దేశాల సార్వభౌమాధికారంపై ప్రత్యక్ష ఆక్రమణ, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నం చేస్తోందని రష్యా రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా తెలిపారు. ఏ సుంకాల యుద్ధాలు, ఆంక్షలు చరిత్ర సహజ గమనాన్ని ఆపలేవని తాము దృఢంగా విశ్వసిస్తున్నామని మరియా తెలిపారు. తమకు పెద్ద సంఖ్యలో భాగస్వాములు, సారూప్యత కలిగిన మిత్ర దేశాలు, గ్లోబల్ సౌత్ దేశాలు, అన్నింటికంటే ముఖ్యంగా బ్రిక్స్ దేశాలు మద్దతు ఇస్తున్నాయని పేర్కొన్నారు. చట్టవిరుద్ధమైన ఏకపక్ష ఆంక్షలను ప్రతిఘటించడానికి మాస్కో సిద్ధంగా ఉందని అన్నారు. పాశ్చాత్య దేశాలు ఒకప్పుడు ప్రోత్సహించిన స్వేచ్ఛా వాణిజ్య రంగంలో ప్రస్తుతం నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ ప్రేరేపిత రక్షణావాదం, సుంకాల అవరోధాలు ఏర్పడుతున్నా యని స్పష్టం చేశారు. కాగా, భారత్‌పై సోమవారం మరోసారి అక్కసు వెళ్లగక్కారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. గత వారం ప్రకటించిన 25 శాతం సుంకాల వడ్డింపుతో తాను ఆగబోవడం లేదని, మున్ముందు వీటిని ఇంకా పెంచబోతున్నట్లు హెచ్చరించారు. రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తూ విపణిలో భారీ లాభాలకు విక్రయిస్తున్న భారత్‌పై గణనీయ స్థాయిలోనే సుంకాలు పెంచబోతున్నట్లు బెదిరించారు. రష్యాతో యుద్ధంలో ఎంత మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోయినా భారత్ పట్టించుకోవడం లేదని, అందుకే ఆ దేశంపై గణనీయంగా సుంకాలు పెంచుతానని స్పష్టం చేశారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలపై భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా, ఈయూ దేశాల అభ్యంతరాలను భారత్ గట్టిగా తిప్పికొట్టింది. యూఎస్, ఈయూ తమను లక్ష్యంగా చేసుకోవడంపై విరుచుకుపడింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి చమురు దిగుమతులను యూఎస్ ప్రోత్సహించిందని ఎద్దేవా చేసింది. ఉక్రెయిన్ ఘర్షణ అనంతరం అంతర్జాతీయ విపణిలో తలెత్తిన పరిస్థితుల వల్లే దేశీయ ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. దేశ ప్రయోజనాల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. తమను విమర్శించే దేశాలు రష్యాతో వాణిజ్యంలో అవసరం లేకపోయినప్పటికీ, మాస్కోతో వాణిజ్యంలో మునిగిపోతున్నాయని భారత విదేశాంగ మంత్రిత్వ విమర్శించింది.



## జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సీనియర్ నేత, జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ (79) కన్నుమూశారు. దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసి ఆయన దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచారు. సుదీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. 1960వ దశకంలో మీరట్‌లో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సత్యపాల్ మాలిక్, ఐదు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలోనే గడిపారు. ఉత్తరప్రదేశ్ శాసనసభ్యుడిగా, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, పర్యాటక శాఖ సహాయ మంత్రిగా పలు ఉన్నత పదవులను ఆయన అలంకరించారు. కాంగ్రెస్, జనతాదళ్, బీజేపీ వంటి పలు పార్టీలలో పనిచేసిన అనుభవం ఆయన సొంతం. ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైన, చరిత్రాత్మకమైన ఘట్టం జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసిన కాలం. 2018 నుంచి 2019 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. ఆయన హయాంలోనే కేంద్ర ప్రభుత్వం కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. కశ్మీర్‌కు గవర్నర్‌గా వ్యవహరించిన సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌తో పాటు బీహార్, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు కూడా సత్యపాల్ మాలిక్ గవర్నర్‌గా సేవలందించారు. గవర్నర్ పదవిలో ఉన్నప్పటికీ, ప్రజా సమస్యలపై, ముఖ్యంగా రైతుల హక్కుల కోసం ఆయన తరచూ గళం విప్పేవారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను బహిరంగంగా విమర్శించి సంచలనం సృష్టించారు. తన చివరి రోజుల్లో క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, సామాజిక న్యాయం, బడుగు వర్గాల సంక్షేమంపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ మార్గనిర్దేశం చేశారు.

## లాస్‌ఏంజెల్స్‌లో మళ్లీ కాల్పులు: ఇద్దరు మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు



**లాస్ ఏంజెల్స్, ఆగస్టు 5:** అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. లాస్ ఏంజెలెస్ నగరంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఓ పార్టీలో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. లాస్ ఏంజెలెస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ (ఎల్‌ఏపీడీ) తెలిపిన వివరాల ప్రకారం, డౌన్‌టౌన్ లాస్ ఏంజెలెస్‌లోని 14వ ప్లేస్, పలోమా స్ట్రీట్ సమీపంలోని ఓ గిడ్డంగిలో ఈ ఘటన చోటుచేసుకుంది. వారాంతంలో జరిగిన హార్డ్ సమ్మర్ మ్యూజిక్ ఫెస్టివల్ అనంతరం ఈ ఆఫ్టర్ పార్టీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున 1 గంట సమయంలో పార్టీలో కాల్పులు జరిగినట్టు సమాచారం అందడంతో పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆసక్తికరంగా, కాల్పులు జరగడానికి కొన్ని గంటల ముందే, అంటే ఆదివారంరాత్రి 11 గంటల సమయంలోనే పోలీసులు ఈ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. అనుమతి లేకుండా 50 మందికి పైగా పార్టీ చేసుకుంటున్నారని గమనించి, ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ సమయంలో తుపాకీ కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, పార్టీని ఖాళీ చేయించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే, వారు వెళ్లిన కొద్ది గంటలకే అదే ప్రదేశంలో ఈ దారుణం జరిగింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తుపాకీ గాయాలతో పడి ఉన్న ఎనిమిది మందిని గుర్తించారు. వారిలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, 52 ఏళ్ల మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. బాధితుల వయసు 26 నుంచి 62 ఏళ్ల మధ్య ఉంటుందని చెప్పారు. ఈ దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని, నిందితుల గురించి ఎటువంటి సమాచారం లేదని లాస్ ఏంజెలెస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది.

## దశాబ్దాలపాటు పాకిస్థాన్‌కు ఆయుధ సరఫరాచేసిన అమెరికా

### పాతకాలం నాటి క్లిప్పింగ్‌తో ఎండగట్టిన ఈస్టర్న్ కమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** అమెరికాతో భారత్ వాణిజ్య సంబంధాల విషయంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో, భారత సైన్యం పరోక్షంగా చురకలంటించింది. ఉగ్రవాదులకు స్వర్గధామమైన పాకిస్థాన్‌కు అమెరికా దశాబ్దాల పాటు ఎలా ఆయుధాలు సరఫరా చేసిందో గుర్తుచేస్తూ ఒక పాత వార్తాపత్రిక కథనాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పోస్ట్ ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత సైన్యంలోని ఈస్టర్న్ కమాండ్, మంగళవారం "ఆ రోజు... ఈ రోజు 1971 ఆగస్టు 5" అనే శీర్షికతో 1971 నాటి ఒక ఆంగ్ల పత్రిక క్లిప్పింగ్‌ను షేర్ చేసింది. 1954 నుంచి పాకిస్థాన్‌కు 2 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఆయుధాలు అనే శీర్షికతో ఉన్న ఆ కథనం, బంగ్లాదేశ్ విమోచన యుద్ధం జరిగిన 1971 వరకు పాకిస్థాన్‌కు అమెరికా ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఎలా కొనసాగిందో వివరిస్తోంది. భారత్ రష్యా నుంచి రాయితీ ధరకు చమురు కొనుగోలు చేయడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కారణంగా భారత్‌పై భారీగా సుంకాలు విధిస్తామని, జరిమానా వేస్తామని హెచ్చరించారు. రష్యా యుద్ధ యంత్రం వల్ల ఉక్రెయిన్‌లో ఎంతమంది చనిపోతున్నా భారత్ పట్టించుకోవడం లేదు. అందుకే భారత్ అమెరికాకు చెల్లించే సుంకాలను నేను గణనీయంగా పెంచుతానని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. గట్టిగా బదులిచ్చిన భారత్ ట్రంప్ వ్యాఖ్యలపై భారత విదేశాంగశాఖ తీవ్రంగా స్పందించింది. అమెరికా ఆరోపణలు అన్యాయమైనవి, అహేతుకమైనవని తిప్పికొట్టింది. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైనప్పుడు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునేలా అమెరికాయే చురుకుగా ప్రోత్సహించిందని గుర్తుచేసింది. అంతేకాకుండా, అమెరికా, ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల రెండు నాల్కల ధోరణిని భారత్ ఎండగట్టింది. అమెరికా ఇప్పటికీ తన అణువిద్యుత్ కేంద్రాల కోసం రష్యా నుంచి యురేనియం హెక్సాఫ్లోరైడ్‌ను దిగుమతి చేసుకుంటోందని, కానీ భారత్‌ను విమర్శించడం సరికాదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, భారత సైన్యం అమెరికా పాకిస్థాన్ పాత బంధాన్ని గుర్తుచేయడం దౌత్యవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## అమెరికా నిర్ణయం.. ఐరోపాకు ప్రాణసంకటం

### అణుఒప్పందం నుంచి వైదొలగిన రష్యా

**మాస్కో, ఆగస్టు 5:** రష్యాను బెదరించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న ఓ తొందరపాటు నిర్ణయం ఐరోపా దేశాలకు ప్రాణ సంకటంగా మారనుంది. మధ్యశ్రేణి క్షిపణులను మోహరించకుండా మాస్కో-వాషింగ్టన్‌ల మధ్య ఉన్న ఐఎన్ఎఫ్ (ఇంటర్మీడియట్ రేంజి న్యూక్లియర్ ట్రీటీ) ఒప్పందాన్ని ఇక ఏమాత్రం అనుసరించబోమని రష్యా ప్రకటించింది. పశ్చిమదేశాలు తమ జాతీయ భద్రతకు నేరుగా ముప్పును సృష్టించాయని ఆరోపించింది. ఈ క్రమంలో ఒప్పందాన్ని అనుసరించే పరిస్థితులు లేవని తేల్చిచెప్పింది. ఈ మేరకు రష్యా విదే శాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. తాము కొన్ని రకాల క్షిపణులను మోహరిం చకుండా విధించుకున్న ఆంక్షలను ఇక పాటించబోమంది. అమెరికా దళాలు ఫిలిప్పీన్స్‌లో టైఫూన్ క్షిపణి లాంచర్లను మోహరించడం, ఆస్ట్రేలియా సమీపంలోని టలిస్మాన్ సాబ్రె డ్రిల్స్‌లో క్షిపణులను పరీక్షించడం దీనికి ప్రధాన కారణంగా వెల్లడించింది. మరోవైపు ట్రంప్ చర్యలు కూడా దీనికి ఆజ్యం పోశాయి.



ఇటీవలే రష్యా మాజీ అధ్యక్షుడు మెద్వదేవ్ ప్రకటనకు స్పందనగా రెండు ఒహైయో శ్రేణి అణుజలాంతర్గాములను మోహరించేలా ఆదేశాలు జారీ చేశారు.

**అసలేమిటి ఈ ఐఎన్ఎఫ్ ఒప్పందం..?**


1987లో అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్, రష్యా అధినేత మిఖాయిల్ గోర్బచేవ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇంటర్మీడియట్ రేంజి న్యూక్లియర్ ఫోర్స్ ట్రీటీగా దీనిని వ్యవహరిస్తారు. దీనిప్రకారం భూ ఉపరితలంపై నుంచి ప్రయోగించే మధ్యశ్రేణి రేంజి క్షిపణుల మోహరింపును నిషేధించారు. 500 కిలోమీటర్ల నుంచి 5,500 కిలోమీటర్ల మధ్యలోవి ఈ ఒప్పంద పరిధిలోకి వస్తాయి. అప్పట్లో ఐఎన్ఎఫ్ ట్రీటీ కారణంగా సోవియట్ అమెరికాలకు చెందిన దాదాపు 2,692 క్షిపణులను ధ్వంసం చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనిని ప్రచ్ఛన్న యుద్ధాన్ని మలుపుతిప్పిన సంధిగా భావిస్తారు. వాస్తవానికి ఈ ఇంటర్మీడియట్ రేంజి క్షిపణుల మోహరింపుతో అమెరికా మిత్రులైన ఐరోపా దేశాలకే ప్రధాన ముప్పు. 2019లో ట్రంప్ ఈ ఒప్పందం నుంచి అమెరికాను బయటకు లాగేశారు. రష్యా సుదీర్ఘకాలంగా దీనిని ఉల్లంఘిస్తోందని ఆయన నాడు ఆరోపించారు. 9ఎం729 లేదా ఎస్ఎస్‌సి-8 క్షిపణులను మోహరించిందని పేర్కొన్నారు. దీనిని నాడు మాస్కో తిరస్కరిం చింది. ఇప్పుడు ట్రంప్ అణు జలాంతర్గాముల మోహరింపు ఆదేశాలు వెలువడిన మూడు రోజులకు రష్యా కూడా ఈ ఒప్పం దం నుంచి బయటకు వచ్చేస్తామని ప్రకటిం చింది.



## రష్యా తరఫు యుద్ధంలో పాక్, చైనా కిరాయి సైనికులు!

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**కీవ్, ఆగస్టు 5:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఉక్రెయిన్ కీలక ఆరోపణలు చేసింది. తమ దళాలు మాస్కో సైనికులతోపాటు పాకిస్థాన్, చైనాకు చెందిన కిరాయి సైనికులతో కూడా పోరాడాల్సి వస్తుందని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలను పాక్ ఖండించింది. వోవ్‌చాన్స్క్ ప్రాంతంలోని సైనిక దళాలతో భేటీ అయినట్లు జెలెన్‌స్కీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఫ్రంట్‌లైన్‌లోని కమాండర్ల గురించి, ఆ ప్రాంతంలోని రక్షణ వ్యవస్థల గురించి వారితో మాట్లాడినట్లు తెలిపారు. డ్రోన్ సరఫరాలు పెంచడం, దళాల నియామకం, బ్రిగేడ్‌లకు ప్రత్యక్ష నిధులపై కూడా చర్చించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా చైనా, తజకిస్థాన్, పాకిస్థాన్‌తో సహా ఆఫ్రికన్ దేశాల నుంచి వస్తున్న కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు తమ దళాలు గుర్తించాయన్నారు. దీనికి తమ ప్రతిస్పందన గట్టిగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేస్తున్న దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## ఎవరు నిజమైన భారతీయులో నిర్ణయించేది జడ్జిలు కాదు..!

### పార్లమెంటు ఆవరణలో ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఎవరు నిజమైన భారతీయుడో, ఎవరు కాదో న్యాయమూర్తులు నిర్ణయించరని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా స్పష్టం చేశారు. తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై సుప్రీంకోర్టు ఇటీవల చేసిన కొన్నివ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మంగళవారం ఈ విధంగా స్పందించారు. పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి గౌరవం ఉందని, అయితే పౌరుల దేశభక్తిని నిర్ధారించడం వారి పని కాదని ఆమె అన్నారు. భారత సాయుధ బలగాల గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చిన కొద్దిసేపటికే ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి ప్రాథమిక బాధ్యత. మా సోదరుడు రాహుల్ గాంధీ సైన్యానికి వ్యతిరేకంగా ఎన్నడూ మాట్లాడరు. ఆయనకు మన సైన్యం పట్ల అపారమైన గౌరవం, అభిమానం ఉన్నాయని వివరించారు. ప్రతిపక్ష నాయకుల దేశభక్తిని, పౌరసత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను ప్రియాంక గాంధీ తీవ్రంగా ఖండించారు.

గతంలో 2019లో రాహుల్ గాంధీ పౌరసత్వంపై ప్రశ్నలు తలెత్తినప్పుడు కూడా ఆమె ఇదేవిధంగా గట్టిగా బదులిచ్చారు. రాహుల్ గాంధీ భారతీయుడని దేశం మొత్తానికీ తెలుసు. ఆయన ఇక్కడే పుట్టారు, అందరి కళ్ల ముందే పెరిగారు. ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు, ఇటువంటి అర్థంలేని ఆరోపణలు ఎందుకని ఆమె గతంలో వ్యాఖ్యానించారు.

## పంద్రాగస్టు వేడుకలకు భద్రత డొల్ల

### డమ్మీబాంబు గుర్తింపులో వైఫల్యం, ఏడుగురు కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దేశ రాజధాని సిద్ధమవుతున్న వేళ, ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోటలో తీవ్ర భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. భద్రతా సిబ్బంది అప్రమత్తతను పరీక్షించేందుకు నిర్వహించిన ఒక మాక్ డ్రిల్‌లో భాగంగా పెట్టిన డమ్మీ బాంబును గుర్తించడంలో పోలీసులు విఫలమయ్యారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏడుగురు సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఆగస్టు 15 వేడుకల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం స్పెషల్ సెల్ బృందం ఎర్రకోట వద్ద భద్రతను పరీక్షించేందుకు ఒక మాక్ డ్రిల్ నిర్వహించింది. సాధారణ పౌరుల వలె దుస్తులు ధరించిన స్పెషల్ సెల్ సిబ్బంది, ఎవరి కంటా పడకుండా ఒక డమ్మీ పేలుడు పదార్థాన్ని కోట ప్రాంగణంలోకి తీసుకెళ్లి రహస్యంగా ఉంచారు. అయితే, ప్రధాన ద్వారం వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది దీనిని పసిగట్టలేకపోయారు. ఈ విషయం బయటపడటంతో ఉన్నతాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని సిబ్బంది నిర్లక్ష్యంగా భావించి, బాధ్యులైన ఏడుగురు కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లపై తక్షణమే చర్యలు తీసుకున్నారు. కొందరిని సస్పెండ్ చేయగా, మరికొందరిని మందలించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. డమ్మీ బాంబును తీసుకెళ్లిన బృందం ప్రధాన ద్వారం వద్ద భద్రతా తనిఖీలను దాటుకుని లోపలికి వెళ్లింది. సిబ్బంది దీనిని గుర్తించకపోవడం వారి అప్రమత్తతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఓ సీనియర్ పోలీస్ అధికారి వ్యాఖ్యానించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు ఎర్రకోట వద్ద భద్రతను పూర్తిస్థాయిలో సమీక్షించి, కట్టుదిట్టం చేస్తున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీతో పనిచేసే 700 ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాను పటిష్ఠం చేయనున్నారు.

## కాలిఫోర్నియాలో కార్చిచ్చు.. 65వేల ఎకరాల్లో చెలరేగిన మంటలు



**వాషింగ్టన్, ఆగస్టు 5:** అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో భారీ కార్చిచ్చు సంభవించింది. గత శుక్రవారం మొదలైన ఈ కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. ఈ క్రమంలో గాలినాణ్యత క్షీణిస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 'గిఫోర్డ్'గా పేర్కొనే ఈ కార్చి చ్చు ప్రస్తుతం 65వేల ఎకరాలకుపైగా విస్తరించింది. లాస్ ఏంజెలెస్, వెంచురా, కార్న్‌వంటి దక్షిణ కాలిఫోర్నియా కౌంటీల్లోని నివాసతులతో పాటు పొరుగునున్న లాస్‌వెగాస్‌లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. సోమవారం నాటికి 3శాతం మాత్రమే మంటలను అదుపు లోకి తీసుకురాగలిగామని అధికారులు తెలిపారు.

## హోంమంత్రిగా అమిత్‌షా రికార్డు



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘన తను సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీ కేంద్ర హోంమంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపి గాలింపును తీవ్రస్థాయిలో కొనసాగించే చర్యలుచేపట్టారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు, ఎగువసభలో తీర్మానానికి ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమో దించింది. ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టారు. 2025 ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమో దించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీ నామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356కింద అమలులోకివచ్చే ఈ నిర్ణయం ప్రకా రంరాష్ట్రపతి ఇప్పుడు గవర్నర్ ద్వారా మణిపూర్ రాష్ట్ర పరిపాలనా విధులను నేరుగా నియంత్రిస్తారని అర్థం.

కేంద్ర హోంమంత్రిత్వ శాఖజారీ చేసిన భారతగెజిట్‌లో ప్రచురించబడిన ఈప్రక టన, మణిపూర్ శాసనసభఅధికారాలను పార్ల మెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపివేస్తుందని పేర్కొంది.

pfrda | nps national pension system #Zaruri Hai

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ

నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో చేరుటకు ఆమోదిత పదవీ విరమణ నిధుల సభ్యులకు సమాచారం

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (PFRDA) అనునది జాతీయ పెన్షన్ సిస్టమ్ (NPS) తో కలుపుకుని సదరు చట్టం క్రింద క్రమబద్ధీకరించబడినట్టి పెన్షన్ పథకాల ద్వారా వృద్ధాప్య ఆదాయ భద్రతను పెంపొందించు నిమిత్తం PFRDA చట్టం 2013 క్రింద స్థాపించబడిన చట్టబద్ధమైన సంస్థ.

NPS అనునది కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌గా నిర్వచించబడినది మరియు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర స్వయంప్రతిపత్తి సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర స్వయంప్రతిపత్తి సంస్థల ఉద్యోగుల కొరకు ప్రాథమికంగా 2004లో ప్రారంభించబడినది. ఈ పథకం తదుపరి కార్పొరేట్స్ ఉద్యోగులకు మరియు స్వచ్ఛంద ప్రాతిపదికన భారత పౌరులకు పొడిగించబడినది.

ఆదాయపన్ను చట్టం, 1961 లోని నిబంధనలు NPS క్రింద వివిధ పన్ను ప్రయోజనాలు కల్పిస్తున్నాయి. పదవీ విరమణలో సదరు గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ (GST) మినహాయింపుగా, వార్షిక సర్వీస్ ప్రొవైడర్స్ నుండి వార్షిక కొనుగోలుకు మిగిలిన మొత్తం ఉపయోగపడువిధంగా పన్ను రహిత ఏక మొత్తంగా కూడబెట్టిన పెన్షన్ వెల్త్‌లో 60% వరకు తీసుకొనుటకు ఇది అనుమతినిస్తుంది. వ్యయప్రయాసలు, రాబడులను దృష్టిలో ఉంచుకుని వివిధ రంగాల కొరకు ఆమోదిత పెట్టుబడి మార్గదర్శకాల ప్రకారం వివిధ అసెట్ క్లాసెస్‌లో నమోదిత పెన్షన్ ఫండ్స్ ద్వారా కార్పస్ పెట్టుబడుల ద్వారా సంవత్సరాలుగా NPS చందాదారులకు అత్యధిక రాబడులను స్థిరంగా కల్పిస్తోంది.

NPS క్రింద అన్ని కార్యకలాపాలు PFRDA చట్టం, 2013 మరియు అథారిటీ తెలిపిన నిబంధనల ప్రకారం నియంత్రించబడతాయి. తదుపరి, NPS క్రింద కార్యకలాపాలు పూర్తిగా డిజిటల్‌గా ఉంటాయి మరియు మొబైల్ యాప్‌లు లేదా చందాదారులు లాగిన్ ఉపయోగించి రోజువారీగా చందాదారులకు అందుబాటులో ఉన్న ఇండివిద్యువల్ పెన్షన్ కార్పస్‌పై నవీకరించబడిన సమాచారంతో పారదర్శకంగా నిర్వహించబడతాయి. 75 సంవత్సరాల వయస్సు వరకు ఉద్యోగాలు, స్థానాలు మరియు ఉద్యోగ స్థితి అంతటా బహుళ పెన్షన్ ఫండ్, ఆస్తి కేటాయింపు మరియు పోర్టబిలిటీ నుండి ఎంచుకోవడానికి చందాదారులకు సౌలభ్యం కూడా ఉన్నది.

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, ఆదాయపు పన్ను చట్టం, 1961 క్రింద నమోదు చేసుకున్న వివిధ ఆమోదించబడిన పదవి విరమణ నిధుల సభ్యులు NPS క్రింద ప్రయోజనాలు మరియు రాబడిని పొందవచ్చును. దీని కోసం వారు NPS కు మైగ్రేషన్ ఎనేబుల్ చేసుకొనుటకు వారి సంబంధిత ఆమోదించబడిన పదవీ విరమణ ట్రస్ట్/యజమానిని సంప్రదించవచ్చును. ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని నిబంధనల ప్రకారం, ఆమోదించబడిన పదవీ విరమణ నిధుల నుండి NPS కు నిధులను ఒకేసారి బదిలీ చేస్తే పన్ను నుండి మినహాయింపు లభిస్తుంది. హామీగల పెన్షన్ పొందే సమాజ నిర్మాణ విధులు సాకారం చేసుకొనుటకు అథారిటీ ఆమోదించబడిన పదవీ విరమణ నిధులకు అవసరమైన మద్దతు మరియు మార్గదర్శకత్వాన్ని అందించవలెను, తద్వారా దాని సభ్యులు NPS లోకి మైగ్రేట్ కావడానికి వీలు కలుగుతుంది.

ఆమోదించబడిన పదవీ విరమణ నిధులు లేదా దాని వ్యక్తిగత సభ్యులు, సందర్భాన్ని బట్టి, అథారిటీ వెబ్‌సైట్ (www.pfrda.org.in)లో "సూపర్ యాన్యుయేషన్ ఫండ్స్" ట్యాబ్ క్రింద పేర్కొన్న సవివర విధానానికి అనుగుణంగా లేదా దిగువ అందించిన QR కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా NPS లోకి బదిలీని చేపట్టవచ్చు. తదుపరి, దీనికి సంబంధించిన ఏదైనా విచారణలకు saf-information@pfrda.org.in కు లేదా అథారిటీ కార్యాలయానికి పంపవచ్చును.

చీఫ్ జనరల్ మేనేజర్
పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్
డెవలప్‌మెంట్ అథారిటీ తరఫున

# దిగ్విజయంగా 2025 హజ్ యాత్ర పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు - రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** హజ్ యాత్ర కోసం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునఃకేటాయింపు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ముస్లిం సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు. వెలగపూడి సచివాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా,. సభ్యులు కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఆ విజ్ఞాపన పత్రంలో తెలియజేసిన అంశాలు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం విడుదల చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. దానికి సంబంధించిన మార్గదర్శకాలను పేర్కొంటూ ప్రభుత్వ ఉత్తర్వులు (బివీ) జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 2025 సంవత్సరానికి విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఎంచుకున్న తరువాత హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. 1,00,000 ల ఆర్థిక సహాయం మంజూరు చేసి విడుదల చేయవలసిందిగా కోరుచున్నమన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మరింత మంది హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ను ఎంచుకునేలా ప్రోత్సహించడంలో సహాయ పడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో 2025 హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి రాష్ట్ర ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలిజేస్తుందన్నారు. 2025 సంవత్సరానికి రాష్ట్రం నుండి మొత్తం 1,618 హజ్ యాత్రికులు వెళ్లగా, రాష్ట్ర ప్రభుత్వం చేసిన విస్తృత ఏర్పాట్లతో వారి యాత్ర ఆధ్యాత్మికంగా, సంతృప్తికరంగా సాగిందన్నారు. విజయవాడ లేదా గుంటూరు పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి పక్కన 5 నుండి 6 ఎకరాల స్థలాన్ని శాశ్వత హజ్ హౌస్ నిర్మాణం కోసం దిళిదీతి ద్వారా కేటాయించవలసిందిగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు..



# ఎరువుల సరఫరా పెరిగేలా ప్రణాళిక రూపొందించాలి

**- సొసైటీలు, మార్క్‌ఫెడ్‌లకు ఎరువుల సరఫరా ఆలస్యం కాకూడదు: మంత్రి అచ్చెన్నాయుడు**

**విజయవాడ, ఆగస్ట్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కు అన్ని సహకార సంస్థలలో, ప్రైవేట్ కంపెనీలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలని, కొరత సంభవించే అవకాశం ఉంటే ముందుగానే గ్రహించి ఎరువుల సరఫరా పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎరువులు, వాటి సరఫరా, కొన్ని ప్రాంతాలలో యూరియా సరఫరాపై అందుతున్న సమాచారం పై మంగళవారం విజయవాడలో వ్యవసాయ అధికారులు, జిల్లా కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రైతు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సహకార సంస్థను అధికారులు పర్యవేక్షిస్తూ, అందరికి ఎరువులు అందుతున్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందు చూపుతో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తో సంప్రదించి మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులను రాష్ట్రానికి తెప్పించినా కూడా పలు ప్రాంతాలలో యూరియా సరఫరాపై పత్రికలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న వార్తలు వస్తున్నాయన్న విషయాన్ని గ్రహించి వాటి కారణాల గురించి మంత్రి వాకబు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల కొరత అంటూ వచ్చిన వార్తలపై కలెక్టర్ ను మంత్రి ప్రశ్నించగా వంశధార ప్రాజెక్టు లో ముందుగా నీటిని విడుదల చేయడం వల్ల విస్తీర్ణం పెరిగిందని, జిల్లాకు 12000 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉందని అందుకు గాను 18000 మెట్రిక్ టన్నుల ఎరువులు (9000 సొసైటీలు+ 9000 ప్రైవేట్ కంపెనీలకు) అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మంత్రికి వివరించారు. రైతులు ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువులు కొనటానికి విముఖత చూపిస్తున్నారని , వారు గ్రామంలో ఉన్న రైతు సేవాకేంద్రాలకు ఎరువులు అందించాలని కోరుతున్నారని తెలిపారు. గతంలో ఎరువుల తక్కువ అవసరం ఉన్న ఆర్ ఎస్ కే (ళిళిరీ) లకు ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేశారని తెలిపారు. ప్రభుత్వ కోట 50 శాతం ఎరువులు మన్యం, విజయనగరం జిల్లాల సొసైటీలు, ఆర్ ఎస్ కే (ళిళిరీ) లకు వెళ్తున్నాయని, శ్రీకాకుళం జిల్లాకు ప్రైవేట్ డీలర్ లకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ డీలర్ల వద్ద వీఆర్ఓ ల పర్యవేక్షణలో అమ్మిస్తున్నామని తెలిపారు. నంద్యాల, అవనిగడ్డ కు సంబంధించి వచ్చిన వార్తలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న చిన్న విషయాలను కొండంతలుగా ప్రచారం చేసి కొంత మంది ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారని, వారికి అవకాశం ఇవ్వకూడదు కలెక్టర్లకు మంత్రి సూచించారు. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి రావల్సిన బకాయి ఎరువులను వెంటనే రాష్ట్రానికి పంపాలని కేంద్రాన్ని కోరడం జరిగిందని వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మంత్రికి వివరించారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో మాట్లాడి త్వరితగతిన యూరియాను రాష్ట్రానికి వచ్చేలా చొరవ చూపుతామన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు హాలహార్వి సర్పంచ్‌కు ఆహ్వానం

**- ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన మల్లికార్జున**

**హాలహర్వి, ఆగస్టు 05, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా హాలహర్వి, మండలకేంద్రమైన హాలహర్వి సర్పంచ్ మల్లికార్జునకు కేంద్ర ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానం వచ్చింది. ఈనెల 15వ తేదీన ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున పాల్గొననున్నారు. హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున 2022లో సర్పంచుగా ఎన్నికయ్యారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిష్కారం, వాటర్ షెడ్ పథకం ద్వారా రైతులకు ఇంకుడు గుంతలు, పంపింగ్ మోటార్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు వృథా చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో విద్యుత్ సౌకర్యం, పాఠశాలలో అభివృద్ధి తదితర అభివృద్ధి పనులు చేసి సర్పంచ్ మల్లికార్జున ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ మల్లికార్జున చేసిన అభివృద్ధి పనులను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానిం చింది. దీంతో హాలహర్వి గ్రామ ప్రజలు సర్పంచ్ మల్లికార్జునను అభినందించారు.

# కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**మంత్రి వి.సుభాష్**



భవన నిర్మాణ సంక్షేమ బోర్డు సమావేశంలో మంత్రి సుభాష్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక, కర్మాగార, బాయిలర్స్. వైద్య బీమా సేవల శాఖామంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ. ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటేడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు. అంతేకాకుండ కార్మకులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ప్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీలతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని, పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50 రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్స్ వసూళ్ల శాతం పెంచటం దృష్టి సారించనున్నామని, వారి రక్షణ కోసం సెస్స్ వసూళ్లపై దృష్టిసారించామన్నారు.

# మద్యం కుంభకోణం కేసులో వైసిపి ఎంపి మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఎసిబి కోర్టు తీర్పు రిజర్వ్

**విజయవాడ, ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. ఈ నేపథ్యంలోఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్నారు. ఈ కేసులో అరెస్టయిన ఆయన ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ మద్యం స్కామ్‌కు సంబంధించి ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎక్కడా మిథున్ రెడ్డి పాత్ర ఉందని చెప్పలేదంటూ ఆయన తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే మిథున్ రెడ్డిని సిట్ కస్టడీకి ఇప్పటి వరకు కోరలేదని వారు తెలిపారు. లిక్కర్ స్కామ్ జరగలేదని.. ఈ కేసులో అసలు మిథున్ రెడ్డి పాత్ర లేదని ఏసీబీ కోర్టుకు వారు స్పష్టం చేశారు. దాంతో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. సెట్ తరఫు న్యాయవాదులు వాదిస్తూ.. డి కార్ట్ లాజిస్టిక్స్, స్పై ఆగ్రోస్ నుంచి నగదు మిథున్ రెడ్డి కంపెనీల్లో బదిలీ జరిగింది ఏసీబీ కోర్టుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది ఈ సందర్భంగా తెలియజేశారు. పీఎల్ఆర్ కంపెనీ లావాదేవీల్లో లిక్కర్ నగదు బదిలీ అయినట్లు సిట్ ఇప్పటికే గుర్తించిందని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దంటూ కోర్టును అభ్యర్థించారు. మంగళవారం ఈ వాదనలు విన్న ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది ,ఇక ఇదే కేసులో నిందితునిగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి బెయిల్ పిటిషన్‌పై కోర్టు విచారించింది. విచారణ మరల వాయిదా వేసింది.

## సీమ,అజ్మీర్‌ల మీదుగా కోయంబత్తూరు-జైపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5,ప్రభాతవార్త** రాయలసీమ ముస్లింల ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన అజ్మీర్‌ల మీదుగా కోయంబత్తూరు,జైపూర్, కోయంబత్తూరుల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కోయంబత్తూరు నుంచి జైపూర్ వెళ్లేనెంబర్ 06181ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 7నుంచి సెప్టెంబరు 4వరకు ప్రతి గురువారం తెల్లవారు జామున 2.30గంటలకు కోయంబత్తూరులో బయలుదేరి రెండోరోజు మధ్యాహ్నం 1.25గంటలకు జైపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో జైపూర్ నుంచి కోయంబత్తూరు వెళ్లేనెంబర్ 06182ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10నుంచి సెప్టెంబరు 7వరకు ప్రతి ఆదివారం రాత్రి 10.15గంటలకు జైపూర్‌లో బయలుదేరి మూడవరోజు ఉదయం 8.30గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు తెలుగు రాష్ట్రాల్లో రేణిగుంట, కడప, ఎర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్ స్టేషన్‌లతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## దుర్గమ్మ సేవలో మంత్రి అచ్చెన్నాయుడు



అచ్చెన్నాయుడు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఇఒ

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 5, ప్రభాతవార్త దుర్గమ్మవారిని రాష్ట్ర మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఒ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

-ఉచిత ప్రసాదానికి విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే ఉచిత ప్రసాద వితరణకు రు.1లక్షను హైదరాబాద్‌కు చెందిన రమణారెడ్డి, అంజలి, వారి కుమారుడు లోకేష్‌రెడ్డి, కుమార్తె శరణ్య లు మంగళవారం ఆలయ ఇఒ వికె శీనా నాయక్‌కు విరాళంగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# సమస్యల పరిష్కారానికి 'టీ తాగుతూ చర్చించుకుందాం' కార్యక్రమానికి శ్రీకారం



కలెక్టరేట్ క్యాంటీన్ ఆవరణలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం

చిత్తూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త: ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికే ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శివయ్య అన్నారు. కలెక్టరేట్‌లోని క్యాంటీన్‌లో మంగళవారం జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరై టీ తాగుతూ వారి సమస్యలను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శివయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి తమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికి పైగా కావచ్చినా ఉద్యోగుల సమస్యలపై ఇప్పటి వరకు స్పందించలేదన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఉద్యోగులకు 25 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సివుందని, ఈ మొత్తంను ఎలా చెల్లిస్తుందనే విషయం అర్థం కావడం లేదన్నారు. జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా వున్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ళ స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించినట్లు అవుతుందని తమ యూనియన్ అభిప్రాయం అన్నారు. ఉద్యోగులకు సంబంధించి ఎద్దైనా సమస్యలు వుంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి చర్యలు తీసుకంటామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఈ కార్యక్రమంను చేపట్టడం లేదని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ళుగా పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు ఏవి అందలేదని, వారి పిల్లలకు వివాహాది కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ నాయకులు నరేష్‌బాబు, దేవకుమార్, బాలాజీరెడ్డి, ప్రసాద్, మనోజ్, గౌరీశంకర్, పూర్ణం, గిరి, శైలజ, సౌజన్య, విజయ, మోహన్, పయణి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్‌సిపి ఎంపి మిథున్ రెడ్డి పై చంద్రబాబు తప్పుడు కేసులు బనాయించారు

**ఆరోపించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 5 (ప్రభాతవార్త):** వైయస్ఆర్‌సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై సిఎం చంద్రబాబు నాయుడు అన్యాయంగా తప్పుడు కేసులు బనాయించి సెంట్రల్ జైల్లో పెట్టించారని మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, పినిపే విశ్వరూప్ లు విమర్శించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ములాఖత్ అయ్యేందుకు వచ్చిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఎంపీ మిథున్ రెడ్డి పై చంద్రబాబు నాయుడు అన్యాయంగా తప్పుడు కేసులు పెట్టినందుకు జైల్లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని కలిసేందుకు వచ్చానన్నారు. అధికార బలంతో ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా కోర్టులో వాటిని రుజువు చేయలేరని త్వరలోనే మిథున్ రెడ్డి నిర్దోషిగా బయటకు వస్తారని రామచంద్రారెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమై వారిని తప్పుదోవ పట్టించేందుకు ప్రతి పక్ష నేతలపై కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు.

జైలు దగ్గర కలిసిన ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్, రుడా మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు వంగ గీతా, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలకృష్ణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఉద్యోగులకు అదనంగా రూ.10 వేలు అలవెన్స్

**త్వరలోనే అధికారిక ఉత్తర్వులు**

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని మెప్మా ఉద్యోగులకు శుభవార్త. త్వరలోనే అలెవెన్సులతో కూడిన పూర్తి జీతం అందనుంది. రూ.10 వేల అలవెన్సు అదనంగా ఇవ్వనున్నారు. గత యేడాది ఆగస్టులో సెర్ప్ సిబ్బందితో సమానంగా పూర్తి పేస్కేల్ పొందుతున్న 378 మంది ఉద్యోగులకు.. మే నెల నుంచి తగ్గిపోయిన జీతాలు త్వరలో మళ్లీ పూర్తి స్థాయిలో రానున్నాయి. అలవెన్సుల విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఆధారంగా..వారికి తిరిగి రూ.32 వేల వరకు జీతం ఇవ్వా లని నిర్ణయించినట్లు సమాచారం. పురపాలక సంస్థల్లో పేదరిక నిర్మూలన పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు త్వరలో ప్రభుత్వం నుంచి ఒక శుభవార్త అందనుంది. వారికి అన్నిరకాల అలవెన్స్‌లతో కూడిన పూర్తి వేతనం ఇవ్వ డానికి ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. ప్రస్తుత వేతనంతో పాటు అదనంగా రూ.10 వేలు ఇచ్చేందుకు సర్కార్ రెడీగా ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు త్వరలోనే జారీ కానున్నాయని ఉన్నత స్థాయి వర్గాల ద్వారా తెలిసింది. కాగా, మెప్మాలో పనిచేస్తున్న 378 మంది ఉద్యోగులకు గత యేడాది ఆగస్టులో సెర్ప్ సిబ్బంది మాదిరిగానే పూర్తి పేస్కేల్ అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వారు ఈ ఏడాది ఏప్రిల్ వరకు ప్రతి నెలా సుమారు రూ.32,000 వేతనం పొందేవారు. అయితే మే నెల నుంచి వారి వేతనంలో దాదాపు రూ.10 వేల వరకు తగ్గించి ఇవ్వడం ప్రారంభించారు. భవిష్యత్తులో ఆర్థికపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండటానికి అలవెన్సులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ, అలవెన్స్‌లతో కూడిన పూర్తి వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

# రైల్వేలో ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి రూ.8.25కోట్ల బకాయిల చెల్లింపులు



పదవి విరమణ చేసిన రైల్వే సిబ్బందికి బకాయిలను అందచేస్తున్న డిఆర్‌ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 5,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో జూలై మాసంలో ఉద్యోగ విరమణ గావించిన సిబ్బందికి డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా రూ.8.25కోట్ల బకాయిలను, పెన్షన్ సంబంధిత కీలక పత్రాలను లబ్దిదారులకు అందచేశారు. స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన బకాయిల చెల్లింపుల కార్యక్రమంలో డివిజన్ పరిధిలో జూలై నెలలో వివిధ విభాగాలలో, స్టేషన్లలో పనిచేసిన 15మంది రైల్వే సిబ్బంది పదవి విరమణ చేశారు. వీరికి రూ.7,11,14,331లను, వీరితో పాటు వివిధ కారణాల వల్ల ఉద్యోగ విరమణ చేసిన మరో 8మందికి సంబంధించి రూ.1,14,39,256లను కలిపి మొత్తం 23మంది లబ్దిదారులకు రూ.8,25,53,587లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపిఓ హెచ్‌ఎల్‌ఎన్ ప్రసాద్, సీనియర్ డిఎఫ్‌ఎం వై.సందీప్, పర్సనల్ బ్రాంచి సెటిల్మెంట్ విభాగం చీఫ్ ఆఫీస్ సుపరింటెండెంట్ మాబూ, పర్సనల్, అకౌంట్స్, విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

## మామను చంపిన అల్లుడు

**- భార్యనుంచి దూరం చేశారని ఆవేశం.. కుప్పంలో సంఘటన !!**

**కుప్పం, ఆగస్టు 5 ప్రభాతవార్త** తన భార్యను తననుంచి కాపురానికి రాకుండా దూరం చేశారని భావించి మామను అల్లుడు బండరాయితో కొట్టి హతమార్చిన సంఘటన మంగళవారం చిత్తూరు జిల్లా కుప్పం పట్టణ సమీపంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధి ంచి అర్బన్ సిఐ శ oకరయ్య తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం పట్టణంకు చెందిన లక్ష్మి అనే మహిళ తన కుమార్తెను తమిళనాడు రాష్ట్ర o కృష్ణగిరికి చెందిన రాజ్‌కుమార్‌కు ఇచ్చి వివాహం చేసింది. కాగా రాజ్‌కుమార్ భార్య ఏడు నెలల క్రితం డెలివరీ అయింది. అయితే మూడు రోజులకే తన భార్యను తనతో పాటు పంపాలని రాజ్‌కుమార్ అత్త లక్ష్మిని కోరగా అనంతరం కొనా ్నళ్లకు భర్త ఇంటికి వెళ్లిన లక్ష్మి కుమార్తె అనంతరం మరలా తన పుట్టింటికి చేరింది. ఈ నేపథ్యంలో సుమారు ఆర్నెల్ల కాలంగా తన భార్యను, తన కుటుంబాన్ని దూరం చేశారని అందుకు కారణం మామ అయిన తమిళనాడు రాష్ట్ర o ధర్మపురికి చెందిన రామదాస్‌ను హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. మంగళవారం మద్యం తాగే నెపంతో మామ రామదాస్‌ను తనతో పాటు తీసుకెళ్లిన రాజ్‌కుమార్ కమతమూరు సమీపంలో చెరువు వద్ద తన మామ రామదాస్‌ను బండరాయితో మోది హతమార్చాడన్నారు. సంఘటనా స్థలిని పరిశీలించి మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**- 50 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**



**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** గత 5 రోజుల కిందట వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీని పోలీసులు స్వల్ప కాలంలో ఛేదించారు. వివరాల్లోకి వెళితే ఈనెల ఒకటో తేదీ స్థానిక జీవిఆర్ఆర్ కళాశాల సమీపంలో ఉన్న ఖాన్ ప్రాపర్టీస్ కార్యాలయంలో చోరీ జరిగింది. ఈ చోరీపై కేసు నమోదు చేసుకున్న వేదయపాలెం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వేదయపాలెం పోలీస్ స్టేషన్ సిఐ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది చోరీ చేసిన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో స్టేషన్ పరిధిలోని అంబర్ వుడ్ స్కూల్ సమీపంలోను అనుమానాస్పదంగా తిరుగుతున్న పఠాన్ అష్రాఫ్ ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా ఖాన్ ప్రాపర్టీస్ లో దొంగతనానికి పాల్పడింది అతనేనని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అతని వద్ద నుండి సుమారు 50 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.

అతి స్వల్ప సమయంలో కేసును చేదించిన వేదయపాలెం పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు. త్వరితగతిన కేసులు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు నవీన్, సాయి కళ్యాణ్, ఇతర సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# లేఔట్ క్రమబద్ధీకరణ పథకం నోటిఫికేషన్ గడువులోగా చేసిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకే అనుమతి

**- పురపాలక ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్**

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** లేఔట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) నోటిఫికేషన్ జారీ అయిన జులై 26వ తేదీ నుంచి నిర్దేశించిన 90 రోజుల గడువులోగా దరఖాస్తులు చేసుకోనట్లైతే...ఆ తర్వాత అనుమతించేది లేదని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన పోర్టల్ హెచ్‌టిటిపిఎస్:/ఆర్ఎస్‌డిటిసిపి.ఎపి.జిఓవి.ఇన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. 2025 జూన్ 30కి ముందు రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్లే క్రమబద్ధీకరించుకునే వీలుంది. వ్యక్తిగతంగా ప్లాట్ యజమానులు, కాలనీ సంక్షేమ సంఘాలు, డెవలపర్లు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్క ప్లాట్ అయినా నిర్దేశించిన కటాఫ్ తేదీకి ముందు విక్రయించినా...లేఔట్ మొత్తం క్రమబద్ధీకరణకు అర్హత సాధిస్తుంది. అమరావతి రాజధాని ప్రాంతం మినహా మిగిలిన మున్సిపాలిటీలు, పట్టణాభివృద్ధి సంస్థలు, మాస్టర్‌ప్లాన్ గల గ్రామ పంచాయితీల్లో నిబంధనలకు లోబడి లేఔట్‌లు క్రమబద్ధీకరించుకోవచ్చు'అని సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ఫీజుల్లోనూ రాయితీ...'క్రమబద్ధీకరణకు నిర్ణయించిన రుసుములు(ఫీజులు) దరఖాస్తు చేసిన 45 రోజుల్లోగా చెల్లిస్తే ఫీజు మొత్తంలో 10%రాయితీ, 90 రోజుల్లోగా చెల్లిస్తే 5% రాయితీ వర్తిస్తుంది. ప్రభుత్వ భూములు, చెరువులు, రహదారులకు కేటాయించిన భూములు, వివాదాస్పద స్థలాలు, వరద ముప్పు ప్రాంతాలు, గ్రీన్ బఫర్ జోన్లు, తీరప్రాంత నియంత్రణ మండలి (సీఆర్‌జడ్) పరిధిలో ప్లాట్లు, లేఔట్లలో ఎల్ఆర్ఎస్ అనుమతించరు. క్రమబద్ధీకరణ కింద వసూలు చేసిన ఫీజు మొత్తాలు ఆయా ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకే ప్రభుత్వం ఖర్చు చేస్తుంది'అని సురేష్‌కుమార్ వివరించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

## 8న కేంద్రమంత్రి బండి సంజయ్ వాంగ్మూలం

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాత వార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబం ధించి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ నెల 8న ఈ కేసు ను విచారిస్తున్న సిట్ అధికారుల ఎదుట హాజరు కానున్నారు. ఈ మేరకు ఆయన సిట్ అధికారులకు మంగళవారం నాడు లేఖ ద్వారా సమాచారం అందించారు.



## వీఎంఆర్డీయే కార్యాలయంలో
# జార్జియన్ విశ్వవిద్యాలయం

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 5, ప్రభాతవార్త

యూరోప్‌లోని ప్రఖ్యాత జార్జియన్ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు వీలుగా మంగళవారం వీఎంఆర్డీయే కు చెందిన ఐకానిక్ బిల్డింగ్ "ది డెక్"లో 3వ అంతస్తు నందు కార్యాలయం ప్రారంభించే దిశగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు చైర్మన్ 8వ పేజీలో

## మరోసారి అనైతిక రాజకీయాలకు
# తెరతీసిన కూటమి



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 5, ప్రభాతవార్త

మరోసారి అనైతిక రాజకీయాలకు కూటమి తెర లేపిందని విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు కె.కె. రాజు ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రేపు జరిగే స్టాండింగ్ కమిటీ ఎన్నికలో ఓటుకు నోటు రాజకీయానికి పాల్పడుతుందని అన్నారు. అనైతిక పద్ధతిలో విజయం సాధించేందుకు లక్షలు ఖర్చు చేస్తుందని, ఓటమి భయంతో మరోసారి క్యాంపు రాజకీయానికి తెరలేపిందని అన్నారు. ఇప్పటికే 27 మంది పిరాయింపు కార్పొరేటర్లకు నిబంధనలకు విరుద్ధంగా ఓటు హక్కు కల్పించారని, పిరాయింపుదారులకు ఓటు హక్కు తొలగించి స్టాండింగ్ కమిటీ ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. అడ్డదారిలో స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో విజయం సాధించడానికి కూటమి నేతలు కుట్రలకు పాల్పడుతున్నారని, కూటమి నేతలు ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని అన్నారు. కూటమి నేతల మధ్య నెలకొన్న విభేదాలతో, ఓటమి భయంతో కార్పొరేటర్లను ఒక ప్రైవేట్ రిసార్ట్స్ కు తరలించారని, దీనిపై ఆందోళనకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు.

# కేజీహెచ్ దయనీయ పరిస్థితులపై ముఖ్యమంత్రికి బొత్స లేఖ



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 5, ప్రభాతవార్త

విశాఖ కె.జి.హెచ్. ఆసుపత్రి దయనీయ పరిస్థితులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ లేఖ రాసారు. ఆ లేఖలో విశాఖ కెజిహెచ్ ఆసుపత్రిలో నెలకొన్న అత్యంత దయనీయమైన పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందలేని సాధారణ ప్రజలకు ఇది అత్యంత ప్రజాదరణ పొందిన మరియు ప్రీమియం ఆసుపత్రి అని, ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రజలతో పాటు, పొరుగున ఉన్న ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలు కూడా కెజిహెచ్‌ను సందర్శిస్తున్నారు అని, గత ఐదు (5) నెలలుగా ఆసుపత్రిలో ఉన్న పరిస్థితికి సంబంధించి వివిధ మీడియాలో ప్రతికూల కథనాలు వచ్చాయని అన్నారు. కార్డియాలజీ విభాగానికి చెందిన సీనియర్ వైద్యుల ప్రకారం, నివేదికల ప్రకారం, గుండె శస్త్రచికిత్సలకు అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం లేదా పనిచేయకపోవడం ప్రధాన కారణం అని, సాధారణంగా నెలకు 30-40 గుండె శస్త్రచికిత్సలు ఆసుపత్రిలో జరుగుతాయి. కాని విభాగం పనిచేయకపోవడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావం ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందలేని రోగులకు తీవ్రమైన సమస్యలను కలిగిస్తుందని, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ, పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్ల శస్త్రచికిత్సలు జరగడం లేదని అన్నారు. పరిస్థితి తీవ్రంగా ఉందని, ప్రజా ప్రయోజనం 8వ పేజీలో

## ఈనెల 25 నుంచి
# స్మార్ట్ రేషన్ కార్డులు



8లో

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 5, ప్రభాతవార్త

ఈనెల 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు అందచేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగు హాలులో జరుగుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అవిరళ కృషి చేస్తున్నామని అన్నారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ సరుకులు అందజేస్తున్నామని, 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు (ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు) 8వ పేజీలో

## క్యారవాన్ బస్సులు రెడీ..
# త్వరలో 'అరకు'కు!



8లో

# తల్లిపాలు వారోత్సవాలలో పాల్గొన్న స్పీకర్ సతీమణి పద్మావతి



నర్సీపట్నం, ఆగస్ట్ 5, ప్రభాతవార్త

గచ్చపు వీధి అంగన్వాడీ సెంటర్‌లో జరిగిన తల్లిపాలు వారోత్సవాలలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గబ్బడా సెక్టార్‌లో గచ్చపు వీధిలో అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణం కోసం 5 సెంట్ల భూమిని మంజూరు కోసం తహసీల్దార్‌తో కలిసి ఆమె భూమిని పరిశీలన చేశారు. అనంతరం గచ్చపు వీధి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మావతి తల్లి పాల ప్రాముఖ్యతపై ప్రసంగిస్తూ – "తల్లి పాలు శిశువుల ఆరోగ్యం, ఎదుగుదలపై అమోఘమైన ప్రభావం చూపుతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పాడి కుమారి, పాడి బాలాజీ దంపతుల కుమార్తె పాడి పాపకు 'అన్నప్రాశన' కార్యక్రమాన్ని పద్మావతి స్వయంగా నిర్వహించడం విశేషం. తరువాత అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆమె అక్కడి వంటసాధనాలు, నూతన ఇండక్షన్ స్టవ్‌ను, నిత్యావసర నిల్వలపై సమీక్ష నిర్వహించారు. నిర్వహణ, శుభ్రత విషయాల్లో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, మాతృమూర్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ కేంద్రంగా క్రిప్టో కరెన్సీ పేరుతో
# మోసాలు



8లో

విశాఖ నగరంలో క్రిప్టో కరెన్సీ పేరుతో రూ.2.61కోట్ల ఘరానా మోసం సంచలనం రేపింది. ఆన్ లైన్ మోసాలు..సైబర్ నేరాలు ఎన్నో వెలుగులోకి వస్తున్నప్పటికీ అధిక లాభాల ఆశల గాలానికి అత్యాశపరులు..అమాయకులు చిక్కుతునే ఉన్నారు. క్రిప్టో కరెన్సీ పెట్టుబడులతో అత్యధిక లాభాలు అంటూ వాట్సాప్ గ్రూపుల ద్వారా సాగించిన ప్రచారంతో ప్రముఖ వైద్యుడిని లక్ష్యంగా చేసుకొని నిందితుడు మోసం చేశాడు. బాధితుడు ఫిర్యాదుతో రంగంలోకి దిగిన విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు ఢిల్లీకి వెళ్లి నేరస్తుడ్ని చాకచక్యంగా అరెస్ట్ చేశారు.



విశాఖలోని ఓ ప్రముఖ వైద్యున్ని టార్గెట్ చేసిన ముఠా -రూ. 2.61 కోట్లు కొల్లగొట్టిన వైనం -సీపీ శంఖబ్రత ఆదేశాలతో రంగంలోకి దిగిన విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు -ఢిల్లీకి వెళ్లిన బృందం ..నేరస్తుడు అరెస్ట్ చేసిన పోలీసులు -బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్స్, చెక్ బుక్స్, ఫోన్లు, ఏటీఎం కార్డులు, నకిలీ పాన్ కార్డులు, నకిలీ ఆధార్ కార్డు, నకిరే ఓట్ కార్డులు, నకిలీ కంపెనీ సంబంధించిన స్టాంపులు, బ్యానర్లు, పాత సిమ్ కార్డ్స్18, స్వాధీనం



## పిడిఎస్ బియ్యం
# అక్రమ రవాణా అడ్డుకుందాం..
## మంత్రి నాదెండ్ల మనోహర్

8లో

# వైభవంగా స్వామివారి తులసీ దళార్చన



సింహాచలం, ఆగష్టు 5, ప్రభాతవార్త

శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామి తులసీ దళార్చన ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామికి 108 బంగారు తులసి దళాలతో అత్యంత వైభవంగా తులసీ దళార్చన చేశారు. తులసీ దళార్చనలో భక్తులు హాజరై భక్తులు. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా తులసీ దళార్చన అత్యంత వైభవంగా, నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి తులసీ దళార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# వీఎంఆర్డీయే కార్యాలయంలో ..

7వ తరువాయి ..

ఎంవి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కెఎస్ విశ్వనాధన్‌తో జార్జియా నేషనల్ యూనివర్సిటీ ప్రతినిధులు మంగళవారం సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారు. జార్జియాన్ నేషనల్ యూనివర్సిటీ కో-ఇన్వెస్టర్ చిరాగ్ వఘేలా, ఇండియా ఆపరేషన్స్ డైరెక్టర్ వివేకానంద మూర్తి, సలహాదారుడు విన్నీ పాత్రో, వీఎంఆర్డీయే జాయింట్ కమిషనర్ రమేశ్, కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్యారవాన్ బస్సులు రెడీ..

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 5, ప్రభాతవార్త

ఏపీ పర్యాటక రంగం అభి వృద్ధికై కూటమి ప్రభుత్వం క్యార వాన్ టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఇప్పటికే 2 బస్సులు సిద్ధమయ్యాయి. తొలి విడతలో అరకులోని 5 ప్రాంతాలను అధికారులు ఎంపిక చేశారు. టూరిస్టులు అక్కడే కొన్ని రోజులు గడిపేలా క్యాంప్ ఫైర్, ఆటస్థలం వంటివి ఏర్పాట్లు చేశారు. టూరిజం నూతన పాలసీ ప్రతిపాదనల ఫైల్ ప్రస్తుతం సీఎం నారా చంద్రబాబు వద్ద ఉంది. ఆమోదం తెలిపిన వెంటనే క్యారవాన్లు ఏపీలో సందడి చేయనున్నాయి.

# ఈనెల 25 నుంచి

7వ తరువాయి ..

ఇంటివద్దకే సరకులు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అంద జేసేందుకే ఎం.డి.యు. వాహనాల విషయంలో సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్ళా మని, దీపం పథకం ద్వారా ఫేజ్ -1 కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించాం... ఫేజ్ 3లో సాంకేతిక సమస్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా చర్యలు తీసు కుంటా మని అన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిం దని, దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసామని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ జమ కానీ పక్షంలో అధికారుకు హుటాహుటిన చర్యలు తీసుకోవాలి... కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ తర లింపుపై నిఘా పెంచామని, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చామని అన్నారు. లీగల్ మెట్రా లజీ డిపార్ట్మెంట్ కార్యకలాపాలను పెంచామన్నారు. గత సీజన్లో రైతుల నుంచి పూర్తి స్థాయిలో ధాన్యం సేక రించి రూ.12,000 కోట్లు చెల్లించామని చెప్పారు. ఆర్టిఫిసియల్ సహాయంతో పౌర సరఫరాలశాఖలో డేటా అనా లిసిస్ చేస్తున్నామని, సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని అన్నారు. ప్రజలకు మరింత ఉత్తమ రీతిలో సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం మనఃస్ఫూర్తిగా భాగస్వామ్యం కావాలని కోరారు.

# కేజీహెచ్ దయనీయ పరిస్థితులపై ముఖ్యమంత్రికి బొత్స లేఖ

7వ తరువాయి ..

దృష్ట్యా తక్షణ శ్రద్ధ, దిద్దుబాటు అవసరం ఉంది అని, అందువల్ల ఈ అత్యవసర సమస్యపై ముఖ్యమంత్రి వ్యక్తిగత శ్రద్ధ చూపాలని కోరారు. పరిస్థితిని వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవడానికి సంబంధిత వారందరికీ అవసరమైన సూచనలు ఇవ్వాలని లేఖలో కోరారు.

# ఢిల్లీ కేంద్రంగా క్రిప్టో కరెన్సీ పేరుతో..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నకిలీ డాక్యుమెంట్లు, బ్యాంక్ అకౌంట్లు, ఫేక్ కంపెనీలు సృష్టించి బ్యాంకు ఖాతాలు ప్రారంభించి క్రిప్టో రూపంలో లావాదేవీలు నిర్వహించిన యువకుడిని విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్‌కు చెందిన రాజీవ్ బన్సల్ అనే వ్యక్తి నకిలీ ఆధార్, పాన్ కార్డులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, వివిధ బ్యాంకుల్లో అకౌంట్లు తెరిచి, వాటిని మూడవ వ్యక్తులకు వాడేలా ఇస్తూ మోసాలకు సహకరించడంతో అతనిపై సెక్షన్లు 111(2), 319(2), 318(4) రెడ్ విత్ 61(2) బిఎన్ఎస్, అండ్ 66-సి, 66-డి 67ఏ ఐటిఏ-2000-2008 క్రింద కేసు నమోదు చేసి అతన్ని అరెస్ట్ చేసి మరో కీలక ఘట్టాన్ని ఛేదించారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలను మోసం చేసే ముఠా విశాఖలో ఇటీవల ఒక ప్రముఖ వైద్యుడిని లక్ష్యంగా చేసుకుంది. పెట్టుబడుల పేరిట వాట్సప్ గ్రూప్‌ల ద్వారా నమ్మకాన్ని కలిగించి రూ. 2.61 కోట్లు కొల్లగొట్టారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. 2024 డిసెంబర్ 4 నుంచి 2025 జనవరి 2 వరకు జరిగిన ఈ మోసం తాలూకు కథనంలో, భాదితుడు (43) అనుకోకుండా"బిఎస్సి అండ్ ఎన్ఎస్సి డీప్ ఇన్సైట్-9827", "షేర్-999"అనే వాట్సాప్ గ్రూపుల్లోకి చేర్చారు. ఈ గ్రూపులలో అడ్మిన్లు పెట్టుబడుల మీద అవగాహన పేరుతో "స్టాక్ ట్రేడింగ్", "ఇన్‌స్టిట్యూషనల్ స్టాక్స్", "ఓటీసీ" స్టాక్స్ "ఐపీఓ"లపై అర్థంలేని ప్రచారాలు చేస్తూ, తక్కువ సమయంలో అధిక లాభాలపై ఆశ కలిగించారు.నమ్మకాన్ని కలిగించి రూ.2.61 కోట్లు కొల్లగొట్టారు. మోసపోయామని గ్రహించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా సీపీ డా. శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే.భవాని ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు సైబర్ నేరగాళ్లు సదరు మొత్తాన్ని క్రిప్టోకరెన్సీలోకి మార్చడం మరికొన్ని ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ఎటిఎం ద్వారా విత్ డ్రా చేస్తున్నట్లు నిర్ధారణకు వచ్చారు, అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అయినటువంటి సిడిఆర్ ఐపిడిఆర్ అనాలసిస్, కేహెచ్‌ఓజే, వంటి వివిధ సాంకేతిక సంస్థలు నుంచి అందిన సమాచారం ద్వారా ముద్దాయిని గుర్తించారు. సిపి ఆదేశాల మేరకు ఎస్సై ఈ.మహేశ్వరరావు, సిబ్బంది ఢిల్లీకి బయలుదేరి, అరెస్టు చేసి ట్రాన్సిట్ వారంటీ ద్వారా విశాఖపట్నం నుంచి తీసుకువచ్చారు. నేరస్తుడు రాజీవ్ బన్సల్ అలియాస్ సలీం ఖాన్(32) ఉత్తరప్రదేశ్‌లోని లాజ్‌పత్ నగర్, సాహిబాబాద్, ఘజియాబాద్ ప్రాంతానికి చెందినవాడు. అసలైన పేరుసలీం ఖాన్ ఇతను తన స్కూలింగ్ వరకు అదే పేరుతో చదివి ఆ తర్వాత చదువు మానేసాడు. 10వ తరగతి సర్టిఫికేట్‌తో ఉద్యోగాలు రావడం లేదని నిరాశతో, తన పేరును మార్చుకొని సోను యాదవ్ పేరిట నకిలీ ఆధార్, పాన్ డాక్యుమెంట్లు సృష్టించి ఎల్జీ కంపెనీలో మార్కెటింగ్ విభాగంలో, తర్వాత సాంసంగ్‌లో సేల్స్ మేనేజర్‌గా పనిచేశాడు. 2021లో ఉద్యోగం మానేసిన అనంతరం ఆర్థిక ఇబ్బందుల కారణంగా బ్యాంక్ రుణాలు తీసుకొని తిరిగి చెల్లించకపోవడంతో సిబిల్ స్కోర్ పడిపోయింది. ఆదాయం కోసం కొత్త మార్గాలు వెతుకుతూ రాజీవ్ బన్సల్ అనే కొత్త నకిలీ పేరుతో ఓటర్ ఐడి తీసుకొని, దానిపై ఆధార్, పాన్ కార్డులు పొందాడు.

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయం లో అతని బాల్య మిత్రుడు కిషన్ ద్వారా సమీర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. అతని సూచన మేరకు యునైటెడ్ ట్రేడెక్స్ అనే నకిలీ సంస్థ పేరుతో షాకర్‌పూర్, ఈస్ట్ ఢిల్లీలోని ఓ అడ్రస్‌పై రిజిస్ట్రేషన్ చేయించి, 12-09-2024 న బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో కరెంట్ అకౌంట్ ఓపెన్ చేశాడు. అనంతరం, అదే ఖాతా వివరాలు పాస్‌బుక్, ఏటీఎం కార్డ్, చెక్‌బుక్‌తో సహా సమీర్‌కు పంపించాడు. అటుపై సమీర్ సూచనల మేరకు ఆర్‌టిజిఎస్ లిమిట్‌ను రూ.10 లక్షల నుంచి రూ.3 కోట్లకు పెంచాలంటూ కోరాడు. బ్యాంక్ ఉద్యోగుల సూచన మేరకు రూ.60 వేలు విలువైన లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకొని, లిమిట్ పెంపును సాధించాడు. తదుపరి సమీర్ అతనికి రూ.3 లక్షలు యూఎస్డిటి రూపంలో ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఈ తర్వాత కూడా రాజీవ్ మళ్లీ లెగసీ ల్యాండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌అనే సంస్థను అదే అడ్రస్‌పై రిజిస్టర్ చేసి, ఎస్బిఐ లో కొత్త ఖాతా తెరిచి, వివరాలు సమీర్‌కు పంపి రూ.2 లక్షలు పొందాడు. అలాగే ఐడిబిఐలో ఖాతా తెరిపించి రూ.50 వేలు అందుకున్నాడు. ఇంకా బ్యాంక్ ఆఫ్ ఇండియాలో యునైటెడ్ ట్రేడెక్స్ పేరుతో మరొక ఖాతా ప్రారం భించాడు. తన స్నేహితులు, ఇతరుల పేర్లపై అనేక బ్యాంక్ ఖాతాలు ప్రారంభించి, సమీర్, కిషన్, రాజు భాయ్, ప్రధాన్, అజయ్ శర్మలకు అందజేశాడు. అనురాగ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ పేరుతో కూడా ఖాతా తెరిచి సమీర్‌కు పంపించాడు. ఇలా మొత్తం అతను రూ.10 నుండి రూ.15 లక్షల వరకు కమిషన్ పొం దాడు. పోలీసుల విచారణలో రాజీవ్ వద్ద బ్యాంక్ అకౌంట్లు, చెక్ బుక్స్, మొబైల్ ఫోన్లు, వైఫై డాంగుల్‌లు, మెడికల్ మందులు ఉన్న బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అయిన తరువాత అతనికి భయం వేసి, ఇతరుల పేర్లపై సిమ్ కార్డులు తీసుకొని వాట్సాప్ కాల్స్ ద్వారానే సంబంధాలను కొన సాగించాడు.

ఇటీవల విశాఖ సైబర్ పోలీస్‌స్టేషన్‌లో యునైటెడ్ ట్రేడెక్స్ పేరిట ఫిర్యాదు నమోదైన విషయం అతనికి తెలిసింది. 02-08-2025 రాత్రి 10 గంటలకు సాహిబాబాద్ పోలీస్‌స్టేషన్ సమీపంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ ఈ.మహేశ్వరరావు ఆధ్వర్యంలో అతన్ని గుర్తించి ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో అరెస్ట్ చేశారు. దర్యాప్తులో భాగంగా ఇప్పటివరకు ముద్దాయి వివిధ బ్యాంకుల నుంచి సుమారు 58 బ్యాంక్ అకౌంట్‌లో ఓపెన్ చేసి సైబర్ నేరాలకు అందజేయడం జరిగింది. ఇందులో ఎక్కువగా ప్రైవేట్ బ్యాంకు నుంచి అకౌంట్లు ఓపెన్ చేసారు. ముద్దాయి దగ్గర నుంచి ఒక నోట్ ప్యాడ్, వివిధ బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్స్, చెక్ బుక్స్, ఫోన్లు, ఏటీఎం కార్డులు, నకిలీ పాన్ కార్డులు-3, నకిలీ ఆధార్ కార్డు-1, నకిలీ ఓట్ కార్డు-2, నకిలీ కంపెనీ సంబంధించిన స్టాంపులు, బ్యానర్లు అతనికి సంబంధం లేని కొత్త సిమ్ కార్డ్స్, పాత సిమ్ కార్డ్స్18, ఒక ఎయిర్టెల్ వైఫై డోంగల్ స్మార్ట్ మొబైల్ మరికొన్ని బ్యాంక్ ఖాళీ ఫార్మ్స్ స్వాధీనం చేసుకున్నారు.

# వైభవంగా స్వామివారి తులసీ దళార్చన

విశాఖపట్నం, ఆగస్టు 5 ప్రభాతవార్త

విశాఖపట్నం నోవాటెల్ హోటల్‌లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన విశాఖపట్నం పోర్ట్, కస్టమ్స్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బియ్యం అక్రమ రవాణాను ప్రణాళిక బద్ధమైన చర్యలతో అడ్డుకోవాలని స్పష్టం చేశారు. ఈ దిశగా విశాఖపట్నం పోర్ట్ అధికారులు, కస్టమ్స్ అధికారులు, సివిల్ సప్లై శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. "ప్రజలకు అందించే సబ్సిడీ బియ్యం మళ్లింపుకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సరిహద్దులు, పోర్టులు, రవాణా మార్గాల వద్ద పటిష్ట తనిఖీలు చేపట్టాలి" అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సమావేశంలో సివిల్ సప్లై కమిషనర్, విశాఖపట్నం పోర్ట్ చైర్మన్, సెక్రటరీ, కస్టమ్స్ విభాగం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జివిఎంసి స్థాయి సంఘం ఎన్నికల ఓటింగ్ విధానంపై కార్పొరేటర్లకు అవగాహన



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

జీవీఎంసీలో ఆగస్టు 6 వ తేదీన అనగా బుధవారం జరుగబోవు 10 మంది స్థాయి సంఘం సభ్యుల ఎన్నికల విధానంపై కార్పొరేటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ పై కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు. అదనపు కమిషనర్లు సంయుక్తంగా స్థాయి సంఘం సభ్యులు ఎన్నికల పై ఓటింగ్ వేసే విధానాన్ని కార్పొరేటర్లకు వివరించారు. ఆగస్టు 6వ తేదీ బుధవారం నిర్వహించే స్థాయి సంఘం ఎన్నికల నియమావళి విధానం ప్రకారం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలు జరుగుతాయని, ఓటు హక్కుని వినియోగించుకునే కార్పొరేటర్లు తప్పనిసరిగా తమ వెంట ఫోటో ఐడెంటి కార్డును తీసుకురావాలని, దానిని పోలింగ్ కేంద్రంలోకి వెళ్లే ముందు పోలింగ్ స్టేషన్ బయట ఉన్న ఓటర్ ఐడెంటిఫికేషన్ అధికారి వద్ద ఐడి కార్డును చూపించిన పిదప ఓటర్ స్లిప్పు తీసుకొని పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎటువంటి పెన్నులు, పెన్సిల్లు, మార్కర్, పిన్నులు, డిజిటల్ వాచీలు, సెల్ ఫోన్లు తో పాటు ఏ ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు అనుమతించబడవని, వాటిని ప్రత్యేక కౌంటర్ వద్ద జమ చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్లో అభ్యర్థికి ఎదురుగా ఉన్న గడిలో ఓటర్ మార్కును వేయాలని, స్థాయి సంఘం సంఘం 10 మంది సభ్యుల్ని ఎన్నుకోవాల్సి ఉన్నందున ఒక ఓటరు 10 ఓట్లు మాత్రమే వేయాలని, అంతకన్నా ఎక్కువ ఓట్లు వేసిన ఎడల ఆ బ్యాలెట్ చెల్లదన్నారు. స్థాయి సంఘం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఉదయం 9:45 నిమిషాలకు బ్యాలెట్ బాక్సులు సీల్ వేసే కార్యక్రమానికి హాజరు కావాలని అలాగే మధ్యాహ్నం 2:00 గంటలకు పోలింగ్ ముగిసిన వెంటనే అనగా 2:05 నిమిషాలకు బ్యాలెట్ బాక్సు సీలు వేసే సమయంలో కూడా అభ్యర్థులు హాజరు కావలసి ఉంటుందన్నారు. అనంతరం పోటీచేసిన అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అలాగే ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం ఎన్నికల ఫలితాలను వెల్లడించడం జరుగునని అదనపు కమిషనర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు, కార్యదర్శి బి.వి. రమణ పాల్గొన్నారు.

# భవన నిర్మాణదారులకు భవన నిర్మాణాలపై అవగాహన కల్పించండి..

## నిబంధనల ప్రకారం భవనాలు నిర్మిస్తే పిజిఆర్ఎస్‌కు ఫిర్యాదులే రావు -2వ జోన్ సమీక్షలో ప్లానింగ్ అధికారులను ఆదేశించిన కమిషనర్

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

భవన నిర్మాణదారులు భవనాలు నిర్మాణ పనులు చేపట్టినప్పుడే వారికి ఇచ్చిన ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టేలా పూర్తి అవగాహన కల్పించినట్లయితే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులే రావని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 2వ జోన్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ భవనాలు నిర్మాణ పనులు చేపట్టినప్పుడు నిబంధనల ప్రకారం భవనాల నిర్మాణం చేపట్టేలా భవన నిర్మాణదారులకు అవగాహన కల్పించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ స్థలాలను గుర్తించి అవి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు వారు చేపడుతున్న పనులపై శ్రద్ధ వహించి విధులు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు ప్లానింగ్ కార్యదర్శులు వార్డు సచివాలయాల పరిధిలో పర్యటిస్తూ ఆక్రమణలు, అనధికార కట్టడాలను నిరోధించడంతోపాటు ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపడుతున్నది లేనిది పర్యవేక్షించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ,ప్రైవేటు స్థలాలను గుర్తించాలని, భవన నిర్మాణదారులు నూతన నిర్మాణాలు చేపట్టినప్పుడు ఆ భవనానికి గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలు, మెటీరియల్ వెయ్యకుండా చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.137 రద్దు చేయాలి

## ఆందోళన ఉధృతం చేస్తాం.. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కృష్ణమూర్తి



విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

ఆర్టీసీ ఆస్తులు కాపాడుకునేందుకు ఆర్టీసిలోని అన్ని సంఘాలు ఉద్యమంలో భాగస్వామంయం కావాలని ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి జి కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. మంగళవారం దాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నడిబోడ్డున ఉన్న ఎ పి యస్ ఆర్ టిసి గవర్నర్‌పేట 1, 2 డిపోలు పాత బస్టాండుకు సంబంధించిన మెఉత్తం 4×15ఎకరాలు స్థలం విలువ సుమారు 400కోట్ల రూపాయలు విలువ చేస్తుందన్నారు. లులూ షాపింగ్ మాల్‌ను నగర శివారు ప్రాంతాలలో ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్టీసీ స్థలాలను ప్రైవేట వ్యక్తులకు దారాదత్తం చేయడమంటే సంస్థను ప్రైవేట్ పరం చేయడమేనని ఉద్యోగస్తులు భావిస్తున్నందున ప్రజా సంఘాలు, ఉద్యోగులు కలిసిఉద్యమాలు బాట పట్టకముందే జీఓ నెం.137 రద్దు చేయాలని కోరారు. ఆర్టీసిని కాపాడుకునేం దుకు రాష్ట్ర నాయకత్వం నుంచి ఏ పోరాటాలకు పిలుపు ఇచ్చినా సిద్ధంగా ఉన్నామని జిల్లా అధ్యక్షులు కె ఎస్ ఎస్ మూర్తి అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్‌వి రామారావు, జోనల్ జాయంట్ సెక్రటరీ యుఎస్ నారాయణ జోనల్ ట్రెజరర్, జి తాతాలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్ శంకరరావు జిల్లా ట్రెజరర్ కె ఎస్ ఎమ్ ఎస్ స్వామి జిల్లా జాయింట్ సెక్రటరీ వివి రావు పాల్గొన్నారు.



# 9న ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మన్యుసూక్త హెూమం

విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త

స్థానిక మెయిన్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శ్రావణపౌర్ణమినాడు ఉదయం 9గంటలకు మాన్యుసూక్త హెూమం హెూమం జరుగునని దేవాలయం కార్యనిర్వహణాధి కారి అల్లు జగన్నాధరావు తెలిపారు. రుసుము 516, ప్రతి నెల పౌర్ణమి తిథి నాడు మన్యుసుక్త హెూమం జరుగునని తెలిపారు. ఈ పూజ హెూమం ఫలితం నరగోషా శత్రుగోషా ఋణబాధ, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగునని తెలిపారు.



# మా స్థలాలను కాపాడుకోవడమే ధ్యేయం

గాజువాక,ఆగష్టు 05,ప్రభాతవార్త

జీవీఎంసీ 86 వ వార్డు కూర్మన్నపాలెం శివారు మాతృశ్రీ నగర్ లే అవుట్ లో కొద్ది రోజులుగా స్థలాలు ఆక్రమణ అంటూ వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మాతృశ్రీ నగర్ సర్వే నంబర్ 27లోని పలువురు బాధితులు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.1984లో సొసైటీ ద్వారా తాము ఇక్కడ స్థలాలు కొనుగోలు చేశామని అప్పటి నుంచి అనేక అవరోధాలు ఎదురవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.తమ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఉండడం కోసం షెడ్డుల నిర్మాణం చేపట్టామని అయితే ఈ విషయంలో కూటమి నేతల ప్రమేయం ఉందం టూ వస్తున్న వార్తలను ఖండించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించామంటూ చేస్తున్న దుష్ప్రచారం తమను బాధించింది అన్నారు. ఇక్కడి సమస్యను ప్రజా ప్రతినిధులతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళామని తెలిపారు. దీని కోసం న్యాయ పోరాటం చేస్తున్నామని చెప్పారు. బాధితులు టి.వెంకటరావు, ఎస్.వరప్రసాద్, పి.అప్పారావు, కెఎస్ఎన్ గుప్త, కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

# ఆటోనగర్ నుంచి షీలానగర్ హైవే వరకు రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని మేయర్‌కు వినతి



గాజువాక,ఆగష్టు5,ప్రభాతవార్త

ఆటోనగర్ నుంచి షీలానగర్ హైవే వరకు రోడ్డు నిర్మాణం కోసం 2 కోట్లు నిధులు కేటాయించాలని విశాఖ నగర మేయర్ పీలాశ్రీనివాసరావుకు 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రోడ్డు గుండా నిత్యం ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ రోడ్డును పూర్తిగా వెడల్పు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరుతూ రాబోయే కౌన్సిల్ సమావేశం లో ఈ అంశాన్ని చెప్పించాలిని కోరుతూ మేయర్ పీలా శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేసినట్లు కాకి గోవింద రెడ్డి తెలిపారు.

# విజయవంతంగా రోబోటిక్ మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సలు



అరిలోవ, ఆగస్టు 5, ప్రభాతవార్త

కేవలం 12 గంటల్లోనే పది రోబోటిక్ టోటల్ మోకాల మార్పిడి శస్త్ర చికిత్సలను కేర్ ఆస్పత్రిలో విజయవంతంగా పూర్తి చేశారు. వీటి నన్నిటిని అత్యాధునిక వెలిస్ రోబోటిక్ సిస్టం సహాయంతో, సర్జికల్ మారథాన్‌కు చీఫ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జన్ డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి నాయకత్వంలో ఇన్ని మోకాల మార్పిడి శస్త్ర చికిత్సలు జరగడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. ఈ సందర్భంగా డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ రోబోటిక్ టెక్నాలజీ వల్ల శస్త్ర చికిత్స ఇంకా కచ్చితంగా రోగులకు అనుకూలంగా మారిందని, మా వైద్య బృందం నైపుణ్యం ఈ ఆధునిక సాంకేతికత మేళవింపు వల్ల పదిమంది రోగులు తక్కువ నొప్పితో త్వరగా కోలుకొని వారు తిరిగి విధుల్లోకి హాజరు కాగలిగారు. డా.రఘు యలవర్తి, డాక్టర్ రాజు నాయుడు, డాక్టర్ అజయ్ శస్త్ర చికిత్స ప్రమేయంతో పాటు రోగి ట్రాకింగ్, శస్త్ర చికిత్స అనంతరం సంరక్షణలో కీలకపాత్ర పోషించారన్నారు. ఇది రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్సలో కొత్త దిశగా ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.



# కార్పొరేటర్ నాగేశ్వరావు చొరవతో విద్యుత్ వెలుగులు

గాజువాక, ఆగష్టు 5, ప్రభాతవార్త

జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసి కాలనీ 34వ లైను గుండా సరిగా స్తంభాలు వైరింగ్ లేకపోవడం వల్ల ఆ ప్రాంత ప్రజలు తరచూ విద్యుత్ సమస్యలు ఎదురుకొం టున్నారు. దీంతో ఈ సమస్యను 40వ వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరావు ఏపీఇపిడిసిఎల్ మల్కాపురం విద్యుత్ కార్యాలయం ఎఇ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం ఆ ప్రాంతంలో ఉన్న ఐరన్ స్తంభాలు తీసి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలు వేసి కొత్త వైర్ల వేయడం జరిగింది. ఆ ప్రాంతం ప్రజలు ఇబ్బంది పడకుండా స్పందించిన కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావుకు అక్కడ ఉన్న ప్రజలు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు బాలు అప్పారావులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకుందాం..



విశాఖపట్నం, ఆగస్టు 5 ప్రభాతవార్త

విశాఖపట్నం నోవాటెల్ హోటల్‌లో రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన విశాఖ పట్నం పోర్ట్, కస్టమ్స్ అధికా రులతో సమీక్ష సమావేశం జరిగింది. మంత్రి మాట్లాడు తూ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బియ్యం అక్రమ రవాణాను ప్రణాళిక బద్ధమైన చర్యల తో అడ్డుకోవాలని స్పష్టం చేశారు. ఈ దిశగా విశాఖపట్నం పోర్ట్ అధికారులు, కస్టమ్స్ అధికారులు, సివిల్ సప్లై శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. "ప్రజలకు అందించే సబ్సిడీ బియ్యం మళ్లింపుకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సరిహద్దులు, పోర్టులు, రవాణా మార్గాల వద్ద పటిష్ట తనిఖీలు చేపట్టాలి" అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సివిల్ సప్లై కమిషనర్, విశాఖపట్నం పోర్ట్ చైర్మన్, సెక్రటరీ, కస్టమ్స్ విభాగం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైద్య పరీక్షల ద్వారా తెలియని వ్యాధులను మొదటి దశలో గుర్తిస్తున్నాం

## పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం క్షీణించకుండా అరికట్ట గలుగుతున్నాం.. -విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి - కేజీహెచ్ వైద్యులచే విశాఖ సిటీ పోలీసులకు యాన్యువల్ వైద్య పరీక్షలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పోలీసు కమీషనర్ దా.శంఖ బ్రత బాగ్చి చొరవతో కేజిహెచ్ ఆసుపత్రి సూపరంటెండెంట్, ఆంధ్ర మెడికల్ కాలేజీ ఇతర వైద్యుల సహ కారంతో యాన్యువల్ హెల్త్ చెకప్-2025వ సంవత్సరనకు గానూ నగర పోలీసు సిబ్బందికి మంగళవారం నుండి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ప్రారంభిం చారు. సుమారు 2700 మంది పోలీసు సిబ్బందికి అన్ని రకముల వైద్య పరీక్షలు ఈనెల ఆఖరులోగా ప్రతి రోజూ 150 మందికి మెడికల్ చెక్ అప్ చేయుటకు తగు ఏర్పాట్లు చేశారు. మంగళవారం నిర్వహించిన వైద్య పరీక్షలకు సుమారు 150 మంది సిటీ పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. పోలీసు కమిషనర్ మాట్లాడుతూ కేజీహెచ్ వైద్యులు సిటీ పోలీసుల వైద్య పరమైన అన్ని సేవలను పూర్తిస్థాయిలో అందిస్తున్నారని అన్నారు. 2024 సంవత్సరంలో వార్షిక మెడికల్ చెక్ అప్ చేయనప్పుడు విశాఖపట్నం సిటీ పోలీసులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా మెడికల్ చెక్ అప్ చేయదానికి పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈ మెడికల్ టెస్ట్ వల్ల చాలా మంది పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ముందుగా తెలియని వ్యాధులను మొదటి దశలో గుర్తించి తద్వారా వారి ఆరోగ్యము మరింతగా క్షీణించ కుండా అరికట్టగలిగామని అన్నారు, సిబ్బంది పూర్తిస్థాయిలో కోలుకోవడానికి, వారి కుటుంబం ఆరోగ్య సమస్యలతో ఆర్థికపరమైన ఇబ్బందులు పడకుండా ఉండడం జరిగిందని తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా పోలీసు సిబ్బందికి తాను స్వతహాగా వైద్య విద్య అభ్యసించిన వ్యక్తిగా మరికొన్ని అదనపు పరీక్షలు కూడా చేయవలసిందిగా కేజిహెచ్ వారికి రిక్వెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు.పోలీసు కుటుంబ సభ్యులకు, ఎటువంటి సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని సిపి తెలిపారు.ఈ మెడికల్ పరీక్షలు ప్రతిరోజు ఉదయము 9గంటల నుంచి ఆ రోజు పరీక్షలు పూర్తయ్యే వరకు జరుగుతాయని ప్రభుత్వ శెలవు దినాలలో మెడికల్ పరీక్షలు నిర్వహించరని, ముఖ్యంగా సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో ఈ పరీక్షలు పూర్తి చేయడానికి అవసరమైన దానికంటే ఎక్కువ మంది వైద్య సిబ్బందిని, పోలీస్ శాఖ తరపున ఒక ప్రత్యేకమైన టీంను సీపీ చొరవతో ఏర్పాటు చేశారు. కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరంటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, డాక్టర్ సంధ్యారాణి, ప్రిన్సిపల్ ఆంధ్ర మెడికల్ కాలేజ్, డాక్టర్ రాధాకృష్ణ, డిప్యూటీ సూపరిండెంట్ కేజీహెచ్, డాక్టర్ శ్రీహరి సిఎస్ఆర్ఎంఓ కే.జి.హెచ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Guggilapu Rupa Santoshi Devi W/o Uday Kumar Guggilapu previously called as Sana Rupa Santoshi Devi, resident of F.L.no-502, Bellow Apartment, Verma Complex, Murali Nagar, Visakhapatnam. Now changed my name from Sana Rupa Santoshi Devi to Guggilapu Rupa Santoshi Devi. Henceforth i will be called as Guggilapu Rupa Santoshi Devi for all purpose.
(Ro.No.17347)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ వివాన్ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు : శ్రీమతి మధు కొచ్చర్, షాపు నెం.4, సెక్టార్-2, షాపింగ్ కాంప్లెక్స్, స్టీల్‌ప్లాంట్, ఉక్కునగరం, విశాఖపట్నం-530032. శ్రీమతి మధు కొచ్చర్, భర్త : విజయ్ కొచ్చర్, డి.నెం.9-8-143, జోగవానిపాలెం, శ్రీకన్య థియేటర్ వెనుక, గాజువాక, విశాఖపట్నం. శ్రీ విజయ్ కొచ్చర్ (హామీదారు), తండ్రి: హీరాలాల్ కొచ్చర్, డి.నెం.9-8-143, జోగవానిపాలెం, శ్రీకన్య థియేటర్ వెనుక, గాజువాక, విశాఖపట్నం.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.24-06-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.24-06-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,69,00,365/- (అక్షరాల ఒక కోటి అరవై తొమ్మిది లక్షల మూడు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.25.06.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.29.08.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.04-09-2022న (ఈనాడు : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.24-06-2022 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం-531021, పరవాడ మండలం, కలపాక పంచాయితీ, కలపాక గ్రామం, సర్వే నెం.134/8 లోని 2879.80 చ॥గ॥లు లేదా ఎ.0.59½ సెంట్లు నివాస భూమి మరియు అందు నిర్మించిన భవనం గాజువాక జెఎస్ఆర్ఓ వద్ద రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం.4713/2016 ప్రకారం శ్రీ విజయ్ కొచ్చర్, తండ్రి : శ్రీ హీరాలాల్ కొచ్చర్ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: శ్రీ గుర్రం మూలయ్య మరియు ఇతరులకు చెందిన స్థలం, పడమర: శ్రీ గుర్రం ధర్మయ్య మరియు ఇతరులకు చెందిన స్థలం, ఉత్తరం: రోడ్డు.

తేది: 30-07-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# అరకులోయలో ఆదివాసి యువగళం జీపు జాతా, ర్యాలీ

**అరకులోయ, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆదివాసి యువ గళం జీపు జాత మంగళవారం అరకులోయ కు చేరుకుంది. దీనిలో భాగంగా మండల కేంద్రంలో బారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ ఆదివాసి నిరుద్యోగులు ఆధ్వర్యంలో, ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బుజ్జిబాబు అధ్యక్షతన మానవహారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్, ఆదివాసీ నిరుద్యోగులసంగంజిల్లా కన్వీనర్ సత్యనారాయణ లు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో 50 శాతం రిజర్వేషన్ వద్దు, ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులన్నీ ఆదివాసులకే ఇస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలో 96 శాతం పైగా ఆదివాసులున్నారని, అయితే ఆదివాసీలకు ఆరు శాతం రిజర్వేషన్ కల్పించడం చాలా దారుణమని అన్నారు. ఆదివాసీలకు ఆగస్టు 9వ తేదీన 100 శాతం ఉద్యోగాలు గిరిజనులకే కేటాయిస్తామని ప్రకటించకపోతే భవిష్యత్తులో ఉద్యమం తీవ్రంగా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. గిరిజన గురుకులాల్లో 11 వందలకు పైగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు గాను, ఆదివాసులకు 42 పోస్టులు కేటాయించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఆగస్టు 8 వ తేదీన పాడేరు ఐటిడిఏలో జరిగే మహాధర్నా కు జిల్లాలో ఉన్న యువత, నిరుద్యోగులు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచారు. ఈ




కార్యక్రమంలో జీపు జాత రథసారథులు. ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్య నారాయణ, ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కోకన్వీనర్ భాను, సిహెచ్‌రావు, నిరుద్యోగులు సంఘం జిల్లా నాయకులు ,వంతల రాజాంనాయుడు, ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు గాసి, అప్పలస్వామి, ఎస్ ఎఫ్ఐ జిల్లా నాయకులు ఐసుబాబు గిరిజన గురుకులం ఉపాధ్యాయా సంఘం జిల్లా నాయకులు కొండబాబు చంద్రు పడాల్ కళాశాల విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## గిరిజన యువత ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలి: సిఐ గౌరీశంకర్

**రాజవొమ్మంగి, అగస్టు 5, ప్రభాతవార్త**



గిరిజన యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గౌరీశంకర్ అన్నారు. మంగళవారం చికిలింత పంచాయితీ దుర్గానగర్ గ్రామంలో జడ్డంగి అడిషినల్ ఎస్.ఐ విజయ్ కుమార్ ఆధ్వరంలో పోలీసు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా సి. ఐ గౌరీశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీ చిన్న ఉద్యోగ అవకాశాలల్లో పోటీ పడి సాధించడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. ఉద్యోగాలను ఇప్పిస్తామని డబ్బులు అడిగితే ఇచ్చి మోసపోవద్దని అన్నారు. గంజాయి, సారా, డ్రగ్స్ జోలికి వెళ్ళవద్దని సూచించారు. ఆన్ లైన్ అప్పులు చేసి మోసపోవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో సి. ఐ. గౌరీశంకర్, అడిషినల్ ఎస్.ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్స్ సుబ్బారావు, విజయ్ కుమార్, సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

## 28 గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**- జాతీయ రహదారి మేనేజింగ్ డైరెక్టర్, ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు**

**రాజవొమ్మంగి, ఆగస్టు 5, ప్రభాతవార్త**



రంపచోడవరం మండలం ఐ. పోలవరం నుండి కాకరపాడు వరకూ జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి పనుల ఎస్. ఆర్. సి మేనేజింగ్ డైరెక్టర్ అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పుట్టినరోజు సందర్బంగా వేడుకలను మంగళవారం నిర్వహించారు. దాకరాయి గ్రామానికి చెందిన 28 గిరిజన కుటుంబాలకు నిత్యావసర వస్తువులను భరత్, గంగాదర్, అనీష్ పంపిణీ చేశారు.

## పాడేరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు..?

**- సిఎం చంద్రబాబు రాక**

**పాడేరు, ఆగస్టు 5, ప్రభాతవార్త**



ఈ నెల 9వ తేదీన జరగను న్నప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండలంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తుంది.దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది.ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్టు విశ్వసనీయ సమాచారం.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేలా జిల్లా యంత్రాంగం మండలంలో అనుకూలంగా ఉండే స్థల పరిశీలన చేస్తున్నట్టు తెలిసింది.ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు సంబంధించిన సభా వేధక ఏర్పాటుపై మండలంలో వంతాడపల్లి, కిండంగి,లగిశపల్లి, డల్లాపల్లి ప్రదేశాలని జిల్లా యంత్రాంగం పరిశీలించింది.ఐతే సభావేదిక ఇంకా ఎక్కడ ఏర్పాటు చేయాలనేది నిర్ణయించలేదు.ఈ నెల6వ తేదీన (బుదవారం) సి ఏం ఓ నుండి సిఎం టూర్ ఇంచార్జి పాడేరులో పర్యటించి సభావేదిక స్థలాన్ని ఖరారు చేయనున్నట్లు తెలిసింది.సిఎం చంద్రబాబు అల్లూరి జిల్లా లో పర్యటిస్తారని అనుకున్నా వాతావరణం అనుకూలించకపోవడంతో వాయిదా పడుతూ వస్తూ ఉంది.ఈ సారి ఖచ్చితంగా సి ఏం పాడేరు పర్యటన ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

## కృష్ణాపురం గ్రామంలో అక్రమ మైనింగ్‌పై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు

**పద్మనాభం, ఆగస్టు 5, ప్రభాతవార్త**



మండలంలో కృష్ణాపురం గ్రామంలో సర్వేనెంబరు 74/1లో అక్రమంగా మైనింగ్ చేస్తున్న మొకర నాగరాజు, మొకర గౌరినాయుడులపై చర్యలు తీసుకోవాలని ఇదే గ్రామానికి చెందిన టి రమేష్, బోలె అప్పలనాయుడు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీభవాని అండదండలతో ఈ అక్రమ మైనింగ్ లో మందుగుండు ఉపయోగించి బ్లాస్టింగ్ చేసి నల్లరాయిని తరలిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రతి రోజు ఐదు నుండి ఎనిమిది లారీల రాయిని అక్రమంగా తరలించినట్లు తెలిపారు. అయితే ఇరవై నుండి ముప్పై అడుగుల లోతు తవ్వడం వల్ల మూగ జీవులకి, పశువుల కాపర్ల ప్రాణాలకి ముప్పు ఉంటుందని ఫిర్యాదురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ మైనింగ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## భక్తులకు సంతృప్తి కలిగించే విధంగా సేవలందించాలి: ఈ.ఓ త్రినాధరావు

**సింహాచలం, ఆగస్టు 5, ప్రభాతవార్త**



శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాథ రావు అప్పన్న నిత్య అన్న ప్రసాదాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులతో నేరుగా మాట్లాడి, అన్న ప్రసాదం రుచి, నాణ్యత గురించి ఆరా తీశారు. భక్తులు అన్న ప్రసాదం చాలా బాగుందని చెప్పడంతో ఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, భక్తులకు వడ్డించే సాంబార్, మజ్జిగ, కూరలను ప్రత్యేకంగా పరిశీలించి రుచి చూశారు. అన్న ప్రసాదం నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులకు స్పష్టం చేశారు. భక్తులు ఆలయానికి వచ్చినప్పుడు వారికి సంతృప్తి కలిగేలా సేవలు అందించాలని, అంతేకాకుండా, అన్న ప్రసాదం మొదటి పంక్తిలో ఉన్న భక్తుడి నుంచి చివరి పంక్తిలో ఉన్న భక్తుడి వరకు ఒకే రకమైన నాణ్యతతో ఉండేలా చూడాలని సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు త్రినాధ రావు సహాయ కార్య నిర్వహణ అధికారి రమణమూర్తికి ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో అన్న ప్రసాదం నాణ్యతపై భక్తులు సంతృప్తిగా ఉన్నారని తెలుసుకుని ఈఓ వేంద్ర త్రినాధరావు హర్షం వ్యక్తం చేశారు. కమీషనర్ ఆదేశాలు తో లడ్డు తయారు చేసే విధానం విజయవాడ దుర్గ గుడి తరహా లో చేయాలి అని ఆదేశాలు జారీ చేశారు. 10 కేజీ ల శెనగపిండి, 6 కేజీల నెయ్యి, 20 కేజీ ల పంచదార తో చేసినట్లయితే 510 లడ్డూలు సమకూరుతాయనిఅన్నారు. త్వరలో కళ్యాణం లడ్డు 400 గ్రాములు భక్తులు కి అందుబాటులోకి తీసుకొని వస్తాం అని అన్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీ పట్టివేత

**అనకాపల్లి, ఆగస్ట్ 5, ప్రభాతవార్త**




అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీని మునగపాక పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఉమ్మలాడ గ్రామం దగ్గర అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారు అనే పిర్యాదు పై ఏపీ35 వై 27 79 అనే నెంబర్ గల లారీ పట్టుకుని మైన్స్ అండ్ జియాలజి డిపార్ట్మెంట్ కి తగుచర్య నిమిత్తము పంపడమైందని ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.137 రద్దుచేయాలి

**- ఆందోళన ఉదృతం చేస్తాం - ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కృష్ణమూర్తి**

**విశాఖపట్నం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ఆర్టీసీ ఆస్తులు కాపాడుకునేందుకు ఆర్టీసిలోని అన్ని సంఘాలు ఉద్యమంలో భాగస్వామయం కావాలని ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి జి కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. మంగళవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నడిబోడ్డున ఉన్న ఎ పి యస్ ఆర్ టిసి గవర్నర్‌పేట 1 , 2 డిపోలు పాత బస్టాండుకు సంబంధించిన మొఉత్తం 4.15ఎకరాలు స్థలం విలువ సుమారు 400కోట్ల రూపాయలు విలువ చేస్తుందన్నారు. లులూ షాపింగ్ మాల్‌ను నగర శివారు ప్రాంతాలలో ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్టీ సీ స్థలాలను ప్రైవేట వ్యక్తులకు దారాదత్తం చేయడమంటే సంస్థను ప్రైవేట్ పరం చేయడమేనని ఉద్యోగస్తులు భావిస్తున్నందున ప్రజా సంఘాలు, ఉద్యోగులు కలిసిఉద్యమాలు బాట పట్టకముందే జీఓ నెం. 137 రద్దు చేయాలని కోరారు. ఆర్టీసి ని కాపాడుకునేందుకు రాష్ట్ర నాయకత్వం నుంచి ఏ పోరాటాలకు పిలుపు ఇచ్చినా సిద్ధంగా ఉన్నామని జిల్లా అధ్యక్షులు కె ఎస్ ఎస్ మూర్తి అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్ వి రామారావు, జోనల్ జాయంట్ సెక్రటరీ యు ఎస్ నారాయణ జోనల్ ట్రెజరర్, జి తాతాలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్ శంకరరావు జిల్లా ట్రెజరర్ కె ఎస్ ఎమ్ ఎస్ స్వామి జిల్లా జాయింట్ సెక్రటరీ వివి రావు పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

**- సిపిఎం డుంబ్రిగూడ మండల కమిటీ డిమాండ్**

**డుంబ్రిగుడ రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త**



స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్బి పోతురాజు మీడియాతో మాట్లాడుతూ కరెంటు స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు. ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ప్రస్తుత విధ్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్మాట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించారనీ, అధికారంలో వచ్చిన తర్వాత అదానీ కంపెనీకు వత్తాసు పలకడం వెనుక రహస్యం ఏమిటనీ ప్రశ్నించారు. నాడు పగలకొట్టు, నేడు తెచ్చి పెట్టు అన్నట్టు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. స్మాట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలనీ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒప్పందాని రద్దు చేయాలన్నారు. ఒప్పందాని రద్దు చేసేవరకు ప్రజలందరూ వ్యతిరేకించాలనీ సిపిఎం పార్టీ డుంబ్రిగుడ మండల కమిటీ పిలుపు నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డుంబ్రిగూడ మండల నాయకులు పాంగి. సురేష్ కుమార్, తామర్ల సూర్యనారాయణ, పాంగి. సత్యనారాయణ, గెమ్మిలి. మహేష్,కోటి, ఎస్. గుర్మిసింగ్, దేవగున్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న జరిగే చలో విజయవాడ విజయవంతం కోరుతూ గోడ పత్రిక ఆవిష్కరణ

**- విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయండి సిఐటియు డిమాండ్**

**అరకులోయ, ఆగస్టు 5, ప్రభాతవార్త**



విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఏడవ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు అల్లూరి జిల్లా కమిటీ కార్మికులను విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం అరకులోయ గిరిజన సంఘం భవనంలో గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం నిరంజన్ అధ్యక్షతన జరిగిన కార్మికుల సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని అన్నారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, బేసిక్ పే 46 రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేయిడ్ హాలిడే ఎలిమెంట్స్ బకాయిలు తక్షణమే చెల్లించాలని అన్నారు. 2022 పిఆర్సి బకాయిలు చెల్లించాలని అన్నారు. కంప్యూటర్ ఆపరేటర్స్ ఇతర సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ 10 లక్షల రూపాయలు చెల్లించాలని, కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. పథకం ప్రకారం విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటుకరించాలని కేంద్రం కుట్ర చేస్తుందని దీంట్లో భాగంగానే ఆదాని సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధంగా చేస్తుందని తెలిపారు. విద్యుత్ రంగం ప్రైవేటుకరణ జరిగితే సామాన్యులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని, అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభి, దాసు, మంగరాజు, అప్పలరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## 85 వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మికి రాఖీ బంధన్ కట్టిన బ్రహ్మకుమారి మాధురి

**అగనంపూడి ప్రభాతవార్త**



వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ఇంటి వద్ద బ్రహ్మకుమారి అగనంపూడి నాయకులు వెళ్లి ఆమెకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని లోక కళ్యాణ నిమిత్తం బ్రహ్మకుమారీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. దివ్య జ్యోతి భవన్ ఇన్చార్జ్ బి కే రాము కోటి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ 85 వార్డు టిడిపి నాయకులు గంతకోరు అప్పారావు, కొర్రయి జగదీష్, కసిపల్లి శ్రీనివాసరావు, బి వి సుబ్బారావు రాజు,గంతకొరు సత్యవతి పాల్గొన్నారు. 79 వ వార్డు పరిధి అగనంపూడి జాబిలి హిల్స్ కాలనీలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రక్షాబంధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం బ్రహ్మకుమారి ఇన్చార్జ్ శివ లీల అక్కయ్య, గాజువాక ఇన్చార్జ్ మనీ అక్కయ్య, అగనంపూడి ఇన్చార్జ్ భవాని అక్కయ్య సోదరీమణులు స్థానిక 79వ సీనియర్ మహిళా నాయకురాలు గొల్లవిల్లి కనక భవాని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్షాబంధనం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

## ట్రూ అప్ ఇంధన సర్దుబాటు చార్జీలను తక్షణమే రద్దుచేయాలి

**చోడవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త**




ట్రూ ఆఫ్ ఇంధన సర్దుబాటు చార్జీలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం చోడవరం విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య,నవ యవ సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా చేసి ఏఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ ససందర్భంగానవ యువ సమాఖ్య రాష్ట్ర నాయకులు ఎన్. భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వ ఆదేశిత విధానాల్లో భాగంగా విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేస్తున్నది. “మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని, స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టండి“అని పిలుపిచ్చిన కూటమి నాయకులు నేడు అధికారంలోకి వచ్చాక ఊసరవెల్లి రంగులు మార్చినట్టు మాట మార్చి, గత ప్రభుత్వ విధానాల్నే అమలు చేస్తున్నాయన్నారు. ట్రూఅప్,ఇంధన సర్దుబాటు పేరుతో గతంలో వాడిన విద్యుత్‌కు ఇప్పుడు చార్జీల భారాలను వేస్తున్నది. కరెంట్ చార్జీలు పెంచడం, స్మార్ట్ మీటర్లు బిగించడం విద్యుత్ వినియోగదారుల అందరికి అనగా వర్తక, వాణిజ్య, పరిశ్రమ, వ్యవసాయం, చిన్న, మధ్య తరహా, గృహస్తులు అందరికీ ప్రమాదకరమైన చర్య. స్మార్ట్ మీటర్ల బిగింపుకు అయ్యే ఖర్చు కూడా ప్రజల నెత్తినే వేస్తారన్నారు. సింగల్ ఫేస్ కు 9వేలు, త్రీ ఫేస్ కు 18వేలు చొప్పున అయ్యే ఖర్చును 93 నెలల పాటు విద్యుత్ వినియోగదారులందరి నుండి వసూలు చేయబోతున్నారనీ, గత నాలుగు దశాబ్దాలుగా విద్యుత్తు వినియోగం విస్తరించి, ప్రజలకు ఒక నిత్యవసర వస్తువుగా మారిందన్నారు.ఈ క్రమంలోనే పాలకులు విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకరిస్తూ,నేడు విద్యుత్ సంస్కరణల పేరుతో ఆ విధానాలను దేశవ్యాప్తంగా వేగవంతం చేస్తున్నారని అన్నారు. ఏ ఐ ఎఫ్ టి యు నాయకులు అయితిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు లాభాలను చేకూర్చి, ప్రజలపై భారాలను మోపేందుకే ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓ.లక్ష్మీ కుమారి, కసిరెడ్డి గౌరీ శంకర్ మాస్టారు, ఏడువాకరాజు, షేక్ రహీం, కొండబాబు, యు. కన్నయ్యమ్మ రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

## అనర్హులుగా ఉన్న ఏడులక్షల మంది రైతులను అర్హులుగా చేర్చి అన్నదాత సుఖీభవ వర్తింప జేయాలి

- రైతుల బకాయిలు కూటమి ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి
- వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చైర్పర్సన్ శుభద్ర,ఎమ్మెల్యే రెగం మత్యాలింగం,మాజీ ఎంపీ మాధవి,మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, అల్లూరి జిల్లా జెసికి వైసిపి ప్రజా ప్రతినిధులు వినతి

**పాడేరు, ఆగస్ట్ 5,ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ వర్తింపజేయాలని..అనర్హత పేరుతో తొలగించిన 7 లక్షల రైతులను అర్హులుగా చేర్చి అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు అందించాలని వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాజీ సిఎం జగన్ ఆదేశాలు మేరకు రైతుల సమస్య లపరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్ గౌడకు పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే,ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నేతృత్వంలో జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం,మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి,రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి పార్టీ శ్రేణులతో కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్యాయం చేశారన్నారు.వై సీ పీ ప్రభుత్వంలో అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఇస్తే కూటమి ప్రభుత్వంలో 7 లక్షల మంది రైతులను అనర్హులుగా చేసి ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు.తక్షణమే 7లక్షల మంది రైతులను అర్హులుగా చేర్చి అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు అందజేయాలని భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.అలాగే కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రైతులకు కూటమి ప్రభుత్వం ఐదు వేల రూపాయలు మాత్రమే ఇచ్చారని మిగిలిన బకాయి డబ్బులు తక్షణమే ప్రభుత్వం చెల్లించాలన్నారు. రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు రైతులకు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ఉన్నప్పుడు రైతులకు విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉండేవన్నారు.కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసిందని భాగ్యలక్ష్మి ఆన్నారు. పిడువ్యవసాయం చేసిన గిరిజన రైతులకు 13,500 ఇచ్చి వారికి అడుకుందన్నారు.రైతులకు కూటమి ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందించి వారు పండించే పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి అన్యాయం చేసిందన్నారు. రైతులకు వైసిపి అండగా ఉంటుందన్నారు.రైతులకు విత్తనాలు, ఎరువులు అరకొరగా ఇవ్వడంతో ప్రైవేటు ఎరువులు, విత్తనాలు కోసం రైతులు ఆశ్రస్తున్నారన్నారు. అరకు మాజీ ఎంపీ మాధవి, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ రైతులందరికీ అన్నదాత సుఖీభవ వర్తింప జేయాలని తొలగించిన ఏడు లక్షల రైతులను అర్హులుగా చేర్చి అన్నదాత సుఖీభవ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,వై సీ పీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కూరుసా పార్వతమ్మ,పాడేరు వైస్ ఎం పీ పీ కు తుర్ల కనకాలమ్మ,ఎంపీటీసీలు సత్యవతి,పాడేరు మండల మహిళా అధ్యక్షురాలు ఊర్వశి, సీనియర్ నాయకు మినుములు కన్నాపాత్రుడు, పెదబయలు మండల ప్రెసిడెంట్ మజ్జి చంద్రబాబు, జిల్లా ఉత్ ప్రెసిడెంట్ గబ్బాడి శేఖర్, సీనియర్ నాయకులు కొండబాబు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వనుగు బసవన్న దొర తదితరులు పాల్గొన్నారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 8/5/2025 11:51 PM Page 1



## పరారీలో ఉన్న చీటింగ్ కేసు ముద్దాయి అరెస్టు

**చోడవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త**



గత 13 ఏళ్ళుగా గ్రామంలో ఉండకుండా పరారీలో ఉన్న ఒక చీటింగ్ కేసులో ముద్దాయి నౌడు ప్రసాద్ ఆలియాస్ లౌడ్ ప్రసాద్‌ను అరెస్టు చేసినట్టు చోడవరం పోలీసులు మంగళవారం తెలిపారు. ఎలమంచిలి మండలం లైన్ కొత్తూరు గ్రామానికి చెందిన ఈ ముద్దాయిని ఈ నెల నాలుగో తేదీ సాయంత్రం హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర కుమార్ కానిస్టేబుల్ అప్పలరాజులు వెంకన్నపాలెం జంక్షన్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు చెప్పారు.

## అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోకుండా బల్క్ డ్రగ్స్ ప్రజాభిప్రాయ సేకరణ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలో ఏర్పాటు చేయతలపెట్టిన బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కొరకు బుధవారం నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ మాట్లాడుతు గతంలో కాకినాడ ప్రాంతం తొండంగి ప్రాంతంలో దివిస్, బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయడానికి ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి అనుమతులు ఇస్తే ఆ అనుమతులు రద్దు చేయాలని, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు దివీస్, బల్క్ డ్రగ్స్ కంపెనీలు ఏర్పాటు చేయవద్దని లేఖలు వ్రాయడం జరిగిందన్నారు. ఈ లేఖ పై స్పందించిన చంద్రబాబు నాయుడు కూడా దివిస్, బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగిందన్నారు. అటువంటిది పాయకరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి ఎందుకు ఇక్కడ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, కేంద్ర ప్రభుత్వానికి లేఖ లు వ్రాయలేదని ప్రశ్నించారు. కాకినాడ ప్రాంతానికి ఒక న్యాయం, నక్కపల్లి ప్రాంతానికి ఒక న్యాయమా ఈ ప్రాంతంలో పర్యావరణం పాడైపోయి,ప్రజలు అనారోగ్యాల భారిన పడినా,ఈ ప్రాంతం డంపింగ్ యార్డ్ గా మార్చాలని చూస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం కోసం రూపొందించిన సామాజిక,పర్యావరణ ప్రభావిత నివేదిక అంతా తప్పులు తడకగా ఉందని వాస్తవాలు దాసి పెట్టి ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారని పర్యావరణ వేత్తలు, మేధావులు అభ్యంతరాలు తెలిపిన అవేమీ పరిగణనలోకి తీసుకోకుండా ఏక పక్షంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారని తెలిపారు. కాకినాడలో దివిస్,బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేసే సందర్భంలో ప్రతి పక్షంలో ఉన్నప్పుడు తొండంగి లో సభ జరిపి పోరాడిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నక్కపల్లిలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేస్తుంటే పర్యావరణ శాఖ మంత్రి గా ఉండి ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి కాకినాడ మీద ఉన్న ప్రేమ, నక్కపల్లి ప్రాంతం మీద ఎందుకు లేదు,ఈ ప్రాంతం ఏమై పోయినా ఈ ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. రేపు పోలీసులు పహారా లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అని దీనిని అడ్డు కొని తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.రాము,కె.బుజ్జి, ఎం.శ్రీను,జీ.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఒక పాము భయభ్రాంతులకు గురైన ఉద్యోగులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్దదొడ్డిగళ్ళు సచివాలయంలోకి ఒక్కసారిగా భారీగా ఉన్న రావడంతో ఉద్యోగులు భయభ్రాంతులకు గురయ్యారు. విషయాన్ని గమనించిన సచివాలయం ఉద్యోగులు గ్రామస్తులు సహకారంతో కార్యాలయంలోకి దూరిన పామును బయటికి రప్పించే ప్రయత్నం చేసి దాన్ని చంపేశారు. ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు.

## జెడిని సత్కరించిన "తోట"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మాజీ సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ ను ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ మర్యాదపరకంగా కలిశారు. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనను కలిసిన సందర్భంలో ఆయనను సత్కరించారు. ఆయనతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాసరావు ఉన్నారు.

## ఈనెల 30న విశాఖలో హెచ్ఆర్ఏసిఏ అవార్డుల ప్రధానోత్సవం

- సమాజసేవ చేస్తున్న వారిని గుర్తించడమే లక్ష్యం
- హెచ్ఆర్ఏసిఏ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కృష్ణకుమారి


**అరకులోయ, ఆగస్టు 5, ప్రభాతవార్త**



స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకుని సమాజంలో నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి ఈ నెల 30 వ తేదీ న విశాఖపట్నంలోని రామ టాకీస్ దగ్గరలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్ఏసిఏ) తరపున, నేషనల్ చైర్మన్ బోడ రాకేష్ నాయక్ నేతృత్వంలో అవార్డుల ప్రధానోత్సవం జరగనున్నట్లు హెచ్ ఆర్ ఏ సి ఏ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె కృష్ణ కుమారిలు తెలిపారు. మంగళవారం అరకులోయ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కృష్ణ కుమారి మాట్లాడుతూ వివిధ రంగాల్లో సమాజ సేవ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం ఉద్యోగులు, వ్యక్తిగతంగా సేవలు చేస్తున్న వారు, విద్య, వైద్య, కళలు, సాహిత్యం, పర్యావరణ పరిరక్షణ , సామాజిక సేవ, క్రీడలు, మీడియా, పరిశోధన తదితర రంగాల్లో మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని గుర్తించి, వారిని సత్కరించేందుకుగాను పంద్రా ఆగస్టు ను పురస్కరించుకొని అవార్డుల ప్రధానం చేస్తున్నట్లు తెలియజేశారు . అవార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అర్హులైన అభ్యర్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. హెచ్ ఆర్ఏసిఏ. ఓఆర్ జి వెబ్సైట్ ద్వారా ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమాజంలో అన్ని రంగాల్లో నిస్వార్ధ సేవ చేస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహించడం కోసం తమ సంఘం తరఫున అవార్డులు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మరింత సమాచారం కోసం 9441293705, 6281198723 అనే నెంబర్ లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు కొర్రా సింహాచలం, సభ్యులు పైడిరాజు, మత్స్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## గందవరం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన

**పద్మనాభం, ఆగస్టు 5, ప్రభాతవార్త**




మండలంలో గందవరం గ్రామంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై అంగనవాడీ కార్యకర్తలు తల్లులకి అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ తల్లిపాలు ప్రాధాన్యత, రసాయన రహిత ఆహారం, పోషణ,స్వచ్ఛత,వ్యాధినిరోధక శక్తి పెంపునకు అవసరమయ్యే ప్రకృతి వ్యవసాయ పంటలు ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

# మునగపాక పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**అనకాపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త**




అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మునగపాక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ధనుంజయ రావు, ఎస్సై పి.ప్రసాద రావు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు స్థితిని సమీక్షించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల ఫైళ్లను సవివరంగా పరిశీలించి, కోర్టు డిస్పోజల్ వేగవంతం చేయాలని, చార్జ్‌షీట్ దాఖలు చేసిన కేసుల్లో ట్రయల్ త్వరగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘాను పెంచాలని, ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అవగాహన కల్పించాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ వ్యవస్థలో ప్రతి కేసును ఎఫ్ఐఆర్ నుంచి కోర్టు డిస్పోజల్ వరకు పూర్తి వివరాలతో అప్డేట్ చేయాలని ఆదేశించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తదితర అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళల భద్రత కోసం మహిళా చట్టాలపై అవగాహన, శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు, మహిళలకు మేల్కొలిపే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో మమేకమై, ప్రతి పోలీసు నిబద్ధతతో, క్రమశిక్షణతో విధులను నిర్వహించాలని ప్రోత్సహించారు. గ్రామాల్లో అనుమానితుల కదలికలపై సమాచార సేకరణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో పరవాడ ఇన్చార్జి డిఎస్పీ బి.మోహన రావు, ఎలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ధనుంజయ రావు, మునగపాక ఎస్సై పి.ప్రసాద రావు సహా స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ కంపెనీని అభినందిస్తున్న గ్రామస్తులు


**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఊరు చుట్టూ తుప్పలు పెరిగి దోమలు వ్యాప్తి చెందడం వలన అనారోగ్యానికి గురవుతున్న గ్రామస్తులు పరిస్థితులు తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ కంపెనీ యాజమాన్యం ముందుకు వచ్చి మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు గ్రామంలో మంగళవారం గ్రామం చుట్టూ ఉన్న ముళ్ళ తుప్పలు పచ్చిక బయలును జెసిబి లు ఆధారంగా తొలగించే శుభ్రం చేశారు. ఈ విధంగా ముందుకు వచ్చిన ఆ కంపెనీ వారిని గ్రామస్తులతోపాటు గ్రామం మాజీ ఉప సర్పంచ్ సిరిపిల్లి అప్పలరాజు ఉప సర్పంచ్ పిక్కి కోదండరావ్ బంగారి బొంది దారులు దేవుళ్ళు అప్పారావు తదితరులు అభినందించారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, ఆగస్టు 5, ప్రభాతవార్త**



విజయవాడ లోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం వేద పండితులతో అశ్విరాదం పొందారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు.

## రైతులకు అందుబాటులో ఉంటా

- చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన "గుర్రం రామకృష్ణ"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ సబ్సిడీ పరంగా వారికి ప్రభుత్వ అందించే వ్యవసాయానికి సంబంధించిన పథకాలు అమలు చేసే విధంగా కృషి చేస్తూ సొసైటీని లాభాల్లో నడిపించేందుకు కృషి చేస్తానని సొసైటీ చైర్మన్ గుర్రం రామకృష్ణ అన్నారు మంగళవారం ఎస్. రాయవరం మండలం కొరుప్రోలు సొసైటీలో అట్టహాసంగా బాధ్యతలు చేపట్టారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు రామకృష్ణను తనతో పాటు సొసైటీ డైరెక్టర్లు కోన అప్పలరాజు లను సత్కరించారు. రైతులు ఏ నమ్ముకుని అయితే ఉన్నారో ఆ విధంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సూచనలు మేరకు పనిచేస్తానని ఇప్పటికే లాభాల్లో ఉన్న సొసైటీని మరింత లాభాల్లోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అర్హులైన రైతులకు సుమారు 20 లక్షల రూపాయలు రుణాలు పంపిణీ చేశారు. కూటమి నాయకులు దండు అచ్యుతరామరాజు, లాలం కాశీనాయుడు,కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం,వినోద్ రాజు, చించెలపు పద్దు, నల్లల వెంకటరాజు, తుంపాల నాగేశ్వరావు, వెలగ శ్రీను, కొప్పిశెట్టి కొండబాబు, దేవరపు రాజబాబు, వేచలాపు జనార్దన్, జానకి శ్రీను, యాళ్ల వరహాలు, చిక్కాల శ్రీను, పెద్దిరెడ్డి శ్రీను, ప్రత్తిపాటి సత్యనారాయణ, పల్లెల బుజ్జి, ఏరకయ్య, పోలిశెట్టి శ్రీనులు సత్కరించిన వారిలో ఉన్నారు.

## వ్యవసాయానికి ఆవ నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు

**చోడవరం, ఆగస్టు 5, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గ పరిధిలోగల రోలుగుంట మండలం కొమరవోలు ఆవ ద్వారా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు సాగునీరు విడుదల చేశారు. రైతుల వ్యవసాయ భూములలో పంటలు పండించడానికి వర్షాధారం సరిగా లేకపోవడంతో పంటలు ఎండి పోతున్నాయి. ఈ నేపథ్యంలో కొమరవోలులో ఉన్న ఆవ నుంచి నీటిని విడుదల చేయడంతో సుమారు 1600 వేల ఎకరాలకు సాగు నీరు అందనుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆవ ద్వారా సాగునీరు విడుదల చేసి పంటలను పండించుకోడానికి రైతులకు వీలు కలిగిందని తెలిపారు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు రైతుల ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## చెత్త సేకరించే సమయంలో ప్లాస్టిక్ కవర్లతో మంట పెడుతున్న శానిటేషన్ సిబ్బంది..

**ఎలమంచిలి, ఆగస్టు 5, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణములోని ప్రతిరోజు ఉదయం తడి చెత్త పొడి చెత్త ప్రజా ఆరోగ్య సిబ్బంది సేకరిస్తూ ఉంటారు. దీనిలో భాగంగా చెత్తను సేకరించేవారు వీధిలో కవర్లు ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లను తయారు చేసే వ్యర్థాలతో మంటలు పెడుతున్నారు. దీనివలన ఆ మంట తర్వాత వచ్చే పొగను పీల్చడం వల్ల అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందంటూ ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రజా ఆరోగ్య శాఖ అధికారులకు దృష్టికి తీసుకు వెళ్తున్న పట్టణంలో మాత్రం ఎక్కడబడితే అక్కడ చెత్తను మంట పెడుతున్నారు, ఇకనైనా ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నేడు బల్క్ డ్రగ్స్ పార్కు కోసం ప్రజాభిప్రాయ సేకరణ..

- ఏర్పాట్లు చేసిన ఏపీఐఐసీ..! భారీ బందోబస్తు.. డిఎస్‌పి శ్రీనివాస్
- అడ్డుకొని తీరుతాం: వైకాపా నేత "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పరిశ్రమల స్థాపన కోసం ఏపీఐఐసి నక్కపల్లి మండల కేంద్రంగా తాసిల్దార్ కార్యాలయంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కోసం బుధవారం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేశారు. ఇప్పటికే బల్క్ డ్రగ్స్ కు సంబంధించి లేఔట్ ఏర్పాటు పనులు వేగవంతంగా సాగుతున్నప్పటికీ మరింతగా బల్క్ ట్రాక్స్ పార్క్ విస్తరించే కార్యక్రమంలో భాగంగా ఏపీఐఐసి ఈ ప్రజాభిప్రాయ సేకరణ ను నిర్వహిస్తుంది. ప్రధానంగా మండలంలోని సిహెచ్ఎల్ పురం, జానకయ్యపేట, పెద్ద తీనార్ల, ఉపమాక, ఎన్. నరసాపురం గ్రామాలకు సంబంధించి భూసేకరణ చేయాల్సిన విషయం తెలిసినదే.! ఈ మేరకు భూసేకరణ చేస్తే ఎటువంటి పరిశ్రమలు వస్తాయి ఆ ప్రాంతంలో నివసించే ప్రజలకు పర్యావరణానికి సంబంధించి ఎటువంటి ఇబ్బంది కలగవ అనే విషయాన్ని తెలియజేసేందుకే ఈ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ ఏపీఐఐసీ అధికారులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ పరిస్థితులను నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి తో పాటు సిఐలు కే. కుమార్ స్వామి, ఎల్. రామకృష్ణ ,జి. అప్పన్న లతో కలిసి చర్చించారు. అనంతరం జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి ఏ ఏ గ్రామాలు ప్రజలు హాజరవుతున్నారు.. వారికి దండోరా ద్వారా సమాచారం తెలియజేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా నర్సీపట్నం డిఎస్ పి పోతిరెడ్డి శ్రీనివాస్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా జరిగేటట్లు ప్రజలు ప్రజా ప్రతినిధులు సంఘాల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు సుమారు 250 మంది బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరు ఎటువంటి అభిప్రాయాలు తెలియజేయాలన్న సామరస్య పూర్వకంగా తెలియజేయాలని కోరారు. వారితోపాటు డిప్యూటీ తాసిల్దార్ నారాయణరావు, ఏపీఐఐసీ అధికారి రవికుమార్, ఎస్సైలు సన్నిబాబు, విభీషణరావు, ట్రైనింగ్ ఎస్సై సాహిబ్ అంజుమ్ లు ఉన్నారు..

**ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటాం వైకాపా నేత:" వీసం"...**

బల్క్ డ్రగ్స్ పార్క్ కోసం తాసిల్దార్ కార్యాలయం కేంద్రంగా బుధవారం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ శాఖలను అడ్డుకొని తీరుతామని రాష్ట్ర వైకాపా నేత వీసం రామకృష్ణ తెలిపారు. నక్కపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల యొక్క అభిప్రాయాలు గౌరవించకుండా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం దారుణమని అది కూడా మండల కేంద్రంలో నిర్వహించడం సరైనది కాదని ప్రజల మధ్య నిర్వహిస్తే ప్రజల యొక్క అభిప్రాయం ఏంటో తెలుస్తదని అది గౌరవించకుండా ఈ విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని దీన్ని అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.

## దివ్యాంగులకు అండగా నిలుస్తున్న ఆ.. ఉపాధ్యాయుడు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎదుగుదలకు అంగవైకల్యం శాపం కాదని నీకు నేను తోడుగా ఉన్నానని ధైర్యం చెబుతూ ఆ దివ్యాంగుడకు ఆ గ్రామానికి చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు ఏడిద వెంకటరమణ అక్షరాలు నేర్పుతో అండగా నిలిచారు. మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు చెందిన గెట్టం బాలకృష్ణ అంగవైకల్యం తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన నీ ఎదుగుదలకు ఇది అడ్డు రాదు నీకు అక్షరాలు నేర్పుతానంటూ ధైర్యం చెప్పి బాలకృష్ణ కు అక్షరాలు నేర్పేందుకు సిద్ధమయ్యాడు. ప్రతిరోజు తన ఇంటికి వెళ్లి వెంకట్రావు తనతో పలు విషయాలు మాట్లాడి దగ్గరుండి అక్షరాలు నేర్పిస్తున్నాడు. వెంకట్రావు చేసిన ఈ ప్రయోగానికి పలువురు అభినందిస్తున్నారు.

## అన్నిటికంటే శ్రేష్టమైనది తల్లిపాలే: సూపర్వైజర్ "సత్యవతి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పుట్టిన బిడ్డకి ఎదిగే కొద్ది ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు చాలా ముఖ్యమని తల్లిపాలులో ఉన్న పోషక విలువలు ఎందులోనూ ఉండవని సూపర్వైజర్ సత్యవతి సూచించారు. నక్కపల్లి ఐసిడిఎస్ పిఓ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఎన్. నరసాపురం గ్రామంలో తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించారు. ఆ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లిపాల లో ఉన్న పోషక విలువలను వివరించారు. తల్లిపాలు పుష్కలంగా బిడ్డలకి ఇవ్వాలంటే గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషకాలతో కూడుకున్న ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. బిడ్డ పుట్టిన మరుక్షణమే తల్లిపాలు ఇవ్వడం వలన ఆ బిడ్డ ఎదిగే కొద్ది రోగనిరోధక శక్తి ఉంటుందని అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హాజరైన బాలింతలకు పలు చిత్రాల ద్వారా వివరించారు.

## ఉపాధ్యాయులకు సత్కారం

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలోని గోడిచర్ల ఉన్నత పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు సకిరెడ్డి వెంకటరమణ , రాపర్తి రాము లను ఎస్ఎంసి కమిటీ చైర్మన్,సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ పాఠశాలలో వారిచేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లు రమణ ఎంపీటీసీ నిట్లా గోవిందు, ఎస్ఎంసి చైర్మన్ లొండ జ్యోతి బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా కుమారిలు సత్కరించిన వారిలో ఉన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**ఎలమంచిలి, ఆగస్టు 5, ప్రభాతవార్త**

33/11 పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి పురుషోత్తపురం (పులపర్తి) ఫీడర్ పరిధిలో పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం రేపు అనగా గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ పులపర్తి, పి ఎన్ ఆర్ పేట, బయ్యవరం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



## కష్టపడినోళ్లకి పార్టీలో సముచిత స్థానం ఎమ్మెల్యే

బొబ్బిలి, ఆగస్టు 5, ప్రభాతవార్త

పార్టీ కోసం కష్టపడిన వారికి తెలుగుదేశం అధిష్టానం సముచిత స్థానం సమకూరుస్తుందని ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే.రంగారావు అన్నారు. మంగళ వారం స్థానిక ఏఎంసి ఆవరణలో నూతనంగా ఎంపికైన ఏఎంసీ చైర్మన్ నర్సిపల్లి వెంకట్ నాయుడు నిదర్శన మని అన్నారు. మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నర్సిపల్లి వెంకట నాయుడు ఎంపిక చేయడం నా ధర్మం అని ఎమ్మెల్యే ఆర్‌వి ఎస్‌కే రంగారావు అన్నారు. ఏఎంసీ చైర్మన్ నర్సిపల్లి వెంకటనాయుడు మాట్లాడుతూ నేను రాజకీయాల్లోకి వచ్చిన నుంచి టెన్త్ జయప్రకాష్ కొనసానంలో పెరిగానని అన్ని ఆయన వద్దే నేర్చుకున్నానని ఇప్పటికి కూడా ఆయన్ని ఆదర్శంగా తీసుకుంటానని అన్నారు. బేబీ నాయన లక్ష్మీ నాయుడు నాకు ఈ అవకాశం కల్పించినందుకు నేను రుణపడి ఉంటానని అన్నారు. అల్లాడ భాస్కరరావు అప్పలస్వామి మున్సిపల్ చైర్మన్ ఆర్.శరత్ బాబు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం అంతేకాకుండా ఆరోగ్యం



సాలూరు, ఆగస్ట్ 5 ప్రభాతవార్త

ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుపతమ్మ ఆధ్వర్యంలో పట్టణ 18 ఇంకా 19 వార్డులకు సంబంధించి అంగన్వాడీ సెంటర్‌లో తల్లిపాలు గురించి మంగళవారం అవగాహన కల్పించారు. సూపర్వైజర్ తిరుపతమ్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని తెలిపారు. ఎమ్మెస్కే బి.ఈశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు సత్యవతి, సత్య సూర్య, సంతోషి, జయ ఇంకా బిడ్డ తల్లులు పాల్గొన్నారు.



## తంగ్లాం వేటగాని వలసలో పొలం పిలుస్తోంది..

పాచిపెంట, ఆగస్ట్ 5 ప్రభాతవార్త

ప్రకృతి సేద్యాన్ని పాటించే రైతులు రసాయన మందుల జోలికి పోకుండా కషాయాలను ఉపయోగించి పురుగులు తెగుళ్లను అరికట్టుకోవాలని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. ఏజెన్సీ గిరిజన గ్రామాలైన తంగ్లాము, వేటగాని వలస గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఐసిఆర్‌పి అప్పన్న ఆధ్వర్యంలో దశ పత్ర కషాయాన్ని తయారు చేయించారు. సిఆర్పి సురేష్ ఐసిఆర్‌పిలు రాజు సంజీవి, రైతులు పాల్గొన్నారు.

## ఆరో వార్డు ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు



బొబ్బిలి ఆగస్టు 5 ప్రభాతవార్త

బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో ఆరో వార్డు అంగన్వాడి కార్య కర్తలు తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆరో వార్డు కార్యకర్త నాగిరెడ్డి కామేశ్వరి,మాత శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు ప్రభావతి ఆధ్వర్యంలో 5, 6 వార్డులకు చెందిన అంగన్వాడి సెంటర్లకు దేవాంగుల వీధిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. రొంపిల్లి చంద్రకళ రెడ్డి లక్ష్మి పట్నాల వాసవి జి. సులోచన రాణి లార్డ్ శ్రీదేవి పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలపై యువతకు అవగాహన

కురుపాం, ఆగస్టు 5, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వాహనాలు నడిపేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకొని నడపాలని నీలకంఠాపురం సబ్ ఇన్స్పెక్టర్ నీలకంఠం అన్నారు. మంగళవారం నీలకంఠాపురం గ్రామంలో యువతకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అతి వేగంగా వాహనాలు నడపడం వలన ముఖ్యంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

## శిశువులకు తల్లిపాలే దివ్య ఔషధం.. నగర పంచాయతీ చైర్పర్సన్ సరోజినీ

నెల్లిమర్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త



శిశువులకు తల్లిపాలే దివ్య ఔషధం అని నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక పద్మశాలి వీధి అంగన్వాడీ కేంద్రంలో పలువురు గర్భిణీలకు మంగళవారం అంగన్వాడి సూపర్వైజర్ త్రినాధ ఆధ్వర్యంలో శ్రీమంత కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గర్భిణీలకు చైర్ పర్సన్ సరోజిని, 9వ వార్డు కౌన్సిలర్ బూర సుజాతల చేతుల మీదుగా పసుపు కుంకుమ సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ త్రినాధ, కౌన్సిలర్ సుజాత, వార్డు సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులు దివ్య, కుమారి అంగన్వాడీ బోధకులు మంగ, లక్ష్మి, చిట్టితల్లి, దుర్గ, భవాని, జగదంబ, పుష్ప, మహాలక్ష్మి సచివాలయం సిబ్బంది, హాజరయ్యారు.

## తల్లిపాలే బిడ్డలకు అమృతం వంటిది : ప్రాజెక్టు అధికారి రాజ్యలక్ష్మి

బలిజిపేట ఆగస్టు 5 ప్రభాతవార్త



బర్లి గ్రామంలో మంగళవారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి ఈ కార్యక్రమంలో బలిజిపేట అంగనవాడి ప్రాజెక్టు అధికారి కె రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బిడ్డలకు తల్లిపాలు అమృతం వంటిదని చెప్పారు ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ బి సత్యవతి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు ఆయాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తక్కువ వడ్డీకే సిఐఎఫ్ .. డీఆర్డిఏ డిపిఎం బంగారమ్మ



పాచిపెంట, ఆగస్టు 5 ప్రభాతవార్త

మహిళ సంఘాలు సభ్యులకు సిఐఎఫ్ పథకంలో తక్కువ వడ్డీకే అప్పు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని మన్యం జిల్లా డీఆర్డిఏ బ్యాంక్ లింకేజ్ డీపీఎం బంగారమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ స్త్రీ నిధి పథకంలో ఈ ఏడాది 4.7 కోట్ల రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. స్త్రీ నిధి ఏజీఎం కామరాజు, ఏపీఎం రెడ్డి శ్రీరాములు, సిసిలు, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం..



గజపతినగరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

డా.బి.ఎస్.ఆర్ మూర్తి ద్వితీయ వర్ధంతి సందర్భంగా బెల్లాన హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయింది. హాస్పిటల్ చైర్మన్ బెల్లాన లక్ష్మి నరేన్ మాట్లాడుతూ, రక్తదానానికి ముందుకు వచ్చిన యువకకు అభినందనలు తెలిపారు. లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ పి.టి.కుమార్, బెల్లాన హాస్పిటల్ చైర్మన్ లక్ష్మి నరేన్, జడ్పిటిసి గార తౌడు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు రెడ్డి పావని బాలాజీ పాలిటెక్నికల్ కరస్పాండెంట్ రెడ్డి శేఖర్, ఎంపీటీసీ సభ్యులు గేదెల జగదీష్, కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాధరావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

నెల్లిమర్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు కె.ఆరూనారాయణ పిలుపు మేరకు మంగళ వారం సాయంత్రం 4 గంటలకు 'రండి టీ తాగుతూ మాట్లాడు కుందాం' అనే కార్యక్రమం ఎంపీడీవో ఆఫీస్ కాంపౌండ్‌లో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షులు పి.వీరన్న దొర ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం ఉపాధ్యక్షులు చక్రవర్తి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధ్, ఎంఈఓ లు ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, జ్యోతిశంకర్, ఖజానాధికారి వాసుదేవరావు, సంఘం ప్రతినిధులు పద్మగౌరి, మురళీ మోహన్, రమణ, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి

నెల్లిమర్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త



ప్రతి రైతు తన పంట వివరాలను తక్షణమే ఈక్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మి సూచించారు. మండలం లోని మొ యిద విజయరాంపురం, నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు యాజమాన్య పద్ధతులను వివరించారు. ప్రధానంగా రైతులు తమ పంట వివరాలపై ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. వరి పంటకు ఈనెల 15వ తేదీలోగా పంట బీమా చేయించుకోవాలని, అలాగే మొక్కజొన్నకు ఈనెల 14వ తేదీలోగా 165 రూపాయలు చెల్లించి పంటల బీమా చేయించుకోవాలని శ్రీలక్ష్మి సూచించారు.

## దోపిడీ దొంగలను అదుపులో తీసుకున్న సిఐ

బలిజిపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త



వరుస దొంగతనాలు చేసిన వ్యక్తిని అదుపులోనికి తీసుకున్న సిఐ గోవిందరావు. మండలంలో పాటు ఇతర మండలాల్లో వరుస దొంగతనాలు చేసిన వ్యక్తిని పార్వతీపురం సిఐ గోవిందరావు అదుపులోకి తీసుకున్నారు. రాత్రి వేళల్లో ఆరు బయట పడుకున్న వారి దగ్గర నుంచి బంగారం డబ్బు దోచుకోవడం లక్ష్యంగా చేసుకున్న తామాడ సంతోష్ పార్వతీపురం రోడ్డు పరిధిలోగల బలిజిపేట సీతానగరం పార్వతీపురం దరిద్ర మండలాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ దొంగతనాలు పాల్పడుతున్నారు. బలిజిపేట ఎస్సై సింహాచలం సిసిఎస్ ఎస్ఐ సూర్యారావు ఉదయ్ కుమార్ తదితరు పాల్గొన్నారు.

## ప్రజలకు దూరం అయిపోతున్నాం..అనే గుబులు వైసీపీకి పట్టుకుంది : డిసిసిబి చైర్మన్ నాగార్జున

చీపురుపల్లి ఆగస్టు 5, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్న పథకాలను చూసి ఓర్వలేక ప్రజలకు దూరమైపోతున్నాం అనే ఆవేదనతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో భయం నెలకొందని జిల్లా డిసిసిబి చైర్మన్ నాగార్జున అన్నారు. మంగళవారం చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పి ఎం ఫసల్ భీమా ఎందుకు చెల్లించ లేదు అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాన్ని సాక్షాత్తు కేంద్ర వ్యవసాయ మంత్రి పార్లమెంట్‌లో వెల్లడించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు హామీలు అమలు చేస్తున్నారు అని ఆయన కొనియాడారు. జిల్లాలో ఆర్ ఎస్ కే లు ద్వారా 5399.96 మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ ఇప్పటికే జరిగిందన్నారు. జిల్లాలో పి ఏ సి ఎస్ లు ద్వారా 1620.72 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేసామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే ప్రజలకు ఎక్కడ దూరమైపోతామేమోనని వైఎస్సార్సీపీ నాయకుల్లో భయం పుడుతోందని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున స్పష్టం చేశారు. ఎరువులు వినియోగం తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయం సాగుకు తమ ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తోందన్నారు. ప్రజా సంక్షేమం ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం నిర్మిరామంగా కృషి చేసిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## ప్రాణాలు పోతే గాని అధికారులు స్పందించరా..

చీపురుపల్లి ఆగస్టు 5, ప్రభాతవార్త



చీపురుపల్లి మండలంలో విష జ్వరాలు ప్రబలి ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ అధికారులు ఎం దుకు స్పందించడం లేదని ప్రజాప్రతినిధులు మంగళవారం చీపురుపల్లి మండల పరిషత్ ఆఫీస్ ప్రాంగణంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వల్లి రెడ్డి శిరీష ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష జరిపి ప్రబలుతున్న విష జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార వలి రెడ్డి శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ చీపురుపల్లి మండలంలో ఇటీవల విష జ్వరంతో ఓ చిన్నారి మృతి చెందడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఎంపీడీవో సురేష్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ రామకృష్ణ లకు సూచిస్తూ మండలంలో ప్రతి గ్రామంపారిశుధ్యనికి సంబందించిన పనులు కాలువలు క్లీనింగ్ చేయించి, బ్లీచింగ్ చల్లాలని, అవసరం అయిన దగ్గర దోమలు మందు పిచికారీ చేయించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, జిల్లా జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఎంపీడీఓ సురేష్, మెడికల్ అండ్ హెల్త్ డాక్టర్స్, సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ జే ఈ రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గారూ! మీకిది తగునా?..

### మాజీ ఎమ్మెల్యే "బొత్స" సూటి ప్రశ్న



గజపతినగరం, ఆగస్టు 5, ప్రభాతవార్త

పార్టీలకతీతంగా పనిచేయాల్సిన మంత్రి కొండ పల్లి శ్రీనివాస్, తమ వైకాపా పార్టీకి చెందిన లబ్ధి దారుల పింఛన్లను రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజక వర్గ ఇన్చార్జ్ బొత్స అప్పల నరసయ్య ప్రశ్నించారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, నియోజవర్గ ఎమ్మెల్యే, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం బాధాకరమన్నారు. తాను ఎమ్మెల్యేగా పార్టీలకు అతీతంగా పనిచేశానని అన్నారు. సంబంధిత శాఖకు మంత్రిగా ఉంటూ, అర్హులైన అందరికీ పింఛన్లు అందజేయకపోగా, దత్తిరాజేరు మండలంలో ముగ్గురిని, గజపతినగరం మండలంలో ఇద్దరిని, గంట్యాడ మండలంలో ఐదుగురుని రాజకీయ కక్షతో తొలగించడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ అమలు చేయకుండా లిక్కర్ స్కామ్ అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదని అన్నారు. జడ్పిటిసిలు గార తౌడు, రౌతు రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, మాజీ జెడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, సర్పంచ్ కె.పి నాయుడు, ఉపసర్పంచ్ మండల సురేష్, ,కరణం ఆదినారాయణ, ఫణీంద్రుడు, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు వందే వీర భారత్ పురస్కార్

గరివిడి ఆగస్ట్ 5, ప్రభాతవార్త

గరివిడి కి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు కుటుంబాలకు విశ్వ భారత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వందే విశ్వ భారత్ వీర పురస్కారం అందిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ బలివాడ రమేష్, రీ యూనియన్ ఆఫ్ గరివిడి ప్రతినిధి కంబాల శివ తెలిపారు. ఆగస్టు 15న విశాఖపట్నం వీఎంఆర్‌డిఏ చిల్డ్రన్స్ ఎరీనా వేదికగా ఆయా కుటుంబాలకు సత్కరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాల ప్రతినిధులు వివరాలు తమ సంస్థకు అందివ్వాలని వారు చెప్పారు. రీ యూనియన్ ఆఫ్ గరివిడి సభ్యులు, గరివిడి పుర ప్రముఖులు ఈ మహత్తర కార్యక్రమానికి హాజరవ్వాలని బలివాడ, కంబాల కోరారు.

## గుర్తుతెలియని వ్యక్తి వివరాలు లభ్యం

వేపాడ,ఆగస్టు 5 ,ప్రభాతవార్త

మండలంలోని నీలకంటరాజపురం గ్రామానికి సమీపంలో రైవాడ కాలువ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన వ్యక్తి వివరాలు లభ్యమైనట్టు వల్లంపూడి పోలీసులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి మృతి అన్న శీర్షికన ఈనెల నాలుగో తేదీన వార్తలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం గజపతినగరానికి చెందిన పీలా శివశంకర్ (41) గుర్తించారు. పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన భార్య పార్వతి వల్లంపూడి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. మృతుడు శృంగవరపుకోట వివేకానంద కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకుంటున్న కుమార్తెను చూడడానికి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు తెలిపారు. అయితే ఏ వాహనం ఢీ కొట్టింది అన్న వివరాలు ఇంకా లభ్యం కాలేదు. భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు వాహనం కోసం గాలిస్తున్నట్లు వల్లంపూడి పోలీసులు తెలిపారు.

## స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్‌ను సందర్శించిన డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రకాష్



లక్క వరపుకోట, ఆగస్టు5, ప్రభాతవార్త

మండలంలోని శ్రీ రాంపురం గ్రామ పరిధిలో గల స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమను డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్( బాయిలర్స్ సేఫ్టీ) బి.సూర్యప్రకాష్ మంగళవారం సందర్శించారు. ఫ్యాక్టరీలో గల 60 మెగా వాట్ పవర్ ప్లాంట్‌లో గల బాయిలర్‌ల పని తీరు వాటికి సంబంధించిన సేఫ్టీ మేజర్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్వహిస్తున్న వనం మనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. సూర్యప్రకాష్ మాట్లాడుతూ బాయిలర్లను వినియోగిస్తూ నిర్వహిస్తున్న పరిశ్రమలను విధిగా తనిఖీ చేస్తున్నామని ఎక్కువ శాతం బాయిలర్ల నిర్వహణలో రక్షణ చర్యలు సక్రమంగా తీసుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరిగిన ఆస్తి ప్రాణ నష్టం సంబవించిన సంఘటనలు అనేకం రాష్ట్రంలో విశాఖపట్నం ముందస్తు తరిగిలో భాగంగా ఇటు వంటి ప్రమాదాలు సంభవించకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఏమైనా లోటు పాట్లు కనిపిస్తే ముందుగా సరిచేయించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఎచ్ఆర్ మేనేజర్ బాలకృష్ణ ఇతర ప్రతి నిధులు సిబ్బంది పాల్గొన్నారు.


## 75% రాయితీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీకి సిద్ధం



వేపాడ, ఆగస్టు5, ప్రభాతవార్త

మండలంలోని వేపాడ పశు వైద్య కేంద్రం పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాల వద్ద 75% రాయితీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నా యని మండల పశువైద్యాధికారిణి డా.కోరాడ గాయత్రి తెలిపారు. సివిఎస్‌హెచ్ 24 ఎంఎఫ్ జొన్నరకం 1500 కిలోలు పశుగ్రాస విత్తనాలు మంజూరైనట్టు వాటిని రైతులందరూ ఆయా రైతు సేవ కేంద్రాలకు వెళ్లి కొనుగోలు చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

## రైస్ మిల్లర్స్ జిల్లా శాశ్వత ఉపాధ్యక్షులు మోహన్‌రావు అస్తమయం



కోటబొమ్మాళి-ప్రభాతవార్త

ప్రముఖ పారిశ్రామికవేత్త, రైస్ మిల్లర్స్ జిల్లా శాశ్వత గౌరవ ఉపాధ్యక్షులు స్థానిక కొత్తపేటకు చెందిన డోకి మోహనరావు (85) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. మోహన్ రావు రాజకీయవేత్తగా, మండల ఉపాధ్యక్షునిగా, హరిచంద్రపురం సర్పంచ్ గానే కాకుండా, హరిచంద్రపురం లో గల శ్రీ రాజరాజేశ్వరి సహిత వెంకటేశ్వర దేవాలయ ట్రస్టీగా, ఆ గ్రామ పెద్ద చెరువు మెట్లు నిర్మాణ దాతగా, ఉన్నత పాఠశాల రూపకల్పిగా, శ్రీ కోదండ రామాలయం స్లదాతగా, కొత్తపేట గ్రామాల్లో శివ కేశవ దేవస్థానం ధర్మకర్తగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మూలమయ్యారు. హరిచంద్ర పురం గ్రామానికి చెందిన మోహన రావు వ్యాపార విద్య కొన్నేళ్ల క్రితం కోటబొమ్మాళి మండలం కొత్తపేట గ్రామానికి వచ్చి స్థిరపడ్డారు. ఇక్కడ ఒక రైస్ మిల్‌తో ప్రారంభమైన ఆయన వ్యాపార శైలి ఇంతింతై వటుడింతై అన్న చందాన ఎదగ సాగింది. ఇన్ని రంగాల్లో ఎదిగిన మోహన్ రావు వివాద రహితుడిగా, అజాతశత్రువుగా పేరు గాంచారు. హరిచంద్ర పురంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మోహన్‌రావు మృతికి నివాళులర్పిస్తూ పాఠశాలకు ఒక పూట సెలవు దినంగా ప్రకటించారు. మోహన్ రావు మృతి పట్ల స్థానిక దేశం నేతలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, స్థానిక దేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్, అంత్యక్రియలకు పాల్గొని నివాళులర్పించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## సర్పంచ్ కనబడటం లేదన్నవారికి సంస్కారం ఉందా.. గిరిజన సర్పంచ్ ఆరోపణ

శృంగవరపుకోట,ఆగస్టు5,ప్రభాతవార్త



సర్పంచ్ కనబడటం లేదని అనడం సిగ్గు చేటని వారికి ముందు సంస్కారం ఉందా లేదా నని బొడ్డవర సర్పంచ్ వన్నెపురి మీనా ఆరోపించారు. మూల బొడ్డవర గ్రామ సర్పంచ్ కనబడటం లేదని ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి ఇస్తామని ఇటీవల కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో ఆమె స్పందించారు. మంగళవారం బొడ్డవర గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ మీనా విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి గ్రామ అభివృద్ధికి నిత్యం నేను కృషి చేస్తునే ఉన్నానని అయితే గత కొంతకాలంగా తీవ్ర ఆనారోగ్యంతో బాధపడుతున్నానని చికిత్స కోసం విశాఖలో ఒక ప్రయివేటు ఆశుపత్రిలో చేరి చికిత్స పొందుతుంటే నేను కనపడలేదని ఆచూకీ తెలిపితే బహుమతులు ఇస్తామనడం ఎంత వరకు సమంజసమని వారికి కనీసం సంస్కారం జ్ఞానం కూడా లేదన్నారు. ఫించన్లు పంపిణీలో ఎవరో కార్యదర్శి కనీసం సమాచారం ఇవ్వలేదని అందువలన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్‌లో పిర్యాదు చేశామన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన పంచాయతీలో పలు గ్రామాల్లో ఉన్న పెద్ద ఎత్తున గిరిజనులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బీమా ఆవశ్యకత తెలుసుకొని చేయించుకోవాలి..

గుర్ల, ఆగస్టు5, ప్రభాతవార్త



బీమా ఆవశ్యకత తెలుసుకొని చేయించుకోవాలని స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ యు.రాంప్రసాద్ ఖాతాదారులకు సూచించారు. మంగళవారం పాలవలసల గ్రామం లో ఆ బ్యాంకు ఖాతాదారులతో బీమా వల్ల కలిగే లాభాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి బీమా సురక్ష, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకంలో చేరడం వల్ల కుటుంబ పెద్దకు ప్రమాదం సంభవించి మరణిస్తే కుటుంబ సభ్యులకు బీమా లభిస్తుందని చెప్పారు. అవగాహన మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, గ్రామ పెద్దలు బూర్లె శ్రీనివాస రావు, మాజీ బ్యాంకు మిత్ర వల్లూరు నరసింహమూర్తి, గేదెల అప్పలనాయుడు, వల్లూరు భాష, బ్యాంకు మిత్ర పొట్నూరు మాధవి, వెలుగు ప్రతినిధి ధనాన తులసి, బ్యాంక్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు



రామభద్రపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త

తల్లిపాలు వారోత్సవాలు రాంభద్రపురం 6వ అంగన్వాడి సెంటర్లో జరిగింది. తల్లులను సమావేశ పరిచి తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా తల్లి పాలు ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలు బిడ్డలకు ఎంతో ఆరోగ్యమని సూపర్వైజర్ సూర్య కుమారి అంగన్వాడీ టీచర్ సిహెచ్.లక్ష్మి అన్నారు. తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వడం వల్ల రొమ్ క్యాన్సర్ లాంటి జబ్బులు రావని అన్నారు. ప్రతి తల్లి బిడ్డలకు పాలిచ్చి బిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కె.కుమారి, పి.మౌనిక తల్లులు పాల్గొన్నారు.

## బొడ్డవర దారపర్తి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి-గిరిజనులు ఆందోళన

శృంగవరపుకోట, ఆగస్టు5, ప్రభాతవార్త



మండలంలోని బొడ్డవర నుంచి దారపర్తి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరుతూ మంగళ వారం బొడ్డవర దారపర్తి రోడ్డు వెళ్లే మార్గంలో వందలాది మంది గిరిజనులు నేలపై బైటాయించి నిరసనలు వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ మీనా, గిరిజన సంఘం నాయకులు గౌరీష్ మాట్లాడుతూ బీటీ రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని వారు కోరారు. గిరిజనులు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## రంగాపురం స్కూల్‌ని సందర్శించిన సీఐ

లక్కవరపుకోట, ఆగస్టు 5, ప్రభాతవార్త



మండలంలోని రంగా పురం గ్రామ కేంద్రం గా పని చేస్తున్న మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను మంగళవారం ఎస్.కోట రూరల్ సీఐ ఎల్ అప్పలనాయుడు సందరించి అక్కడ స్కూల్ విద్యార్థినిలతో పలు విషయాల పై మాట్లాడారు ఈ రోజుల్లో మహిళలు పిల్లలపై జరుగుతున్న దాడుల నుంచి ఏ విదంగా రక్షణ పొందాలో తెలిపారు పాఠశాల వాతావరణం అలాగే అక్కడ విద్య నేర్పించే విధానం విద్యార్థినిలు 10వ తరగతి ఇతర పోటీలలో సాధించిన విజయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో సిబ్బంది ని అభినందించారు అమ్మాయిలు ఏళ్ల వేళలా అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలి అని బాడ్ టచ్ గుడ్ టచ్ అంటే ఏమిటో తెలుసుకుని ఎవరైనా మీకు ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే తెలివిగా వ్యవహరించి వారి నుంచి తప్పించుకోని తల్లి దండ్రులకు లేదా పోలీస్‌లకు తెలపాలని సూచించారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మెయిన్ బ్రాంచ్, బొబ్బిలి (800503)
మెయిన్ రోడ్డు, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535558

**డిమాండ్ నోటీసు** సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

టు :
ఋణగ్రహీతలు : 1) శ్రీ శంబంగి తిరుపతిరావు, S/o అప్పలనాయుడు, 3-15, పెద వీధి, ఉపదవలస, విజయనగరం, ఆం.ప్ర-535 568.
2) శ్రీ ఎస్. సాయి వెంకట రమణ, S/o గురునాథ్ రావు, P 29A, పద్మావతి నగర్, K L పురం, కంటోన్మెంట్, విజయనగరం, ఆం.ప్ర-535 003.
3) శ్రీమతి సుంకర సౌజన్య, W/o ఎస్. సాయి వెంకట రమణ, P 29A, పద్మావతి నగర్, K L పురం, కంటోన్మెంట్, విజయనగరం, ఆం.ప్ర-535 003.
డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13 (3)తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేయబడినది.

పైన తెలిపిన చిరునామాదారు నెం. 1 అయిన మీరు మా మెయిన్ బ్రాంచ్, బొబ్బిలి (00501) లో దిగువ తెలిపిన ఋణసౌకర్యాలను పొందినారు మరియు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఋణఖాతాను తేది 30.04.2025న నిరర్థక ఆస్తి (NPA) ఖాతాగా వర్గీకరించబడినది. నెం.1, 2 & 3 నుండి క్రింద చూపిన విధముగా ఖాతా/లు నందు తేది 16.07.2025 నాటికి రూ.8,96,896.30/- (అక్షరాల ఎనిమిది లక్షల తొంభై ఆరు వేల ఎనిమిది వందల తొంభై ఆరు రూపాయల ముప్పై పైసలు మాత్రమే) మా బ్యాంక్‌కు బకాయి పడి ఉన్నది. వివరములు దిగువున తెలుపబడినవి:

| ఋణ సౌకర్యం | అకౌంట్ నెంబర్ | బకాయి మొత్తం (రూ.లలో) | వర్తించని వడ్డీ (రూ.లలో) | బ్యాంక్ విధించిన కాస్ట్/ఛార్జీలు. | మొత్తం బకాయి |
|---|---|---|---|---|---|
| ప్రాపర్టీ ఓవర్ డ్రాఫ్ట్ | 005031100000344 | 8,70,082.3 | 26,814.00 | 0.00 | 8,96,896.30 |
| మొత్తం | | | | | 8,96,896.30 |

బకాయి పడిన సొమ్ములు లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు శ్రీ శంబంగి తిరుపతి రావు, శ్రీ ఎస్. సాయి వెంకట రమణ & శ్రీమతి సుంకర సౌజన్య గార్లు ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న స్థిరాస్తిని తేది 20.03.2017 తనఖా కొరకు పత్రాలను అమలు చేశారు మరియు దీని ద్వారా భద్రతా ఆసక్తిని కల్పించారు.

**తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు**

విజయనగరం, బొబ్బిలి ఎస్ఆర్‌ఓ, బొబ్బిలి మున్సిపాలిటీ, పూల్‌బాగ్ ఏరియా వద్ద మున్సిపాలిటీ VLTS నెం.1090012992 బ్లాక్ నెం.40, బేసిక్ వార్డు నెం.14, పాత వార్డు నెం.12, డోర్ నెం.41-160 దగ్గర సర్వే నెం.180/2G నందు విస్తీర్ణం 349.85 చ।గజములలోని ఖాళీ భూమి. ఖాళీ భూమి హద్దులు : ఉత్తరం : నౌడు సుమతి గారికి చెందిన ఆస్తి, తూర్పు : 20 అ।।ల వెడల్పు రోడ్డు, దక్షిణం : పోతన శ్రీ సుధ, సీనేరెడ్డి, నారాయణరావు గార్లకు చెందిన ఆస్తి, పడమర : మునుసూరి జగన్నాధ వర్మ గారి ఆస్తి.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13(2) పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.8,96,896.30/- (అక్షరాల ఎనిమిది లక్షల తొంభై ఆరు వేల ఎనిమిది వందల తొంభై ఆరు రూపాయల ముప్పై పైసలు మాత్రమే) తో పాటు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు వడ్డీని కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

సదరు చట్టం సందలి సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు మరియు హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

గమనిక : మా కార్యాలయం గతంలో జారీ చేసిన అన్ని నోటీసులు ఉపసంహరించబడ్డాయి.

తేది : 16.07.2025, స్థలం: బొబ్బిలి — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఘోర పరాభవం

## అత్యల్ప స్కోర్‌కే ఆలౌట్

## 26 రన్స్‌తో టాప్-1లో న్యూజిలాండ్



**న్యూఢిల్లీ:** గత కొన్ని సంవత్సరాలుగా టెస్ట్ క్రికెట్ నాటకీయ పతనాలకు సాక్ష్యంగా నిలిస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో పాల్గొనే వివిధ జట్లు దారుణంగా అత్యంత తక్కువ స్కోర్లకే ఆల్‌ఔట్ అయి ఘోర పరాభవాన్ని ఎదుర్కొంటున్నాయి. వెస్టిండీస్ ఇటీవల టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యల్ప జట్టు స్కోరును రికార్డు స్థాయిలో సాధించింది. దీంతో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లతో పాటు, అపఖ్యాతి పాలైన జట్టు పతనాల జాబితాలో చేరింది. టెస్ట్ క్రికెట్‌లో న్యూజిలాండ్ అత్యల్ప స్కోరు 26 పరుగులకే ఆలౌట్ అయింది. ఇది మార్చి 1955లో ఇంగ్లాండ్‌తో జరిగింది. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో జరిగిన మ్యాచ్‌లో కివీస్ జట్టు ఇంగ్లండ్ బౌలింగ్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 20పరుగుల తేడాతో గెలిచింది. ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్కోరు చేసిన జట్లలో అగ్రస్థానానికి చేరింది. ఇక గత నెల (జూలై, 2025) 14వ తేదీన జమైకాలోని సబీనా పార్క్‌లో ఆస్ట్రేలియా చేతిలో 27 పరుగులకే ఆలౌట్ అయిన వెస్టిండీస్ అవాంఛనీయ చరిత్ర సృష్టించింది. మిచెల్ స్టార్క్ ఆరు వికెట్లు పడగొట్టి కరేబియన్ జట్టు పతనానికి దారితీసేలా చేశాడు. ఇది ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యల్ప స్కోరుగా రికార్డయింది. అలాగే 1896లో గ్కెబెర్హాలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 30 రన్స్‌కే దక్షిణాఫ్రికా ఆలౌట్ అయి అవమానకరమైన పతనాన్ని చవిచూసింది. పర్యాటక జట్టు ప్రోటీస్‌ను 288 పరుగుల తేడాతో ఓడించింది. ఇక 1924లో బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో 30 పరుగుల దారుణమైన స్కోరు కారణంగా దక్షిణాఫ్రికా మరోసారి ఈ జాబితాలో చోటు సంపాదించింది. ఇంగ్లాండ్‌తో మళ్లీ తలపడిన దక్షిణాఫ్రికా జట్టు సీమ్ అనుకూల పరిస్థితుల్లో ఇబ్బంది పడి ఇన్నింగ్స్ 18 పరుగుల తేడాతో టెస్టును కోల్పోయింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో నాల్గవ అత్యల్ప జట్టు స్కోరుగా నమోదైంది.

1899లో కేప్ టౌన్‌లోని న్యూలాండ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 35 పరుగులకే పరిమితమైన కారణంగా ఈ జాబితాలో మూడోసారి చోటు దక్కించుకుంది. సొంత మైదానంలో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, ప్రోటీస్ జట్టు ఇంగ్లండ్ బౌలర్లను ఎదుర్కోలేక 210 పరుగుల తేడాతో పూర్తిగాఓడిపోయింది. టెస్ట్ క్రికెట్ ప్రారంభ సంవత్సరాల్లో ఇంగ్లాండ్ ఆధిపత్యం ఇదే.



## బాస్కెట్ బాల్ ఆసియా కప్‌లో
# జోర్డాన్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఫిబా ఆసియా కప్-2025లో భారత్ తొలిగ్రూప్ మ్యాచ్‌లో జోర్డాన్‌చేతిలో ఓడిపోయింది. టోర్నమెంట్‌లో తమ స్థానాన్ని సంపాదించుకున్న నెల తర్వాత, భారత పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు టోర్నమెంట్ యొక్క గ్రూప్ దశల్లో తిరిగి అడుగుపెట్టింది. రికార్డు స్థాయిలో 16 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన చైనా, ఆతిథ్య సౌదీ అరేబియా మరియు జోర్డాన్‌లతో కలిసి భారతదేశం గ్రూప్ సిలో ఉంది. మ్యాచ్‌లో భాగంగా మంగళవారం జెడ్డాలోని కింగ్ అబ్దుల్లా స్పోర్ట్స్ సిటీలో జరిగిన మ్యాచ్‌తో ప్రపంచ 35వ ర్యాంకర్ జోర్డాన్‌తో భారత్ తలపడింది. ఇందులో భాగంగా ప్రారంభ గ్రూప్ సి ఎన్‌కౌంటర్‌లో భారత పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు అదనపు సమయం తర్వాత జోర్డాన్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. 2011 ఆసియా కప్ రజత పతక విజేత డార్ టక్కర్ 30 పాయింట్లుసాధించడంతో స్కాట్‌ఫ్లెమింగ్ జట్టు జోర్డాన్‌చేతిలో 84-91 తేడాతో పరాజయంపాలైంది.

## మహిళల చెస్ ఛాంపియన్‌షిప్..
# వైశాలి ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల స్పీడ్ చెస్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలి తొలి రౌండ్‌లోనే ఓడిపోయింది. మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్ ఆలిస్ లీ చేతిలో ఓడిపోవడంతో భారత గ్రాండ్ మాస్టర్ వైశాలి మహిళల స్పీడ్ చెస్ ఛాంపియన్‌షిప్ 2025 నుండి నిష్క్రమించింది. వైశాలి 5+1 విభాగంలో ఆధిపత్యం చెలాయించింది. మూడు విజయాలు మరియు ఒక డ్రాతో ఆమె 3.5-0.5 ఆధిక్యంలో ఉంది. అయితే, లీ 3+1 విభాగంలో తిరిగి పుంజుకుంది. ఒక డ్రా తర్వాత, ఆమె వరుసగా నాలుగు ఆటలను గెలుచుకుంది. ఆమె చివరి విభాగంలో కూడా 3-2 స్కోరుతో విజయం సాధించి విజయాన్ని నమోదు చేసింది. కాగా అన్ని మ్యాచ్‌లు మూడు విభాగాలుగా కేటాయించారు. ప్రారంభ రౌండ్ మరియు క్వార్టర్ ఫైనల్స్‌లో, ఆటగాళ్ళు 5+1 ఆటలను (ప్రతి కదలికకు ఒక సెకను పెరుగుదలతో 5 నిమిషాల సమయ నియంత్రణ) 45 నిమిషాలు ఆడారు. తరువాత 3+1 ఆటలను 30 నిమిషాలు మరియు చివరకు, 1+1 ఆటలను 15 నిమిషాలు ఆడారు. ఇక సెమీఫైనల్స్, ఫైనల్స్‌లో మిగిలిన పోటీదారులు 75 నిమిషాలు 5+1 ఆటలను ఆ తరువాత 3+1 ఆటలను 50 నిమిషాలు చివరకు, 1+1 ఆటలను 25 నిమిషాలు ఆడాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వైశాలి తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది.



## డబ్ల్యూటిసి పాయింట్స్‌లో..
# దూసుకొచ్చిన టీమిండియా
## నాలుగుకు దిగజారిన ఇంగ్లండ్

**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ సిరీస్ తర్వాత డబ్ల్యూటిసి పాయింట్స్ పట్టికలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను డ్రా చేసుకున్న టీమిండియా పాయింట్స్‌లో 46.67 విజయ శాతంతో మూడో ప్లేసుకు దూసుకొచ్చింది. ఇక ఇంగ్లాండ్ నాలుగో ప్లేసుకు పడిపోయింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా, శ్రీలంక రెండో ప్లేసులో నిలిచింది. డబ్ల్యూటిసి తాజా సైకిల్‌లో భారత్ ఐదు టెస్ట్‌లు ఆడగా 2 విజయాలు, 2 ఓటములు, ఒక డ్రా నమోదు చేసి 28 పాయింట్లతో మూడోస్థానంలో ఉంది. మొత్తంగా 46.67 విజయశాతంతో భారత్ మూడో స్థానంలో ఉంది. స్లో ఓవర్ రేట్ కారణంగా రెండు పాయింట్లు కోల్పోయిన ఇంగ్లాండ్ 43.33 విజయ శాతంతో నాలుగో ప్లేసుకు పడిపోయింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా (100 విజయ శాతం), శ్రీలంక (66.67 విజయశాతం)తో తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. బంగ్లాదేశ్ (16.67), వెస్టిండీస్ (0) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక డబ్ల్యూటిసి సైకిల్‌లో వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలతో భారత్ టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లలో భారత్ గెలిస్తే టాప్2లోకి దూసుకొచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది టీమిండియా శ్రీలంక, న్యూజిలాండ్‌లో రెండు టెస్ట్ సిరీస్ ఆడనుంది. అందులోనూ గెలిస్తే డబ్ల్యూటిసి ఫైనల్ అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయి. ఈ సైకిల్ చివరి సిరీస్‌లో భారత్ సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌లు ఆడనుంది. మొత్తంగా మిగిలిన 14 మ్యాచ్‌లలో భారత్ నాలుగింటిని మాత్రమే విదేశాల్లో ఆడనుంది. దీంతో ఈసారి డబ్ల్యూటిసి ఫైనల్‌కు భారత్ చేరేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయి.

## గోల్ఫ్ వరల్డ్ టోర్నీలో..
# భన్సాలీ ఛాంపియన్

**న్యూఢిల్లీ:** యుఎస్ గోల్ఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్-2025లో వేదిక భన్సాలీ సంచలన విజయంతో ఛాంపియన్‌గా నిలిచింది. నార్త్ కరోలినాలోని పైన్‌హర్స్ట్ విలేజ్‌లో మంగళవారం జరిగిన ప్రతిష్టాత్మక యుఎస్ గోల్ఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన వేదిక భన్సాలీ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి బాలికల 9 ఏళ్ల వయసు గ్రూప్ టైటిల్‌ను గెలుచుకుంది. బెంగళూరుకు చెందిన ఈ యువతి తన చివరి తొమ్మిది హోల్ రౌండ్‌లో బోగీ లేకుండా 4 అండర్ 32 కార్డ్‌ను సాధించింది. 33-33-32 స్థిరమైన రౌండ్లతో, వేదిక 10అండర్ టోటల్‌ను నమోదు చేసింది. జపాన్‌కు చెందిన ఎమి మినామి కంటే ఒక షాట్ ముందు అమెరికాకు చెందిన ఆడ్రీ జాంగ్ కంటే రెండు స్ట్రోక్‌ల ఆధిక్యంలో ఉంది. భారత్‌కు చెందిన ఐదా తిమ్మయ్య బాలికల 11 విభాగంలో మూడవ స్థానంలో నిలిచింది. ఐదా ముగింపు రౌండ్‌లో 6 అండర్ 66తో షాట్ కొట్టింది, దీనితో ఆమె మూడు రౌండ్ల మొత్తం 7అండర్ (75-68-66)కి చేరుకుంది. ఈ విభాగంలో అమెరికా నుండి బెల్లా సిమోస్ 21-అండర్‌తో ముగించగా, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ వెంకటరాఘవన్ మనవరాలు అనన్య వెంకటరాఘవన్ 10-అండర్‌లో రెండవ స్థానంలో నిలిచింది. గత ఏడాది పోడియం ఫినిషర్ అయిన చండీగఢ్‌కు చెందిన నిహాల్ చీమా, బాలుర 8వ విభాగంలో 38-39-35 రౌండ్లు నమోదు చేసి నాల్గవ స్థానంలో నిలిచాడు. ఇక నోయిడాకు చెందిన కబీర్ గోయల్ బాలుర 10 విభాగంలో 72-70-68 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.

# వాణిజ్యం

# భారత్ ఆర్థికవృద్ధి 6.4 నుంచి 6.7%

## డెల్లాయిట్ ఇండియా విశ్లేషణ

**ముంబై, ఆగస్టు 5:** డెల్లాయిట్ ఇండియా కంపెనీ భారత్ ఆర్థిక వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరంలో 6.4 నుంచి 6.7శాతం మధ్యలో ఉంటుందని అంచనావేసింది. దేశీయంగా ఉన్న వనరులు కొంత మేర పటిష్టపడటంతో పాటు గ్లోబల్ అవకాశాలను మరింత విస్తరించుకోవడం వల్ల భారత్ ఆర్థికవృద్ధి మరింత పెరుగుతుందని డెల్లాయిట్ విశ్లేషించింది. భౌగోళిక అనిశ్చితులను అధిగమించే శక్తిసామర్థ్యాలు భారత్‌కు ఉన్నాయని, అలాగే వాణిజ్య విస్తరణపై భారత్ మరింత దృష్టిసారించాల్సి ఉంటుందని వెల్లలడించింది. వ్యూహాత్మక వాణిజ్య సంప్రదింపులు కొంతమేలు చేస్తాయి. ప్రత్యేకించి గత నెలలో యునైటెడ్ కింగ్‌డమ్‌తో కలిసి చేసిన చర్చలు స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం జరగడం అలాగే వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అమెరికాతో జరుపుతున్న సంప్రదింపులు కొలిక్కి వస్తున్నాయని, ఈ తరుణంలో భారత్‌లో వాణిజ్య పరంగా మరింత వృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. ఆదాయవనరులపరంగాను, జాబ్స్,మార్కెట్‌కు చేరువ కావడం వంటి వాటితో దేశీయంగా డిమాండ్‌కూడా పెరుగుతుందని తెలిపింది. అందువల్లనే భారత్ ఆర్థిక వృద్ధి ఈ ఏడాది 6.4నుంచి 6.7శాతం వరకూ వెళ్లే అవకాశం ఉంటుందని డెల్లాయిట్ అంచనా. గత ఏడాది 6.5 శాతంగా ఉన్న వృద్ధి ఈ సారి మరింత మెరగవుతుందని తెలిపింది. దేశీయంగా ద్రవ్యోల్బణం దిగిరావడం కూడా కొంతమేలు జరుగుతోంది. దేశీయంగా కేంద్రం అమలుచేస్తున్న విధివిధానాలు, అంతర్జాతీయ వాణిజ్య బంధాలు కూడా భారత్ ఆర్థికవృద్ధికి మరింత దోహదం చేస్తాయని చెపుతున్నారు. వినియోగారుల బేస్ పెరగడం, ప్రపంచ స్థాయిలో పోటీపడే వర్క్‌ఫోర్స్ భారత్‌కు మేలైన వనరులని డెల్లాయిట్ ఆర్థికవేత్త రుంకీ మజుందార్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తన వాణిజ్యబేస్‌ను విస్తరించేందుకు భారత్ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ఇటీవల వాణిజ్య ఒప్పందాలు ఇందుకు దోహదం చేస్తాయి. కృత్రిమ మేధ, డిజిటల్ పరివర్తనం, సృజనాత్మకతతో కూడి స్టార్టప్‌లు ఆవిర్భావం వంటివి భారత్ ఆర్థికవృద్ధికి దోహదంచేసానతయని డెల్లాయిట్ ఆర్థికవేత్త విశ్లేషించారు. అరుదైన ఖనిజ వనరులు, ప్రత్యేక ఎరువుల పరంగా కొంతమేర సమస్యలు ఎదు రయినా భారత్ అధిగమించాల్సి ఉంటుందని తేల్చింది. ప్రపంచ వ్యాప్తంగా అందివచ్చిన అవకాశాలతోపాటు దేశీయంగా పటిష్టంగా ఉన్న మూలవనరుల సాయంతో భారత్ ఆర్థికవృద్ధి మరింతగా పెరుగుతుందని, ఎలాంటి అనిశ్చితి పరిస్థితులనైనా అధిగమించగలిగేస్థాయి భారత్‌కు ఉందని డెల్లాయిట్ విశ్లేషించింది.




# ఆపిల్‌కు భారత్ మంచి మార్కెట్



**వాషింగ్టన్, ఆగస్టు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చిర్రెత్తించే విషయాన్ని వెల్లడించారు యాపిల్ సీఈఓ టిమ్ కుక్. భారత్‌లో ఫోన్ల తయారీ చేపట్టడంపై ట్రంప్ తన అసహనం వ్యక్తం చేయగా, ఆయన వ్యాఖ్యలను పెడచెవిన పెట్టారు. అమెరికాలో ఈ ఏడాది రెండో త్రైమాసికంలో అమ్ముడైన ఐఫోన్లలో మెజారిటీ ఫోన్లు భారత్‌లో తయారైనవేనని చెప్పారు. ముమ్ముందూ ఆపిల్ తయారీ భారత్‌లో కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఆపిల్ త్రైమాసిక ఫలితాల అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌లో ఐఫోన్ల తయారీని చేపట్టడాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. మే నెలలో దోహా పర్యటన సందర్భంగా తన మనసులో మాటను బయట పెట్టారు. భారత్‌లో తయారీ చేపట్టడం తనకే మాత్రం ఇష్టంలేదంటూ టిమ్ కుక్ సమక్షంలోనే చెప్పారు. భారత్‌పై 25 శాతం సుంకాలను విధించారు. అయితే, అందులో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను మినహాయించారు. దీంతో ప్రస్తుతానికి ఐఫోన్లపై టారిఫ్ ఎఫెక్ట్ లేనట్లే. అయితే ముమ్ముందూ పరిస్థితి ఇలానే ఉంటుందని చెప్పలేమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆపిల్ రెండో త్రైమాసిక ఫలితాల సందర్భంగా టిమ్ కుక్ మాట్లాడుతూ, గత త్రైమాసికంలో కొనసాగిన వైఖరే ముమ్ముందూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అమెరికాలో విక్రయమయ్యే ఫోన్లు దాదాపుగా భారత్‌లో తయారైనవే. అమెరికాలో వినియోగించే ఇతర ఆపిల్ ఉత్పత్తులైన మ్యాక్‌బుక్స్, ఐప్యాడ్స్, యాపిల్ వాచ్‌లను వియత్నాంలో తయారుచేస్తున్నాం. ఇతర దేశాలకు చైనా నుంచి ఎగుమతి చేస్తున్నాం అని టిమ్ కుక్ వివరించారు. తయారీపరంగానే కాదు.. ఆదాయం పరంగానూ ఆపిల్‌కు భారత్ కలిసొచ్చింది. ఐఫోన్ల విక్రయం ద్వారా భారత్‌లో రికార్డు రెవెన్యూ వృద్ధి నమోదైందని టిమ్‌కుక్ వెల్లడించారు. భారత్, పశ్చిమాసియా, దక్షిణాసియా, బ్రెజిల్‌లో రెండంకెల వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా సగటున 10 శాతం వృద్ధి నమోదైందని పేర్కొన్నారు.

# మార్కెట్లకు టారిఫ్ భయాలు..

**ముంబై, ఆగస్టు 5:** దేశీయ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాలను చవి చూశాయి. ట్రంప్ టారిఫ్ భయాలకు తోడు ఆర్‌బీఐ సమీక్షకు ముందు మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో నేటి (ఆగస్టు 5) ట్రేడింగ్‌లో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా పడిపోగా.. నిఫ్టీ 24,700 మార్క్ కోల్పోయింది. ఉదయం 80,946.43 వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా ఒడుదొడుకుల్లోనే సాగింది. ఒక దశలో 80,554 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయిన సూచీ చివరకు 308.47 పాయింట్లు తగ్గి 80,710.25 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 24,59024,733 మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 73.20 పాయింట్లు కోల్పోయి 24,649.55 వద్ద స్థిరపడింది. టారిఫ్ ఎఫెక్ట్, ముడిచమురు ధరల నేపథ్యంలో రూపాయి విలువ మరింతగా క్షీణిస్తోంది. నేటి ట్రేడింగ్‌లో 15 పైసలు పతనమై 87.81 వద్ద ముగిసింది. నిఫ్టీలో ఇన్ఫోసిస్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు భారీగా నష్టపోయాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తే భారత్ పై మరిన్ని సుంకాలు విధిస్తానని



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. సోమవారం రూ.2,566.51 కోట్ల విలువైన ఈక్విటీలను ఎఫ్‌ఐఐలు విక్ర యించారు. ట్రంప్ టారిఫ్‌ల భయాలతో చమురు, గ్యాస్ రంగ షేర్లు కుదేలయ్యాయి. దాదాపు 1 శాతం మేర కుంగాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు బుధవారం వెలువడనున్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ.. ప్రస్తుత పరిస్థితుల్లో రేట్ల కోతపై రిజర్వ్ బ్యాంక్ ఆచితూచి వ్యవహరించనుందనే సంకేతాలు కన్పిస్తున్నాయి.

# ఎంజి ఎస్‌యువిలపై రూ.2.30లక్షల డిస్కౌంట్!

**ముంబై, ఆగస్టు 5:** కార్ల తయారీ సంస్థ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ భారత్‌లో అడుగుపెట్టి ఆరేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కంపెనీ తన హెక్టార్, హెక్టార్ ప్లస్ ఎస్‌యూవీ మోడళ్లపై డిస్కౌంట్ ప్రకటించింది. ఇది పరిమిత కాల ఆఫర్‌గా కంపెనీ పేర్కొంది. వినియోగదారులు ఎంపిక చేసుకున్న మోడల్, వేరియంట్‌లను బట్టి ఆయా ఎస్‌యూవీలపై గరిష్ఠంగా రూ.2.30 లక్షల వరకు రాయితీలు ఉంటాయని తెలిపింది. 2019లో భారత మార్కెట్లోకి అడుపెట్టిన ఎంజీ హెక్టార్ దేశంలో మొట్టమొదటి ఇంటర్నెట్ కనెక్టెడ్ ఎస్‌యూవీగా పేరు పొందింది. అయితే, తాజా ఆఫర్‌లో భాగంగా హెక్టార్‌లోని అన్ని వేరియంట్ల పైనా గణనీయమైన తగ్గింపులను ప్రకటించారు. షార్ప్ ప్రో 1.5 పెట్రోల్ ఎంఎన్‌టీ వేరియంట్‌పై అత్యధికంగా రూ.2.14 లక్షల వరకు ఆఫర్ అందిస్తున్నారు. దీంతో, ఆఫర్ సమయంలో రూ.19 లక్షలకే (ఎక్స్‌షోరూమ్ ధర) లభిస్తుంది. స్నోస్టార్మ్, బ్లాక్‌స్టార్మ్ వేరియంట్ల ధరలపైనా భారీగా డిస్కౌంట్‌లు ప్రకటించింది. అదే సమయంలో బేస్ వేరియంట్ స్టైల్ ట్రిమ్ ధర రూ.25వేలు పెంచడం గమనార్హం. హెక్టార్ ప్లస్6 సీటర్ అన్ని వేరియంట్ల ధరలనూ తగ్గించారు. షార్ప్ ప్రో 1.5 పెట్రోల్ ఎంఎన్‌టీ వేరియంట్‌పై గరిష్ఠంగా రూ.2.30 లక్షల మేర తగ్గింపు ప్రకటించారు.



# ఆల్‌టైమ్ గరిష్టానికి యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ నెల 2న ఒకే రోజులో ఏకంగా 70 కోట్ల లావాదేవీల మైలురాయిని తొలిసారిగా అధిగమించి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఈ పరిణామం భారతదేశాన్ని రియల్ టైమ్ చెల్లింపుల రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టింది. గత కొన్ని నెలలుగా యూపీఐ వినియోగం శరవేగంగా పెరుగుతోంది. జూన్ నెలలో రోజుకు సగటున 62.8 కోట్ల లావాదేవీలు నమోదు కాగా, కేవలం కొన్ని వారాల్లోనే ఈ సంఖ్య 70 కోట్లు దాటడం విశేషం. కేవలం జులై నెలలోనే 1947 కోట్ల లావాదేవీలు జరగ్గా, వాటిమొత్తం విలువ రూ.25.1 లక్షల కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 35 శాతం, విలువలో 22 శాతం వృద్ధి కనిపించింది. భవిష్యత్తులో రోజుకు 100 కోట్ల లావాదేవీలను చేరుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని యూపీఐ నిర్వాహక సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) పేర్కొంది. సులభ మైన వినియోగ విధానం, వ్యాపారుల నుంచి లభిస్తున్న ఆదరణే ఈ వృద్ధికి కారణమని ఎన్‌పీసీఐ తెలిపింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 49.1 కోట్ల మంది వినియోగదారులు, 6.5 కోట్ల మంది వ్యాపా రులు యూపీఐని వాడుతున్నారు. మొదలైన ఛార్జీల వసూళ్లు యూపీఐ ఒకవైపు రికార్డులతో దూసుకెళుతున్నప్పటికీ, మరోవైపు దాని ఉచిత సేవల భవిష్యత్తుపై చర్చ మొదలైంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్,




ఆగస్టు 1 నుంచి పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించడం ప్రారంభించింది. ఫోన్‌పే, గూగుల్ పే వంటి సంస్థ లు జరిపే వ్యాపార లావాదేవీలపై ఈ ఛార్జీలు వర్తిస్తా యి. ఈ ఛార్జీల భారం ప్రస్తుతాని కి వినియోగ దారులపై నేరుగా పడనప్పటికీ, ఈ పరిణామం పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల ఆర్థిక లెక్కలను మార్చే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్ బాటలోనే ఇతర బ్యాంకులు కూడా నడిచే సూచనలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# ఇడి ఎదుట హాజరైన అనిల్ అంబానీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ మంగళవారం ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట హాజరయ్యారు. రూ.17వేల కోట్ల రుణ మోసాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఇటీవల దర్యాప్తు సంస్థ ఆయనకు సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నేడు ఆయన దిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని అధి కారుల ముందు హాజరయ్యారు. ఈ కేసులో అనిల్ అంబానీ వాంగ్మూలాన్ని ఈడీ నమోదు చేయనుంది. ఇటీవల రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో, 25 మంది వ్యక్తులపై ఈడీ సోదాలు నిర్వహించిన అనంతరం.. అనిల్ అంబానీకి సమన్లు జారీ చేసింది. జులై 24 నుంచి మూడు రోజుల పాటు ఈ సోదాలు జరిగాయి. ఇందులో కీలక దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఇక ఇదే కేసులో రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్‌లకు కూడా సమన్లు జారీ అయ్యాయి. అమితాబ్ ఝున్‌ఝున్‌వాలా, సతీశ్‌సేథ్ సహా గ్రూప్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు ఇడి సమన్లు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17వేల కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇడి ఈ చర్యలు చేపట్టింది. ఇందులో రిలయన్స్ హోమ్‌ఫైనాన్స్ రూ.5,901 కోట్లు, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ రూ.8,226 కోట్లు, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించి రూ.4,105 కోట్ల రుణాలున్నాయి. ఇప్పటికే అనిల్ అంబానీ దేశం విడిచి వెళ్లకుండా లుకౌట్ సర్క్యులర్ (ఎల్‌ఓసి)ను కూడా ఇచ్చింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.